


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

కరీంనగర్ | 26-03-2026 గురువారం | సంపుటి : 14 | సంచిక :107 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal | Follow us on




## పెట్రోల్, డీజీల్ వంట గ్యాస్ కొరత లేదు



పెట్రోల్, డీజీల్ ధరలను పెంచే ఆలోచన లేదు. పుకార్లను, వదంతులను నమ్మవద్దు. ఇప్పటి పరిస్థితిని బట్టి 26 రాష్ట్రాలకు 22 వేల టన్నుల వాణిజ్య ఎల్‌పిజి సరఫరా చేశాం. గత 25 రోజుల్లో 2.5 లక్షల కొత్త పిఎన్‌జి (పైప్డ్ నేచరల్ గ్యాస్) కనెక్షన్లను ఇచ్చాం.



- సుజాత శర్మ, సంయుక్త కార్యదర్శి, పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ

పెట్రోల్ లేదా డీజీల్ కొరత లేదు, మా అవుట్‌లెట్లు నిల్వలతో నిండుగా ఉన్నాయి. పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. వదంతులు అనవసరమైన ఆందోళనను సృష్టించి, సాధారణ సరఫరా సరళికి అంతరాయం కలిగించగలవు. – ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

దేశవ్యాప్తంగా ఇంధన కొరత లేదు. సరఫరా గొలుసులు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నడుస్తున్నాయి – భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్



దేశంలో పెట్రోల్, డీజీల్, ఎల్‌పిజి కొరత లేదు - అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వం

# రాష్ట్రంలో రెండు నెలలకు సరిపడా నిల్వలున్నాయి

- పెట్రోల్, డిజీల్ కొరతపై ఆందోళన వద్దు
- కమర్షియల్ గ్యాస్ కొరతపై కేంద్రంతో చర్చలు జరుపుగుతున్నాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రెండునెలలకు సరిపడా నిల్వలున్నాయని వెల్లడించారు. పెట్రోల్, డీజిల్ లభ్యతపై ఆందోళన చెందవద్దని ప్రజలకు సూచించారు. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగింది. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్ లో అయితే పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఫుల్ ట్యాంకులు చేయించుకోవడమే కాక.. డ్రమ్ములు, క్యాన్లు, కంటైనర్లలోనూ పెట్రోల్, డీజిల్ ను నింపుకుంటున్నారు. అవసరానికి మించి కొనుగోలు చేస్తుండటంతో బంకుల్లో ఇంధనం నిండుకుని నో స్టాక్ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టవద్దని సూచించారు. రాష్ట్రంలో రెండు నెలలకు సరిపడా ఇంధన నిల్వలున్నాయని స్పష్టం చేశారు. డ్రమ్ములు, కంటైనర్లలో పెట్రోల్ నింపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే వాణిజ్య గ్యాస్ కు కొంత ఇబ్బంది ఉందన్నది వాస్తవమేనని చెప్పారు. దీనిపై కేంద్రంతో చర్చలు జరుపుతున్నామని వివరించారు. హైదరాబాద్ లో కొందరు పుట్టించిన పుకార్ల కారణంగానే ఈ పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రజలు

**సరఫరా ఆగలేదు : తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్**

రాష్ట్రంలో ఇంధన కొరత ఏ మాత్రం లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రకటించింది. కొరత ఉందనే

మిగతా 2లో

# చల్లారని పశ్చిమాసియా

- అమెరికా నౌక అబ్రహం లింకన్‌పై ఇరాన్ క్షిపణుల ప్రయోగం
- హోర్ముజ్‌పై సడలని ఇరాన్ పట్టు
- దాడులు పెంచిన ఇరాన్, ఇజ్రాయెల్
- అమెరికా శాంతి ప్రతిపాదనలపై ఇరాన్ డిమాండ్లు
- మళ్లీ యుద్ధం తలపెట్టబోమని అమెరికా హామీ ఇవ్వాలి

**వుదయం డెస్క్, మార్చి 25 :** అమెరికా శాంతి ప్రణాళిక పంపిన నేపథ్యంలో ఇరాన్ తన డిమాండ్లను కూడా యుఎస్ ఎదుట ఉంచింది. హొర్ముజ్ జలసంధిపై సార్వభౌమాధిక ారం కోసం డిమాండ్ చేసినట్లు ఇరాన్ అధికారులను ఉటంకిస్తూ ప్రెస్ టీవీ పేర్కొంది. అంతేకాదు, యుద్ధం మళ్లీ తిరిగి ప్రారంభం చేయమని యుఎస్ హామీ ఇవ్వాలని కూడా ఇరాన్ డిమాండ్ చేసింది. ట్రంప్ చేసిన 15 అంశాల ప్రతిపాదనకు స్పందిస్తూ, యుద్ధం మళ్లీ జరగదని లేదా పునఃప్రారంభించమని అమెరికా నుండి ఒక "ఖచ్చితమైన హామీ" కావాలని ఇరాన్ డిమాండ్ చేసినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఇలా ఉండగా, అమెరికా నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ (సివిఎన్-72)ను లక్ష్యంగా చేసుకుని తీరప్రాంత క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించడంతో, బుధవారం గల్ఫ్‌లో ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి. అంతేకాకుండా, ఆ నౌక తమ క్షిపణి వ్యవస్థల పరిధిలోకి

మిగతా 2లో

**ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు**

ఇరాన్, అమెరికాల మధ్య శాంతి చర్చలకు అవకాశాలు ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టేలా లేవు. ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ దాడులు పూర్తి తీవ్రతతో కొనసాగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అన్నారు. యుద్ధం మొదటి, రెండవ రోజుల్లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ డజన్ల కొద్దీ క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం కూడా తెలిపింది. అయితే, ఆ సంఖ్య త్వరగా తగ్గిపోయిందని కూడా పేర్కొంది.

## ఆసుపత్రిలో సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 25 (వుదయం) :** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ మంగళవారం రాత్రి సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేరారని, ఆమె పరిస్థితి వైద్య పర్యవేక్షణలో నిలకడగా ఉందని ఆసుపత్రి అధికారులు తెలిపారు. ఆమె అస్వస్థతకు గురికావడంతో రాత్రి సుమారు 10.22 గంటలకు ఆసుపత్రికి తీసుకువచ్చారని ప్రాథమిక పరీక్షలలో కడుపు లేదా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ సోకి ఉండవచ్చని భావిస్తున్నట్టు వైద్యులు తెలిపారు. నిపుణుల బృందం ఆమె పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ యాంటీ బయాటిక్స్ ఇచ్చినట్టు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగానే ఆసుపత్రిలో చేర్చారని, తక్షణమే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వర్గాలు తెలిపాయి.


**పరిస్థితి నిలకడగా ఉంది...**

సర్ గంగా రామ్ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ ప్రకారం, గాంధీ పరిస్థితి నిలకడగా ఉంది. ఆమె వైద్య పర్యవేక్షణలో ఉన్నారు. ఆమె కడుపులో లేదా మూత్ర నాళంలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారా అని నిర్ధారించడానికి వైద్యులు తదుపరి పరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్యుల బృందం ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోందని, చికిత్సా విధానంలో భాగంగా..

మిగతా 2లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

- క్లీన్ చిట్ ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్‌కూ నోటీసులు
- కౌంటర్ దాఖలు చేయాలని ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు
- విచారణ వచ్చే నెల 16కు వాయిదా



**హైదరాబాద్, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తోన్న ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు వ్యవహారం కొత్త మలుపు తీసుకున్నది. పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రాష్ట్ర హైకోర్టు నోటీసులు ఇచ్చింది.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల స్పీకర్ ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ హైకోర్టులో సవాల్ చేసింది. దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం, బండ్ల కృష్ణమహన్‌రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్ దాఖలైంది.. ఈ పిటిషన్‌పై...

మిగతా 2లో

# పాకిస్తాన్ మధ్యవర్తిత్వం?

**వుదయం డెస్క్, మార్చి 25 :** మధ్య ప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణకు ముగింపు పలికేందుకు ట్రంప్ ప్రభుత్వం చేసిన 15 అంశాల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇరాన్‌కు అందచేసినట్టు ఇద్దరు పాకిస్తానీ అధికారులు ఖరారు చేశారు. శాంతి ప్రణాళికలో ఆంక్షల సడలింపు, ఇరాన్ అణు కార్యక్రమంపై పరిమితులు, అంతర్జాతీయ అణుశక్తి సంస్థపర్యవేక్షణ, క్షిపణి పరిమితులు, హోర్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల వంటి అంశాలు ప్రస్తావించినట్టు ఒక పాకిస్తానీ అధికారి అసోసియేటెడ్ ప్రెస్‌కు తెలిపారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు శాంతి ప్రణాళికను పంపుతున్నారని, అలాగే నెల రోజుల కాల్పుల విరమణను కోరుతున్నారని వచ్చిన నివేదికలతో వెలుగులోకి వచ్చింది.

**పాకిస్తాన్ మధ్యవర్తిత్వం...**

ఇలా ఉండగా, చర్చలకు మధ్యవర్తిత్వం వహించడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ బహిరంగంగా ప్రకటించారు. అమెరికా, ఇరాన్‌ల అంగీకారానికి లోబడి, కొనసాగుతున్న సంఘర్షణకు సమగ్ర పరిష్కారం కోసం అర్థవంతమైన, నిశ్చయాత్మకమైన చర్చలకు ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉంది, అవకాశాన్ని గౌరవంగా భావిస్తోంది,





అని ఆయన ఎక్స్‌పై పోస్ట్ చేశారు. యుద్ధంలో అమెరికా ఇప్పటికే గెలిచిందని పదేపదే చెప్పుకున్న అమెరికా అధ్యక్షుడి వైఖరిలో ఒక పెద్ద మార్పుగా, షరీఫ్ పోస్ట్ స్క్రీన్‌షాట్‌ను ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పంచుకున్నారు. అమెరికా ప్రస్తుతం చర్చలలో ఉందని, ఈ చర్చలలో తన ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పాల్గొంటున్నారని అధ్యక్షుడు మంగళవారం తెలిపిన విషయం తెలిసిందే. వారు మాతో మాట్లాడుతున్నారు, వారు చెప్పేది సమంజసంగానే ఉంది. వారి వద్ద అణ్వాయుధం ఉండకూడదనే దానితోనే ఈ చర్చ మొదలవుతుంది, అని ట్రంప్ అన్నారు. ఎవరితో మాట్లాడాలో ఎవరికీ తెలియడం లేదని, కానీ అమెరికా సరైన వ్యక్తులతోనే మాట్లాడుతోందని ఆయన అన్నారు. వారు ఒక ఒప్పందం చేసుకోవాలని ఎంతగా కోరుకుంటున్నారంటే, ఆ కోరిక ఎంత తీవ్రమైనదో మీకు అస్సలు తెలియదు, అని ఆయన ధీమాగా పేర్కొన్నారు.

**మధ్యప్రాచ్యానికి మరిన్ని అమెరికా దళాలు..**

అమెరికా సైన్యం 82వ ఎయిర్‌బోర్న్ దళాన్ని అత్యవసర ప్రతిస్పందన దళంగా పరిగణిస్తుంది. దీనిని సాంకేతికంగా స్వల్ప వ్యవధిలోనే మోహరించినట్లు సమాచారం. గత వారం అనేక నౌకాదళ నౌకలలోని వేలాది మంది మెరైన్‌లు మధ్యప్రాచ్యానికి బయలుదేరనున్నారని అధికారులు చెప్పిన తర్వాత, అమెరికా దళాల చేరికలో ఇది తాజాది అవుతుంది. కీలకమైన భూభాగాలను, విమానాశ్రయాలను సురక్షితం చేయడానికి, శత్రు లేదా వివాదాస్పద భూభాగంలోకి పారాచూట్ ద్వారా దిగేందుకు 82వ ఎయిర్‌బోర్న్ దళాలకు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం.

**నేటి చమురు ధరలు..**

ట్రంప్ ఇరాన్‌కు శాంతి

మిగతా 2లో

## 100 కొత్త విమానాశ్రయాలు

కేంద్ర కేబినెట్ ఆమోదం

కీలక నిర్ణయాలు తీసుకున్న కేబినెట్



**న్యూఢిల్లీ, మార్చి 25 (వుదయం) :** చిన్న నగరాలు, మారుమూల ప్రాంతాలకు అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు, రాబోయే దశాబ్ద కాలంలో 100 కొత్త విమానాశ్రయాలు, హెలిపోర్టులు, జల విమానాశ్రయాలను అభివృద్ధి చేయనున్న విస్తరించిన ప్రాంతీయ విమాన అనుసంధాన ప్రణాళికకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026-27 నుండి 2035-36 వరకు అమలులో ఉండే సవరించిన ఉడాన్ పథకం కింద ఈ చర్య తీసుకున్నారు. దీనికి మొత్తం రూ. 28,840 కోట్ల కేటాయింపునందించనున్నారు. ఉపయోగంలో లేని ఎయిర్‌స్ట్రిప్‌లను

మిగతా 2లో

# ఇందిరమ్మ ఇళ్లకు ధోకా లేదు

- ప్రతి నియోజవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో 4.50 లక్షల గృహాలకు గత బడ్జెట్‌లోనే రూ.22,500 కోట్లు కేటాయించాం.
- ఇల్లు కట్టండి.. బిల్లు తీసుకోండి నినాదంతో లబ్ధిదారులకు అండగా ఉన్నాం
- వారానికి ఒకసారి బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేశాం
- పేదల సంక్షేమంపై వినడానికి బిఆర్ఎస్ సభ్యులకు మనసులేదు
- శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలోని పేదల సంక్షేమం గురించి అసెంబ్లీలో వినడానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులకు మనసు లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. అందుకే బడ్జెట్ సమాధానం వినకుండా సభ నుంచి పారిపోయారని విమర్శించారు. బుధవారం అసెంబ్లీలో 'ప్రశ్నోత్తరాల సమయం'లో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. "బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిధులు తగ్గించామంటూ విపక్షాలు మాట్లాడడం సరి కాదన్నారు. గత బడ్జెట్‌లోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఏకంగా



రూ.22,500 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహించి పారదర్శకంగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. హౌసింగ్ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని భట్టి తెలిపారు. పనులు వేగవంతం చేసేందుకు గతంలో లాగా నెలల తరబడి వేచి చూడకుండా, వారానికోసారి బిల్లులు చెల్లించేలా..

మిగతా 2లో

**99 రోజుల ప్రణాళికలో '2బిహెచ్‌కె' కేటాయింపులు**

త్వరలో 1.12 లక్షల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు : మంత్రి పొంగులేటి

2



# చల్లారని పశ్చిమాసియ

**మొదటి పేజీ తరువాయి..**

వస్తే మరిన్ని దాడులు చేస్తామని కూడా హెచ్చరించింది. తమ బలగాలు తీర ప్రాంత క్రూయిజ్ క్షిపణులతో క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని ఇరాన్ సైన్య ప్రజా సంబంధాల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రకటనలో నష్టం తీవ్రతను గానీ, క్షిపణులు వాటి లక్ష్యాన్ని చేరాయో లేదో గానీ స్పష్టం చేయలేదు. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ దృఢమైన, సమర్థవంతమైన నియంత్రణను కొనసాగిస్తోందని ఇరాన్ నావికాదళ అడ్మిరల్ ఇరానీ నొక్కిచెప్పారు, ఈ ప్రాంతంలో తమ దేశానికి ఉన్న సముద్ర ఆధిపత్యాన్ని ఆయన ఉద్ఘాటించారు. తమ జలాల సమీపంలో పనిచేస్తున్న సైనిక నౌకలను ఇరాన్ దళాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే, క్షిపణి ప్రయోగం జరిగిందన్న ఇరాన్ వాదనపైన గానీ, విమాన వాహక నౌకల సమూహం స్థితిపైన గానీ అమెరికా నుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదు. ప్రపంచ చమురు రవాణాలో గణనీయమైన వాటా సాగే, అత్యంత సున్నితమైన సముద్ర మార్గాలలో ఒకదానిలో ప్రత్యక్ష సైనిక ఘర్షణల ప్రమాదం పెరుగుతోందన్న విషయాన్ని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఇలా ఉండగా, తమ మౌలిక సదుపాయాలపై ఇరాన్ చేస్తున్న దాడుల వల్ల తమ ఉనికికే ముప్పు వాటిల్లుతోందని గల్ఫ్ అరబ్ దేశాలు బుధవారం ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలికి తెలిపాయి. అంతర్జాతీయ, ప్రాంతీయ భద్రతకు మేము ఒక తీవ్రమైన ముప్పును చూస్తున్నాం. ఈ దురాక్రమణ వైఖరి అంతర్జాతీయ చట్టాన్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తోంది, అని జెనీవా కేంద్రంగా పనిచేస్తున్న ఈ మండలికి కువైట్ రాయబారి నాసర్ అబ్దుల్లా హెచ్. ఎం. అల్హాయెన్ తెలిపారు. ఇరాన్ చర్యలు భయోత్పాతాన్ని వ్యాప్తి చేసేందుకేనని ఇతర గల్ఫ్ దేశాలు పేర్కొనగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయబారి జమాల్ జామా అల్ ముషారఖ్, విచ్ఛలవిడి దుస్సాహసాల ద్వారా అంతర్జాతీయ వ్యవస్థను అస్థిరపరిచేందుకు ఇరాన్ చేస్తున్న ప్రయత్నాన్ని ఖండించారు.

# రాష్ట్రంలో రెండు నెలలకు సరిపడా నిల్వలున్నాయి

**మొదటి పేజీ తరువాయి..**

పుకార్లతో ప్రజలు అనవసరంగా బంకుల వద్ద క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం హెచ్‌పీ సీఎల్,, ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్ వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని బుధవారం ప్రకటనలో తెలిపింది. సరఫరా గొలుసు ఎక్కడా ఆగలేదన్న అసోసియేషన్.. కొరత భయంతో ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడంతో సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు విక్రయాలు పెరిగాయన్నారు. ఫలితంగా కొన్ని బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ అయిపోవచ్చని అభిప్రాయపడింది. అంతే తప్ప ఎక్కడా కొరత లేదన్నారు. పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం పెస్కో నిబంధనలకు విరుద్ధమని తెలిపింది. ఇది చాలా ప్రమాదకరమనీ అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చని హెచ్చరించింది. ప్రజలు తమకు అవసరమైనంత మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేయవద్దని అసోసియేషన్ కోరింది.

# ఆసుపత్రిలో సోనియాగాంధీ

**మొదటి పేజీ తరువాయి..**

యాంటీబయాటిక్స్‌తో సహా అవసరమైన మందులు ఇస్తున్నారని ఆయన చెప్పారు. ముందుజాగ్రత్త చర్యగా ఆసుపత్రిలో చేర్చారు ఇటీవల వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా కాంగ్రెస్ నాయకురాలు అస్వస్థతకు గురవడంతో, ఆమెను పరిశీలన కోసం ఆసుపత్రిలో చేర్చినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆమెను ఆసుపత్రిలో చేర్చడం ప్రధానంగా ముందుజాగ్రత్త చర్యేనని, ఆమె పరిస్థితి తీవ్రంగా లేదని వారు తెలిపారు. మరిన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు, వాటి నివేదికలను సమీక్షించిన తర్వాత వైద్యులు తదుపరి చికిత్సపై నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

**మొదటి పేజీ తరువాయి..**

విచారణ జరిపిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణతో కౌంటర్ దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. విచారణ వచ్చే నెల 16కు వాయిదా వేసింది. మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఇటీవల హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది. దానం పార్టీ మారిన వ్యవహారంపై స్పీకర్ తీర్పును కొట్టేయాలని పిటిషన్‌లో ఏలేటి కోరారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం.. కాంగ్రెస్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా పార్టీ ఫిరాయింపుల కేసులో హైకోర్టు జోక్యం చేసుకోవడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. స్పీకర్ కార్యాలయం నుంచి వచ్చే స్పందన, ఎమ్మెల్యేలు ఇచ్చే కౌంటర్ అఫిడవిట్లపై ఈ కేసు భవిష్యత్తు ఆధారపడి ఉన్నట్లు తెలుస్తుంది. న్యాయస్థానం ఈ సంచలన కేసు తదుపరి విచారణను వచ్చే నెల 16 కు వాయిదా వేయడంతో, అప్పటి వరకు ఈ ఉత్కంఠ కొనసాగనుంది. ఇదిలా ఉంటే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా ఎమ్మెల్యే దానం నాగేందర్ కు, స్పీకర్ కు కోర్టు నోటీసులు ఇచ్చింది.

# పాకిస్తాన్ మధ్యవర్తిత్వం?

**మొదటి పేజీ తరువాయి..**

ప్రణాళికను పంపినట్లు వార్తలు రావడంతో, బుధవారం ఉదయం చమురు ధరలు 5 శాతానికి పైగా పడిపోయాయి. ఆ తర్వాత రోజులో, చమురు ధరలు 4 శాతానికి పైగా తగ్గుదల బాట పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 4 శాతం పడిపోయి బ్యారెల్‌కు 100.32 డాలర్లకు చేరగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.4 శాతం తగ్గి బ్యారెల్‌కు 89.24 డాలర్ల వద్ద నిలిచాయి. ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ఇరాన్, అమెరికాల మధ్య శాంతి చర్చలకు అవకాశాలు ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టేలా లేవు. ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ దాడులు పూర్తి తీవ్రతతో కొనసాగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అన్నారు. యుద్ధం మొదటి, రెండవ రోజుల్లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ డజన్ల కొద్దీ క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం కూడా తెలిపింది. అయితే, ఆ సంఖ్య త్వరగా తగ్గిపోయిందని కూడా పేర్కొంది.

# సంఘాల బలోపేతానికి కృషి

- మత్స్యకారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం
- టీజీఎఫ్‌సీఓ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్



**హైదరాబాద్, మార్చి 25 (ఉదయం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని టీజీఎఫ్‌సీఓ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గంగాపుత్ర సంఘం, సబ్జీమండిలో ఐదు సొసైటీలకు చెందిన 280 మంది సభ్యులకు "మత్స్యకారుల కోసం సుస్థిర జీవనోపాధి కార్యక్రమం" పై ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల బలోపేతానికి ఆర్థిక చేయుతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో అనేక అంశాలపై సంబంధిత శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఛైర్మన్ శిక్షణా మాన్యువల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ డాక్టర్ రజిని, సొసైటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలోనే 2బిహెచ్‌కె కేటాయింపులు

- త్వరలో 1.12 లక్షల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తి
- పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కార్యాచరణ
- అసెంబ్లీలో రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, మార్చి 25 (ఉదయం ప్రతినిధి) :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయిస్తామని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శాసనసభ సమావేశాల్లో బుధవారం సుమారు 22 మంది శాసనసభ్యులు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల తదితరల అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సుదీర్ఘ వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా త్వరలో ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. సభ్యులు తమ దృష్టికి తెచ్చిన అంశాలతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లోని ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు కొద్ది రోజుల్లో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. వీటి ద్వారా వచ్చే ప్రశ్నలకు 24 గంటల్లోగా సమాధానం చెప్పడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**మూడు దశల్లో సమస్యల పరిష్కారం**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మూడు విభాగాలుగా సమస్యలను విభజించి పరిష్కరించడానికి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రెండు లక్షల పైచిలుకు ఇండ్లను మంజూరు చేసి హైదరాబాద్ ప్రాంతానికి లక్ష ఇండ్లను కేటాయించిందన్నారు. వీటిలో 78,861 ఇండ్లు పూర్తయినా మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని వివరించారు. 21,838 ఇండ్లు కేవలం పునాదులకే పరిమితమయ్యాయని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో 26 కాలనీలు అసంపూర్తిగా ఉండిపోయాయని, తాము కొత్తగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఇండ్లు మంజూరు చేశామని వివరించారు. రూ. 738 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. తాము ఎటువంటి భేషజాలకు పోకుండా గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన 92వేల ఇళ్లలో 62వేల ఇళ్లు పూర్తి చేశామని చెప్పారు.

2023 ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం 23,500 ఇండ్లను కేటాయించిందని అయితే నగరంలో వృత్తి వ్యాపారాలు చేసుకునే వారు సమారు 2030 కిలోమీటర్ల దూరంలో కేటాయించిన ఇండ్లలోకి రాలేదని ఫలితంగా 12వేలకు పైగా ఇండ్లు ఖాళీగా ఉండిపోయాయని వివరించారు. దీనిపై ఉన్నతాధికారులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మూడు సార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించామన్నారు. లబ్దిదారులకు మరో అవకాశాన్ని కల్పిస్తూ రెండు నెలల్లోగా వీటిలో గృహప్రవేశాలు చేయాలని నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఒకవేళ వారు రాలేక పోతే సుమారు 510 కిలోమీటర్ల పరిధిలో ఉండే అర్హులైన పేదలకు కేటాయించేందుకు నిర్ణయించామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొత్త కేటాయింపులు పూర్తి చేస్తామని సభకు తెలిపారు. 2017లో చేపట్టిన కాలనీలకు మౌలిక సదుపాయాలకు సంబంధించి గతంలో రూపొందించిన ఎస్టిమేషన్లు రద్దుచేస్తూ జీవో ఇచ్చామని, అదేవిధంగా జర్నలిస్టుల కాలనీలకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 80 కాలనీలకు మౌలిక సదుపాయాల కోసం రూ. 784 కోట్లు మంజూరు చేశామని, వీటిలో సుమారు రూ. 432 కోట్లు ఖర్చు చేశామని ,మిగిలిన మొత్తంతో పాటు మరో రూ. 270 కోట్ల వరకు అవసరం ఉంటుందని భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో తొలివిడత 4.50 లక్షల ఇండ్లు మంజూరు చేస్తూ ప్రత్యేకంగా చెంచులకు, ఐటిడిఎ పరిధిలో గిరిజనులకు 12వేల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వివిధ కాలనీల్లో షాపులకు సంబంధించి లీజుకు ఇస్తే వారు సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదని, పైగా కోర్టులకు వెళ్తున్నందన అద్దెలు వసూలు కావడం లేదని ఈ పరిస్థితుల్లో సదరు షాపులను బహిరంగ వేలంలో విక్రయించి వచ్చిన డబ్బును ఆయా కాలనీ కమిటీ, ప్రభుత్వం పేరిట జమచేసి వాటిపై వచ్చే వడ్డీతో విద్యుత్, లిఫ్ట్ తదితర అవసరాలకు ఖర్చు చేసేలా ప్రతిపాదించామని తెలిపారు.

గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, ఇంతవరకు కేటాయించని ఇండ్లకు సంబంధించి పాత కాంట్రాక్టర్లు అప్పటి రేటుకు సమ్మతిస్తే వారికి పనులు అప్పగిస్తామని తెలిపారు. ఈ 99 రోజులు ప్రణాళికా కార్యక్రమంలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేస్తామని , గతంలో నిర్మాణాలు చేపట్టి ఆపివేసిన లబ్దిదారులకు మిగిలిన నిర్మాణాలకు గాను నిధులు విడుదల చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షునిగా ఉంటారని, ఆయన ఆధ్వర్యంలోని కమిటీ నిరుపేదలను ఎంపిక చేస్తే కలెక్టర్ పరిశీలన, అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతో కేటాయింపులు జరుగుతాయని, రానున్న కాలంలో ఈ కమిటీల్లో ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించేలా పరిశీలిస్తామని ప్రకటించారు.రాష్ట్రంలో ఈ మార్చి 31నాటికి సుమారు లక్షా 12వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తయి గృహప్రవేశాలు జరగనున్నాయని, వచ్చే జూన్ నాటికి మరో లక్ష ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి పొంగులేటి ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో గృహలక్ష్మి పథకం కింద ప్రారంభించి అసంపూర్తిగా ఆగిపోయిన ఇండ్లకు నిధులు ఇస్తామని దీనిపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవలసి ఉందని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి గాను ఇప్పటికే 1415 స్థలాలను గుర్తించామని , ఆయా ప్రాంతాలలోని నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని , రాష్ట్రంలోని ఇతర ముఖ్యపట్టణాల్లోనూ ఇదే పద్ధతిని అమలు చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఢోకా లేదు



**మొదటి పేజీ తరువాయి..**

నిక్కచ్చిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. "ఇల్లు కట్టండి.. బిల్లు తీసుకోండి" అనే నినాదంతో లబ్ధిదారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న ఉన్నత లక్ష్యంతోనే భారీగా నిధులు కేటాయించామన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల కోసం వెనకడుగు వేయలేదనీ ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి, విమర్శలు చేయడం సమంజసం కాదని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం కావాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. ఇప్పటివరకు లబ్ధిదారులకు చెల్లించిన బిల్లులు రూ.5వేల కోట్లు దాటలేదని, ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇళ్ల నిర్మాణం ఎంత వేగంగా జరిగితే, అంత త్వరగా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు.

# నేత కార్మికులను ఆదుకోండి

## ఆర్థిక శాఖ మంత్రి భట్టికి కేటీఆర్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 25 (ఉదయం ప్రతినిధి)**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కుదిపేస్తున్న ఆర్థిక కష్టాల నుంచి నేతన్నలను గట్టెక్కించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న సిరిసిల్ల నియోజకవర్గంలోని పవర్ లూమ్ పరిశ్రమపై పడుతున్న విద్యుత్ భారాలను తొలగించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఆయన భట్టి విక్రమార్కను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అందులో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న సుమారు రూ.38 కోట్ల విద్యుత్ భారంతో పాటు, పేరుకుపోయిన బ్యాక్ బిల్లింగ్, సర్‌ఛార్జ్‌లను తక్షణమే మాఫీ చేయాలని కోరారు. గతంలో ఉన్న విధంగానే పరిశ్రమకు నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాత బకాయిలతో సంబంధం లేకుండా నేతన్నలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమ సంక్షోభంలో ఉండటంతో కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టే ప్రమాదం ఉందని, వారికి తక్షణమే ఆర్థిక వెసులుబాటు కల్పించి భరోసా ఇవ్వాలని డిప్యూటీ సీఎంను కోరారు. సిరిసిల్ల నేతన్నల సమస్యలను కేటీఆర్ వివరించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. విద్యుత్ బకాయిల అంశాన్ని పరిశీలించి, కార్మికులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# స్కూల్, కళాశాలను సందర్శించిన కలెక్టర్

**మేడ్చల్, మార్చ్ 25 (ఉదయం, జిల్లా ప్రతినిధి)**



చదువు ఒకటే కాకుండా మీ అభిరుచి కి తగినట్టుగా అంశాలను ఎన్నుకొని వాటి పై దృష్టి పెట్టి అందులో నైపుణ్యతను పొంది మీ ప్రతిభను వెబ్ సైట్ ద్వారా కనబరిచే విధంగా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి విద్యార్థులకు బోధించారు. కీసర మండలంలోని నాగారంలో నిర్వహిస్తున్న మేడ్చల్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ (బాలికలు) స్కూల్, జూనియర్ కాలేజీని సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు మీకు ఇష్టమైన స్పోర్ట్స్, గేమ్స్, మీ అభిరుచులలో కూడా మీ ప్రతిభను బయటపెట్టి అందులో కూడా మీరు రాణించేలా మీకు అవసరమైన శిక్షణను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మీ పై మీకు ఆత్మవిశ్వాసం ఉండాలని, బిడియాన్ని వదిలి మీకు తెలిసిన విషయాన్ని నలుగురిలో మాట్లాడగలగాలని అప్పుడు మీ పై మీకు నమ్మకం కలుగుతుందన్నారు. చదువుతో పాటు మారుతున్న టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకొని ఎక్కువ శ్రమ పడకుండా స్మార్ట్ వర్క్ చేయాలని తద్వారా టైమ్ సేవ్ అవుతుందన్నారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి ఎఐ టూల్స్ ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఎఐ టూల్స్ ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోండి, అవి మీ భవిష్యత్తు ప్రయత్నాలలో ఎల్లప్పుడూ తోడ్పడతాయని, ఆత్మవిశ్వాసంతో ఉండాలంటే మీకు సబ్జెక్ట్ మీద అవగాహన ఉండాలని, సబ్జెక్ట్ అంటే కేవలం అకాడమిక్స్ మాత్రమే కాదని, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఆ అంశం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీషు బాగా నేర్చుకొని మీరు స్టేజ్ ఫియర్ తొలగించుకోవాలన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని, ఏమైనా కావాలా అని అడుగగా, విద్యార్థినులు ఆడుకోవడానికి పుట్ బాల్, చెస్, కావాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ అవసరమైనవి తప్పకుండా అందిస్తానని అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ అవసరమైన వాటి కోసం, అలాగే విద్యార్థులు అడిగిన ఆట వస్తువుల ను కలుపుకొని ప్రతిపాదనలు తనకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, కీసర ఎంఆర్ఓయాదగిరిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న, స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 100 కొత్త విమానాశ్రయాలు

**మొదటి పేజీ తరువాయి..**



ఆధునీకరించడం, వాణిజ్యపరంగా లాభదాయకం కాని మార్గాల్లో విమానయాన సంస్థలు పనిచేసేందుకు మద్దతు ఇవ్వడం ద్వారా విమానయాన నెట్‌వర్క్‌ను విస్తరించడం, ప్రాంతీయ రవాణాను బలోపేతం చేయడం, ఆర్థిక కార్యకలాపాలను పెంచడం ఈ సవరించిన కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు.

**విస్తరణ ప్రణాళికలో 100 విమానాశ్రయాలు...**

సవరించిన ఉడాన్ పథకం కింద, దేశవ్యాప్తంగా విమాన సేవలు లేని, తక్కువగా ఉన్న ఎయిర్‌స్ట్రిప్‌లను పునరుద్ధరించడం ద్వారా అదనంగా 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. విమాన ప్రయాణ అవకాశాలు పరిమితంగా ఉన్న టైర్ 2, టైర్ 3 నగరాలు, కొండ రాష్ట్రాలు, సరిహద్దు ప్రాంతాలు, ద్వీపాలకు కనెక్టివిటీని మెరుగుపరచడమే ఈ విస్తరణలక్ష్యం. ఈ ప్రణాళికలో భాగంగా సుమారు 200 హెలిప్యాడ్‌ల నిర్మాణం, అలాగే కష్టతరమైన భూభాగాల్లో రాకపోకలను మెరుగుపరచడానికి జల విమానాశ్రయాలను అభివృద్ధి చేయడం కూడా ఉన్నాయి. పూర్తిస్థాయి విమానాశ్రయాల నిర్మాణం సాధ్యం కాని మారుమూల ప్రాంతాలను అనుసంధానించడానికి ఇటువంటి సౌకర్యాలు సహాయపడతాయని అధికారులు తెలిపారు. ప్రయాణీకుల డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు కూడా సేవలు కొనసాగేలా చూసేందుకు, ప్రాంతీయ మార్గాల్లో నడిచే విమానయాన సంస్థలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందడం కొనసాగుతుంది.

**రూ. 28,840 కోట్ల కేటాయింపునకు ఆమోదం..**

మొత్తం రూ. 28,840 కోట్ల ఆమోదిత కేటాయింపుతో ఈ సవరించిన పథకాన్ని 202627 నుండి 203536 వరకు అమలు చేయనున్నారు. ప్రాంతీయ మార్గాల్లో ప్రయాణించే విమానయాన సంస్థలకు మద్దతుగా పదేళ్ల కాలంలో రూ. 10,000 కోట్లకు పైగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌గా అందించనున్నారు. దీనికి అదనంగా, దాదాపు 441 విమానాశ్రయాల నిర్వహణ, మరమ్మత్తుల కోసం సుమారు రూ. 2,577 కోట్లు కేటాయించారు. ఖర్చులో క్రమశిక్షణను నిర్ధారించడానికి, ఈ ఆర్థిక సహాయానికి ఒక నిర్దిష్ట కాలానికి పరిమితి విధించారు. ఈ విస్తరణ పర్యాటకం, వాణిజ్యం, ఆరోగ్య సంరక్షణ, అత్యవసర సేవల లభ్యతను పెంచడంతో పాటు, దేశీయ విమానయాన నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిన్న పట్టణాలకు సుస్థిరమైన విమాన అనుసంధానాన్ని కల్పించడం ద్వారా మరింత స్వయం సమృద్ధిగల ప్రాంతీయ విమానయాన వ్యవస్థను సృష్టించాలని కూడా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇప్ప సారాపై హీటెక్కిన అసెంబ్లీ

## అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై రాకేశ్ రెడ్డి సెటైర్లు

**హైదరాబాద్, మార్చి 25 (ఉదయం ప్రతినిధి)**

ఇప్ప సారా అంశంపై అసెంబ్లీలో చర్చ అధికార, విపక్ష పార్టీ సభ్యుల మధ్య రచ్చకెక్కింది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇప్ప పువ్వు సారాపై బుధవారం అసెంబ్లీలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణలోని ఆదివాసీలు, ఎస్టీ సోదరులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్ప పువ్వు సారా తయారీకి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికోరారు. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందని వివరించారు. గిరిజనులకు మెరుగైన ఉపాధి లభిస్తుందని అన్నారు. అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సెటైర్లు వేశారు. ఇప్ప సారా అంశం ప్రభుత్వానికి నవ్వులాటగా ఉందన్నారు. ఆ ఉత్పత్తిద్వారా 130దేశాల్లో ఆదాయం వస్తుందని అనిరుధ్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఇప్ప సారా తయారు చేస్తే, దానికి ఇందిరమ్మ పేరు మాత్రం పెట్టవద్దని సెటైర్లు వేశారు. రాకేశ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏం తమాషాగా ఉందా రాకేశ్ రెడ్డి..' అంటూ మండిపడ్డారు. సారా అంశం గురించి మాట్లాడుతున్నప్పుడు సభలో ఇందిరమ్మ పేరు తీయడం ఎందుకని ప్రశ్నించారు. రాకేశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇప్ప పువ్వు సారా అంశంలో ఇందిరమ్మ పేరు ఎత్తడం మహిళా లోకాన్ని అవమానించడమేనని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. రాకేశ్ రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆయన క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు. బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇందిరమ్మ పేరుపై గంటకు పైగా సభా సమయం వృథా చేయడం సరికాదన్నారు. సభ్యుడు తప్పుగా మాట్లాడి ఉంటే ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తేసరిపోతుందని అభిప్రాయపడ్డారు.

# పొలిటికల్ గేమ్ ఛేంజర్ డీలిమిటేషన్

**హైదరాబాద్, మార్చి 25 (ఉదయం ప్రతినిధి)**

కేంద్రం చేపట్టతలచిన నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్ర రాజకీయ స్వరూపాన్నే మార్చనున్న డీలిమిటేషన్ తో కలిసొచ్చే అంశాలపై రాజకీయ పార్టీలు ఇప్పట్నుంచే లెక్కలేసుకుంటున్నాయి. దేశంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాల పునర్విభజన చేసిన తర్వాతే వచ్చే ఎన్నికలు జరుగుతాయని కేంద్రం క్లారిటీ ఇస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాదు, అది రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసే గేమ్ ఛేంజర్ . 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన, 2029 ఎన్నికల నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్న కేంద్ర ప్రభుత్వ యోచన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 26 ప్రకారం సీట్ల పెంపుదల అంశం మళ్లీ తెరపైకి రావడంతో, ఏ ప్రాంతానికి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ పార్టీకి లబ్ధి చేకూరుతుంది? అనే విశ్లేషణలు మొదలయ్యాయి.

**సీట్ల సంఖ్యలో భారీ మార్పులు**

పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ స్థానాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 175 నుండి 225కు, తెలంగాణలో 119 నుండి 153కు పెరగాల్సి ఉంది. అంటే ఏపీలో అదనంగా 50 స్థానాలు, తెలంగాణలో 34 స్థానాలు కొత్తగా రానున్నాయి. అయితే, రిపోర్టుల ప్రకారం ప్రతి రాష్ట్రంలో 50 శాతం మేర సీట్లు పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే ఏపీలో సీట్ల సంఖ్య 260 దాటవచ్చు, తెలంగాణలో 180కి చేరుకోవచ్చు. ఈ పెరుగుదల రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది కానుంది.

**హైదరాబాద్ చుట్టూరా రాజకీయ కేంద్రీకరణ**

తెలంగాణ విషయానికి వస్తే, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల్లో అత్యధిక సీట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీ నగర్ వంటి నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య భారీగా ఉంది. పునర్విభజన జరిగితే ఈ ఒక్కో నియోజకవర్గం రెండు లేదా మూడు కొత్త సీట్లుగా విడిపోయే ఛాన్స్ ఉంది. దీనివల్ల రాష్ట్ర రాజకీయం మరింతగా పట్టణ ప్రాంతాల ఓటర్లపై ఆధారపడే పరిస్థితి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సీట్ల పెరుగుదల తక్కువగా ఉంటే, అధికార పీఠం దక్కించుకోవడంలో అర్బన్ ఓటింగ్ అత్యంత కీలకం కానుంది.

**ఆంధ్రప్రదేశ్ లో కోస్తా వర్సెస్ రాయలసీమ**

ఏపీలో సీట్ల పెంపు ప్రాంతాల వారీగా తీవ్ర ప్రభావం చూపనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో జనాభా సాంద్రత ఎక్కువగా ఉండటంతో, అక్కడ సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి నగరాల పరిధిలో కొత్త నియోజకవర్గాలు పుట్టుకొస్తాయి. దీనికి భిన్నంగా రాయలసీమలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉండటంతో, అక్కడ సీట్ల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగకపోవచ్చు. ఇది అసెంబ్లీలో రాయలసీమ ప్రాంతం యొక్క రాజకీయ బలాన్ని కొంత తగ్గించే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**పొలిటికల్ డైనమిక్స్ మార్చే గేమ్ ఛేంజర్**

సీట్ల సంఖ్య పెరగడం వల్ల రాజకీయ పార్టీల్లో కొత్త తలనొప్పులు మొదలవుతాయి. నియోజకవర్గాల పరిధి తగ్గడం వల్ల స్థానిక నాయకత్వం బలం పెరుగుతుంది. పెద్ద నియోజకవర్గాల్లో ఇద్దరు ముగ్గురు బలమైన నేతలు ఉన్న చోట, సీట్ల పెంపు వల్ల గ్రూపు తగాదాలు తగ్గే అవకాశం ఉన్నా, కొత్తగా ఏర్పడే స్థానాల్లో తమ వర్గాన్ని నిలబెట్టుకునేందుకు అగ్రనేతలు పోటీ పడతారు. అలాగే, మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తే, పెరిగిన సీట్లలో అధిక భాగం మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది. ఇది పురుష రాజకీయ నేతల ఆధిపత్యానికి గండి కొట్టే అంశం.

**అధికార పార్టీలకు అడ్వాంటేజ్ అవుతాయా?**

2011 జనాభాను ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల జనాభా నియంత్రణ పాటించిన ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళన కూడా ఉంది. ఉదాహరణకు, అమరావతి లేదా విశాఖ వంటి ప్రాంతాల్లో గత దశాబ్ద కాలంలో జనాభా భారీగా పెరిగింది, కానీ 2011 లెక్కలనే వాడితే ఆ మార్పులు ప్రతిబింబించవు. అయినప్పటికీ, సీట్ల పెంపుదల వల్ల అసెంబ్లీలో ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, పాలన ప్రజలకు మరింత చేరువవుతుందన్నది సానుకూల అంశం. 2029 నాటికి జరగబోయే ఈ నియోజకవర్గాల పునర్విభజన తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త రాజకీయ శకానికి తెరతీయనుంది. ప్రాంతీయ బలాబలాలు, సామాజిక సమీకరణాలు , పార్టీల వ్యూహాలు అన్నీ కలిపి అధికార పార్టీలకు అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# జాతీయం-అంతర్జాతీయం



## పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేదు

### అఖిలపక్షంలో ప్రభుత్వం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 25 (వుదయం) :** పశ్చిమాసియాలో సంక్షోభం నెల కొన్న నేపథ్యంలో పరిస్థితిని వివరించేందుకు, ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశం అనుకున్నట్టుగానే సాయంత్రం ఐదుగంటలకు పార్ల మెంటు భవనంలో ప్రారంభమైందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించగా, విదేశాంగ మంత్రి జయశంకర్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురీ హాజరైనట్టు పార్టీ వర్గాలు వెల్ల డించాయి. దాదాపు గంటన్నర పాటు జరిగిన సమావేశంలో ప్రభుత్వం పశ్చి మాసియా పరిస్థితిని చర్చించింది. భారతీయ ఇంధన భద్రతపై కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావం, విదేశాంగ విధానం, ప్రాంతీయ స్థిరత్వం గురించి మంత్రులు ప్రతిపక్ష నాయకులకు వివరించారు. హొర్ముజ్ జలసంధిపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేదని, సరఫరాలు సాధారణంగానే ఉన్నాయని ప్రభుత్వం పార్టీలకు హామీ ఇచ్చింది. పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అనేక అంతర్జాతీయ నౌకలు చిక్కుకుపోయిన తరుణంలో, పలు భారతీయ నౌకలు ఇప్పటికే ఈ మార్గాన్ని సురక్షితంగా దాటాయని, ఇది ఒక ముఖ్యమైన పరిణామమని మంత్రులు నాయకులకు తెలియజేశారు.

**ప్రవాస భారతీయులకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు సమావేశంలో ప్రభుత్వం**

పేర్కొంది. పశ్చిమ ఆసియా సంక్షోభం నేపథ్యంలో భారతీయుల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యత అని ప్రభుత్వం నొక్కి చెప్పింది. ఈ అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న ఒక నాయకుడు, ప్రవాస భారతీయుల భద్రతే తమకు కీలకమైన అంశమని అన్నారు. మన ప్రజలే మా ప్రాథమిక లక్ష్యం, ప్రవాస భారతీయులే మా ప్రధాన ప్రాధాన్యత," అని కూడా స్పష్టం చేసింది.

**పాకిస్తాన్ మధ్యవర్తిత్వం, ప్రపంచ పరిస్థితిపై చర్చ**

ఇరాన్‌తో కూడిన చర్చలలో పాకిస్తాన్ మధ్యవర్తిగా వ్యవహరిస్తోందన్న నివేదికలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇటువంటి మధ్యవర్తిత్వం కొత్తేమీ కాదని, 1980ల ప్రారంభం నుంచే అమెరికా ఇరాన్‌తో సంప్రదింపుల కోసం పాకిస్తాన్‌ను ఒక మాధ్యమంగా ఉపయోగించుకుంటోందని ప్రభుత్వం పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడితో మాట్లాడిన విషయం కూడా నాయకులకు తెలియజేశారు. ఈ సంభాషణలో, తాము యుద్ధానికి మద్దతివ్వమని, ఈ ప్రాంతంలో స్థిరత్వానికే ప్రాధాన్యత ఇస్తామని భారతదేశం తన వైఖరిని పునరుద్ఘాటించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి, భారతదేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలపై దాని ప్రభావం ఎలా ఉండవచ్చనే దానిపై సవివరంగా వివరించారు. వివిధ పార్టీల నాయకులు తమ ఆందోళనలను వ్యక్తం చేసి, సహకరిస్తామని హామీ ఇచ్చారని, ఈ సంక్షోభ సమయంలో దేశం ఐక్యంగా ఉండాలని అన్ని పార్టీలు అంగీకరించాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కోరారు. అఖిల పక్ష సమావేశ వివరాలను వెల్లడిస్తూ, పరిస్థితిని స్పష్టం చేయడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం. అంటే, అసలు ఏం జరగబోతోంది, ఏం జరుగుతోంది అనే విషయంపై స్పష్టత వచ్చింది. దేశంలో పరిస్థితి ఏమిటో స్పష్టమైంది. ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రభుత్వం ఆందోళన చెందుతోంది అని బీజేపీ ఎంపీ మనన్ కుమార్ మిశ్రా అన్నారు

**హాజరైన కీలక మంత్రులు**

హాజరైన వారిలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఉన్నారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన నాయకులకు అవసరమైన వివరాలు తెలియజేయనున్నారు.

**ప్రతిపక్ష, ప్రాంతీయ నాయకుల హాజరు**


సస్మిత్ పాత్రా (బిజెడి), రాజీవ్ రంజన్ సింగ్, ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, ధర్మేంద్ర యాదవ్ (ఎస్పీ), జాన్ బ్రిట్టాస్ (సిపిఐ(ఎం)) సహా పలు పార్టీల నాయకులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

### ఇంధన సరఫరాపై ప్రభుత్వ హామీ

దేశంలో పెట్రోల్, డీజిల్ లేదా ఎల్‌పిజి కొరత లేదని, సరఫరా పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ప్రభుత్వం తెలిపింది. పశ్చిమ ఆసియాలోని ఘర్షణల కారణంగా ఏర్పడే అంతరాయాల గురించి ప్రతిపక్ష నాయకులు లేవనెత్తిన ప్రశ్నలకు పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ సమాధానమిచ్చారు. పశ్చిమ ఆసియా సంక్షోభం మధ్య దేశీయ గ్యాస్ ఉత్పత్తి 60%కి పెరిగిందని ప్రభుత్వం పేర్కొంది. సంఘర్షణ ప్రారంభంలో 28%గా ఉన్న దేశీయ గ్యాస్ ఉత్పత్తి ఇప్పుడు 60%కి గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం అఖిలపక్ష సమావేశంలో నాయకులకు తెలియచేశారు. హొర్ముజ్ జలసంధి పరిస్థితిపై కూడా వివరంగా చర్చించారు. ఇప్పటికే నాలుగు భారతీయ నౌకలు ఈ మార్గాన్ని దాటాయని, మరిన్ని త్వరలో రానున్నాయని ప్రభుత్వం నాయకులకు తెలియజేసింది. అనేక ఇతర దేశాల నౌకలు ఈ వ్యూహాత్మక మార్గం గుండా ప్రయాణించడానికి ఇంకా వేచి ఉన్నాయని పేర్కొంటూ, అధికారులు దీనిని ఒక ముఖ్యమైన విజయంగా అభివర్ణించారు. కొన్ని ప్రాంతాలలో ఎల్పీజీ, ఇంధన కొరత ఉన్నట్లు వచ్చిన నివేదికలపై ప్రతిపక్ష నాయకులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం మీద కొరత లేదని, అక్కడక్కడా తలెత్తిన సమస్యలు తాత్కాలిక సరఫరా గొలుసు అంతరాయాలకు సంబంధించినవని ప్రభుత్వం తెలిపింది.

## ఇరాన్‌తో తెరవెనుక యత్నాలు ఫలిస్తాయా?

**వుదయం డెస్క్, మార్చి 25:** కొనసాగుతున్న యుద్ధం మధ్య తెరవెనుక దౌత్యం కొనసాగుతున్నందున, పాకిస్తాన్ అమెరికా కాల్పుల విరమణ డిమాండ్లను ఇరాన్‌కు తెలియజేసిందని, తెహ్రాన్ స్పందన కోసం ఎదురుచూస్తోందని అల్ జజీరా ఛానెల్‌కు అధికార వర్గాలు తెలిపాయని ఆ ఛానెల్ పేర్కొంది. అయితే, చర్చలు జరుగుతున్నాయన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనలను ఇరాన్ తిరస్కరించింది. సైనిక అధికారులు ఆ వ్యాఖ్యలను తోసిపుచ్చి, కార్యకలాపాలు కొనసాగుతాయని నొక్కి చెప్పారు. ఘర్షణలను నిలిపివేసే ప్రయత్నంలో, పాకిస్తాన్‌తో సహా మధ్యవర్తుల ద్వారా అమెరికా ప్రతిపాదనలు పంపినట్లు వార్తలు సూచిస్తున్నప్పటికీ, వాషింగ్టన్‌తో చర్చల వాదనను తెహ్రాన్ పదేపదే ఖండించింది. దాడులు కొనసాగుతున్నంత కాలం దేశం పోరాటాన్ని ఆపబోదని ఇరాన్ అధికారులు చెబుతున్నారు, ఇది సమీప భవిష్యత్తులో కాల్పుల విరమణ అవకాశాలపై సందేహాలను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా,



హొర్ముజ్ జలసంధిపై గట్టి పట్టును కలిగి ఉంది. కరాచీ వెడుతున్న సెలెన్ నౌక ఐఆర్‌జిసి నావికాదళం నుంచి జలసంధిని దాటేందుకు అనుమతి తీసుకోనందున వెనక్కి తిరిగి వెళ్లమని ఆదేశించినట్టు ఐఆర్‌జిసి నావికాదళ కమాండర్ ఒకరు ఎక్స్‌పై పోస్ట్ చేశారు. చట్టపరమైన నిబంధనలను పాటించకపోవడం, హొర్ముజ్ జలసంధి గుండా వెళ్ళడానికి అనుమతి లేకపోవడం వల్ల సెలెన్ అనే కంటైనర్ నౌకను ఐఆర్‌జిసి నావికాదళం వెనక్కి పంపింది, అని ప్రస్తుతం ఐఆర్‌జిసి నావికాదళ కమాండర్ రియర్ అడ్మిరల్ అలీరెజా తంగ్సిరి పేర్కొన్నారు. ఈ జలమార్గం గుండా ఏ నౌక ప్రయాణించాలన్నా ఇరాన్ సముద్ర అధికార యంత్రాంగంతో పూర్తి సమన్వయం అవసరం. ఇరాన్ ప్రజల మద్దతు లేకుండా ఈ విజయం సాధ్యమయ్యేది కాదు, అని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ షిప్ ట్రాకర్ మెరైన్ ట్రాఫిక్ ప్రకారం, సెలెన్ అనేది సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ జెండా కలిగిన ఒక కంటైనర్ నౌక. ఈ నౌక సరుకును చేరవేయడానికి పాకిస్థాన్‌లోని కరాచీకి వెళ్తోంది. ఆన్‌లైన్ ట్రాకర్ ప్రకారం, ఆ నౌక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లో ఉంది. యూఏఈలోని షార్జా యాంకరేజ్‌లో లంగరు వేసి ఉన్నట్లు భావిస్తున్నారు. అమెరికా, ఇరాన్‌ల మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, పర్షియన్ గల్ఫ్, హొర్ముజ్ జలసంధిలోని సముద్ర రవాణాపై ఇరాన్ బలమైన పట్టును కొనసాగిస్తోంది. యుద్ధం తీవ్రతరం కావడంతో, అమెరికా, ఇజ్రాయెల్, పాశ్చాత్య మిత్రదేశాల నౌకలను ఆ కీలకమైన జలసంధి గుండా వెళ్ళడానికి అనుమతించబోమని ఇరాన్ ప్రకటించింది. అదే సమయంలో, ఐఆర్‌జిసి, ఇరాన్ ప్రభుత్వం నుండి అనుమతి కోరినట్లయితే మాత్రమే శత్రుత్వం లేని దేశాలకు చెందిన నౌకలను ఆ మార్గం గుండా వెళ్ళడానికి అనుమతిస్తారు.

## యుఎస్ ప్రతిపాదనలకు ఇరాన్ ప్రతిడిమాండ్లు

**వుదయం డెస్క్, మార్చి 25:** అమెరికా శాంతి ప్రణాళిక పంపిన నేపథ్యంలో ఇరాన్ తన డిమాండ్లను కూడా యుఎస్ ఎదుట ఉంచింది. హొర్ముజ్ జలసంధిపై సార్వభౌమాధికారం కోసం డిమాండ్ చేసినట్టు ఇరాన్ అధికారులను ఉటంకిస్తూ ప్రెస్ టీవీ పేర్కొంది. అంతేకాదు, యుద్ధం మళ్లీ తిరిగి ప్రారంభం చేయమని యుఎస్ హామీ ఇవ్వాలని కూడా ఇరాన్ డిమాండ్ చేసింది. ట్రంప్ చేసిన 15 అంశాల ప్రతిపాదనకు స్పందిస్తూ, యుద్ధం మళ్లీ జరగదని లేదా పునఃప్రారంభించమని అమెరికా నుండి ఒక "ఖచ్చితమైన హామీ" కావాలని ఇరాన్ డిమాండ్ చేసినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఇలా ఉండగా, అమెరికా నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ (సివిఎన్72)ను లక్ష్యంగా చేసుకుని తీరప్రాంత క్రూయిజ్ క్షిపణలను ప్రయోగించినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించడంతో, బుధవారం గల్ఫ్‌లో ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి. అంతేకాకుండా, ఆ నౌక తమ క్షిపణి వ్యవస్థల పరిధిలోకి వస్తే మరిన్ని దాడులు చేస్తామని కూడా హెచ్చరించింది. తమ బలగాలు తీరప్రాంత క్రూయిజ్ క్షిపణులతో క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని ఇరాన్ సైన్య ప్రజా సంబంధాల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రకటనలో నష్టం తీవ్రతను గానీ, క్షిపణులు వాటి లక్ష్యాన్ని



చేరాయో లేదో గానీ స్పష్టం చేయలేదు. హొర్ముజ్ జలసంధిపై ఇరాన్ దృఢమైన, సమర్థవంతమైన నియంత్రణను కొనసాగిస్తోందని ఇరాన్ నావికాదళ అడ్మిరల్ ఇరానీ నొక్కిచెప్పారు, ఈ ప్రాంతంలో తమ దేశానికి ఉన్న సముద్ర ఆధిపత్యాన్ని ఆయన ఉద్ఘాటించారు. తమ జలాల సమీపంలో పనిచేస్తున్న సైనిక నౌకలను ఇరాన్ దళాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే, క్షిపణి ప్రయోగం జరిగిందన్న ఇరాన్ వాదనపైన గానీ, విమాన వాహక నౌకల సమూహం స్థితిపైన గానీ అమెరికా నుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదు. ప్రపంచ చమురు రవాణాలో గణనీయమైన వాటా సాగే, అత్యంత సున్నితమైన సముద్ర మార్గాలలో ఒకదానిలో ప్రత్యక్ష సైనిక ఘర్షణల ప్రమాదం పెరుగుతోందన్న విషయాన్ని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఇలా ఉండగా, తమ మౌలిక సదుపాయాలపై ఇరాన్ చేస్తున్న దాడుల వల్ల తమ ఉనికికే ముప్పువాటిల్లుతోందని గల్ఫ్ అరబ్ దేశాలు బుధవారం ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలికి తెలిపాయి. అంతర్జాతీయ, ప్రాంతీయ భద్రతకు మేము ఒక తీవ్రమైన ముప్పును చూస్తున్నాం. ఈ దురాక్రమణ వైఖరి అంతర్జాతీయ చట్టాన్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తోంది, అని జెనీవా కేంద్రంగా పనిచేస్తున్న ఈ మండలికి కువైట్ రాయబారి నాసర్ అబ్దుల్లా హెచ్. ఎం. అల్హాయెన్ తెలిపారు. ఇరాన్ చర్యలు భయోత్పాతాన్ని వ్యాప్తి చేసేందుకేనని ఇతర గల్ఫ్ దేశాలు పేర్కొనగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయబారి జమాల్ జామా అల్ ముషారఖ్, విచ్చలవిడి దుస్సాహసాల ద్వారా అంతర్జాతీయ వ్యవస్థను అస్థిరపరిచేందుకు ఇరాన్ చేస్తున్న ప్రయత్నాన్ని ఖండించారు.

## అగ్నివీరులకు 20%రిజర్వేషన్లు



**మార్చి 25 (వుదయం) :** అగ్నివీరులకు ఆయా విభాగాల్లో 20శాతం ఉద్యోగాలు రిజర్వ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు లేఖ రాసింది. అగ్నివీర్ తొలి బ్యాచ్ నాలుగేళ్ల సర్వీసు పూర్తిచేసుకొని 2027లో బయటకు రానున్న నేపథ్యంలో.. వారికి ఆయా రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్రం భావిస్తోంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు సహా పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు అగ్నివీరులకు రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ నియామకాల్లో అగ్నివీరులకు కనీసం 20శాతం ఉద్యోగాలు రిజర్వ్ చేయాలని సిఫార్సు చేస్తూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా లేఖ రాశారు. త్రివిధ దళాల్లో పదవీ విరమణ చేసిన వారికి మాదిరిగానే అగ్నివీరులకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని అందులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఫారెస్ట్ గార్డులు, మైనింగ్ గార్డులు, పోలీస్ కానిస్టేబుల్, ఫైర్‌మెన్, జైలు వార్డెన్లు, ప్రత్యేక పోలీస్ అధికారులు, ఎస్డీఆర్‌ఎఫ్ విభాగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. అగ్నివీరుల రిజర్వేషన్లకు సంబంధించి ఇప్పటికే పలు రాష్ట్రాలు చర్యలు చేపట్టాయి. పోలీస్, మైనింగ్ గార్డులు, జైలు వార్డెన్ సహా పలు విభాగాల్లో అగ్నివీరులకు ప్రాధాన్యం కల్పిస్తామని ప్రకటించిన రాష్ట్రంగా హరియాణా తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు కూడా వీరికి రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించాయి. పారామిలటరీ దళాల్లో అగ్నివీరులకు రిజర్వేషన్లు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## పాక్ నౌకను వెనక్కి రప్పించిన ఇరాన్






**మార్చి 25 (వుదయం) :** పశ్చిమాసియా యుద్ధ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ సరిహద్దులోని హర్మ్యూజ్ జలసంధిలో నౌకాయానానికి సంబంధించి ఆ దేశం పలు నిబంధనలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హర్మ్యూజ్ నుంచి కరాచీ వెళ్తున్న పాక్ కంటైనర్ నౌక (సెలెన్)ను ఇరాన్ వెనక్కి రప్పించినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. హర్మ్యూజ్ గుండా ప్రయాణించడానికి ముందస్తు అనుమతులు లేకపోవడంతో అడ్డుకొని..వెనక్కి మళ్లించినట్లు తెలిపింది. ఈ జలసంధి గుండా వెళ్లే ప్రతి నౌక ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సముద్ర అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని ఐఆర్‌జీసీ పేర్కొంది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే తాము జోక్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. పాక్ నౌకను ఇరాన్ అడ్డుకున్న విషయాన్ని కాబుల్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కూడా ధ్రువీకరించింది. కాగా ఇరాన్‌అమెరికా శాంతి చర్చలు పాకిస్థాన్ వేదికగా జరగనున్నాయని.. ఇరుదేశాల నేతలు ఇస్లామాబాద్‌లో భేటీ కానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం

## ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి

**మార్చి 24 (వుదయం డెస్క్):** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీస్థాయిలో విరుచుకుపడింది. 24 గంటల్లో ఏకంగా 1,000 డ్రోన్లు ప్రయోగించింది. యుద్ధం మొదలైనప్పటినుంచి ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి. పట్టపగలే దేశంలోని 550కి పైగా ప్రాంతాలను మాస్కో లక్ష్యంగా చేసుకున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. 541 డ్రోన్‌లను తమ దళాలు కూల్చేశాయన్నారు. పలు ప్రాంతాల్లో క్షిపణి దాడులు కూడా జరిగాయన్నారు. ఈ దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారన్నారు. ఇవానోఫ్రాంకివ్స్క ప్రాంతంలోని ప్రసూతి ఆస్పత్రి సమీపంలో చేసిన దాడుల్లో ఓ సైనికుడు, అతడి కుమార్తె



మరణించినట్లు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితమే కుమారుడికి జన్మనిచ్చిన తన భార్యను చూడడానికి ప్రసూతి వార్డుకు వెళ్తుండగా.. దాడి జరగడంతో వారు ప్రాణాలు కోల్పోయారన్నారు. దాడుల్లో వందల సంఖ్యలో నివాస భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు దెబ్బతిన్నాయన్నారు. నష్టం తీవ్రతను నిర్ధరించాల్సి ఉందన్నారు. రష్యా దాడులను తీవ్రతరం చేయడం చూస్తుంటే యుద్ధాన్ని ముగించాలనే ఉద్దేశం పుతిన్‌కు లేదని స్పష్టమవుతోందన్నారు. ప్రపంచ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చారు.

## చమురు సంక్షోభంపై కేంద్రం కీలక ప్రకటన

**మార్చి 24 (వుదయం డెస్క్):** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధంతో నెలకొన్న చమురు సంక్షోభంతో దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్, వంటగ్యాస సరఫరాపై తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలోకేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదని, ధరలలో కూడా ఎటువంటి పెరుగుదల లేదని స్పష్టం చేసింది. దేశంలో సరిపడా ఇంధన నిల్వలున్నాయనీ, వదంతులను నమ్మవద్దు అని బుధవారం పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ ప్రకటించారు.

**పెట్రోల్, డీజిల్ కొరత లేదు, ధరలు పెంచం**

ఏటా సుమారు 26 కోట్ల టన్నుల ముడి చమురును శుద్ధి చేసే సామర్థ్యం మనకు ఉందనే విషయాన్ని దేశ ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నా అన్నారు. గత రెండు రోజులుగా, అనేక ప్రాంతాల్లోని రిటైల్ అవుట్‌లెట్లు మరియు పెట్రోల్ పంపుల బయట క్యూలు కనిపించాయి. భయాందోళనలతో కొనుగోళ్లు కూడా జరిగాయి. కానీ మన వద్ద తగినంత పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయి. ఏ పెట్రోల్ పంపు వద్ద కూడా కొరత లేదు. పెట్రోల్ పంపులకు సరఫరా టెర్మినళ్లలో కూడా తగినంత పరిమాణంలో ఇంధన నిల్వలున్నాయి. అందువల్ల, వదంతులను నమ్మవద్దు , భయాందోళనలతో కొ



నుగోళ్లు మానుకోండి అని ఆమె చెప్పారు. పెట్రోల్, డీజిల్ ధరలలో ఎటువంటి పెరుగుదల ఉండదని కూడా ఆమె స్పష్టం చేశారు. ఎల్ పీజి విషయానికి వస్తే, ఏ పంపిణీ కేంద్రం వద్ద కూడా ఎలాంటి కొరత లేదని ఆమె తెలిపారు. ఇప్పటివరకు 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల వాణిజ్య ఎల్‌పిజిని కేటాయించారని, గత 25 రోజుల్లో 2.5 లక్షల కొత్త పిఎన్‌జి కనెక్షన్లు మంజూరు చేశారని ఆమె తెలిపారు. సుమారు 30,005 కిలోల సిలిండర్లు పంపిణీ చేశామని ఆమె చెప్పారు.

ప్రత్యామ్నాయ ఇంధన కిరోసిన్‌ను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం అదనపు కేటాయింపులు చేసిందన్నారు. సుమారు 16 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి కేటాయింపు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అలాగే నల్లబజారు, అక్రమ నిల్వలను అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. మంగళవారం వివిధ రాష్ట్రాల్లో 2700 దాడులు నిర్వహించి, 2000 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు.

## పాక్ మాదిరి వ్యవహరించలేం

**మార్చి 24 (వుదయం డెస్క్):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ.. అమెరికాఇరాన్‌ల మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పాక్ (Pakistan) ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఇదే అంశం ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందిస్తూ.. పాక్ చేస్తున్న ప్రయత్నాల్లో కొత్తేమీ లేదని, 1981 నుంచి ఆ దేశాన్ని అమెరికా ఉపయోగించుకుంటోందని చెప్పినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ మధ్యవర్తిత్వం వహించదని స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.









"పెట్రోల్, డీజిల్ ధరలు యథాతథంగా ఉంటాయి. వాటిని పెంచే ఆలోచన లేదు. పుకార్లను, వదంతులను నమ్మవద్దు. ఇప్పటి పరిస్థితిని బట్టి 26 రాష్ట్రాలకు 22 వేల టన్నుల వాణిజ్య ఎల్‌పిజి సరఫరా చేశాం. గత 25 రోజుల్లో 2.5 లక్షల కొత్త పిఎన్‌జి (పైప్డ్ నేచరల్ గ్యాస్) కనెక్షన్లను ఇచ్చాం. పైపు ద్వారా సహజవాయువును సరఫరా చేసే సదుపాయం ఉన్నచోట దానికి మారకుండా ఉన్న కుటుంబాల ఎల్‌పిజి కనెక్షన్లను రద్దు చేస్తాము. గ్యాస్‌నెట్ వర్క్‌ను విస్తరించడానికి, ఒకే ఇంధన సౌకర్యం మీద ఆధారపడకుండా చూడడానికి ఈ ఏర్పాటును ఉద్దేశించాము. కేంద్రం వద్ద పెట్రోల్, డీజిల్ నిల్వలు చాలినంతగా ఉన్నాయి. చమురు శుద్ధికర్మాగారాలలో దేశీయ ఎల్‌పిజి ఉత్పత్తిని పెంచాము. 7500 వాణిజ్య, గృహ సంబంధ కనెక్షన్లను కొత్తగా ఇచ్చాము. అయితే వినియోగదారులు యుద్ధ భయంతో వీలైనన్ని ఎక్కువ సిలిండర్ల కోసం పానిక్ బుకింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది."

* – సుజాత శర్మ, సంయుక్త కార్యదర్శి, పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ

## వే'మన'పద్యం

**కులములోన నొకడు గుణవంతుడుంటిన**
**కులము వెలయు వాని గుణముచేత**
**వెలయు వనములోన మలయజమున్నట్లు**
**విశ్వదాభి రామ వినురవేమ.**



## సంపాదకీయం

# నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ

దేశావ్యాప్తంగా నియోజకవరాల సరిహద్దులను తిరిగి నిర్ణయించి ఆ మేరకు లోక్ సభలో, శాసనసభల్లో ఆయా రాష్ట్రాలకు పెరగనున్న స్థానాల సంఖ్యను నిర్ధారించే నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను ముందుకు జరిపి 2011 నాటి జనాభాలెక్కల ప్రకారమే దానిని ఖరారు చేయాలని కేంద్రంలోని ఎన్ డి ఎ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు వార్తలు చెబుతున్నాయి. ఆ మేరకు ఈ లోక్ సభ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్ట దలచినట్టు సమాచారం.ఈ వ్యవహారం పూర్తిగా దేశ జనాభా వృద్ధి, క్షయాలకు సంబంధించినది. కుటుంబ నియంత్రణను పాటించి అభివృద్ధి ని సాధించాలని చెప్పుకున్న సంకల్పానికి అనుగుణంగా దక్షిణాది రాష్ట్రాలు నడచుకున్నాయి. అందుచేత వాటి జనాభా పరిమితమైంది. ఉత్తరాది రాష్ట్రాలు దీనిని పెడ చెవిని పెట్టడం వల్ల అధిక జనభారంతో కునారిల్లుతున్నాయి.2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తర భారతంలోని ఒక్క ఉత్తర ప్రదేశ్ జనాభా దాదాపు 20 కోట్లు, అంటే 199,813,341.బీహార్ : 10 కోట్లు పైనే.మహారాష్ట్ర 11 కోట్లు పైన, పశ్చిమ బెంగాల్ :9 కోట్ల పైన, అదే సమయంలో తమిళనాడు లో 7 కోట్ల జనాభా మాత్రమే ఉంది. కేరళ మూడు కోట్ల 34 లక్షల పైచిలుకు,అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ జనాభా 8 కోట్ల మీదు మాట.వాస్తవానికి 2026 జనాభా లెక్కల తర్వాత నియోజకవరాల పునరవ్యవసీకరణ జరపాలని పార్లమెంటు చట్టం స్పష్టం చేసింది. ప్రస్తుతం పార్లమెంట్ లోని స్థానాలు 543.ఒక్క ఉత్తరప్రదేశ్ కే 80 స్థానాలున్నాయి.1971 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ స్థానాలను 543 వద్ద ఆపేశారు. 1976 లో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆ తర్వాత పునర్వ్యవసీకరణ చాలకాలం డేకడం, మధ్యలో కోవిడ్ -19 దాపురించి జనగణన వాయిదా పడడం, ఇప్పుడిప్పుడే దానికి సన్నాహాలు ప్రారంభం కావడం తెలిసిందే. ఉన్నట్టుండి పాత జనాభా ప్రకారం పునర్ వ్యవసీకరణను బిజెపి ప్రభుత్వం తలపెట్టడం వెనుక రహస్యం ఏమిటి?చట్టసభలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ల చట్టం ఈ ప్రక్రియతోనే ముడిపడి ఉంది. 2029 లో జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లను అమల్లోకి తేనున్నారు. అయితే ఉత్తరాది, దక్షిణాది తేడాలు రాకుండా అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్లు పెంచనున్నారనే సమాచారం చక్కర్లు కొడుతోంది.ఇది కూడా దక్షిణాదికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని ముఖ్యమంత్రి రేవంతరెడ్డి చేసిన విమర్శ గమనించదగినది.లోక్ సభ స్థానాల్లో అందరికీ 50 శాతం పెంపును వర్తింపజేస్తే దేశ రాజకీయాల్లో యుపి వంటి రాష్టాల ఆధిపత్యం, పట్టు మరింత ప్రబలమవుతుంది. కేవలం ఆ ఒకటి రెండు రాష్ట్రాలను మచ్చిక చేసుకుంటే దేశాధికారాన్ని కైవసం చేసుకోగల అవకాశం ఏర్పడుతుంది. అందుచేత కుటుంబ నియంత్రణను పాటించి జనాభాను పరిమితం చేసినందుకు కానుకగా పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని పెంచి ఉత్తరాది ప్రాబల్యాన్ని తగు రీతిలో కుదించవలసి ఉంది.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# వికసించకుండా రాలుతున్న మొగ్గలు

ఏ దేశంలో అయినా బాలలే రేపటి పౌరులు. అలాంటి బాలల భవిష్యత్తు పాలకుల విధానం పై ఆధారపడి ఉంది. బాల పరిస్థితే ఆ దేశ పరిస్థితికి, ఆర్థిక విధానాలకు అద్దం పడుతుంది.

ప్రపంచ జనాభాలో పిల్లలు 25% ఉన్నారు. వీరిలో సుమారు 16.8 కోట్ల మంది బాల కార్మికులుగా ఉన్నారు. ప్రతి 10 మందిలో ఒకరు ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉన్నారని అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ఐ ఎల్వో) అంచనా వేసింది. సుమారు 3.6 కోట్ల మంది పిల్లలు బానిస బ్రతుకులు గడుపుతున్నారని ఆస్ట్రేలియాకు చెందిన మానవ హక్కుల బృందం ద వాక్ ఫ్రీ ఫౌండేషన్ నివేదిక పేర్కొంది. పేదరికం, నిరక్షరాస్యత, అక్రమ రవాణా వంటి వాటి వల్ల ఎంతో మంది పిల్లలు బాల కార్మికులుగా మగ్గి పోతున్నారు. తీవ్రమైన దోపిడీ దౌర్జన్యాలకు గురౌతున్నారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయి. లైంగిక, ఆర్థిక దోపిడీకి గురౌతున్నారు.

భారతదేశ బాల పరిస్థితి : ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారతదేశ లో 23,68,17,000 మంది పిల్లలు ఉన్నారు. వీరిలో 11.45% మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారు. అంటే ప్రతి వంద మంది పిల్లల్లో 11 మంది పాఠశాలకు దూరంగా ఉన్నారు. దీన్ని గణాంకాలు, కార్యక్రమాల మంత్రిత్వ శాఖ 8-12-2025 విడుదల చేసింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం భారతదేశంలో 5 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సులోని కోటి,ఒక లక్ష మంది పిల్లలు పనుల్లో కొనసాగుతున్నారు. బాల కార్మిక శ్రమశక్తిలో 14 నుంచి 17 సంవత్సరాల పిల్లలు సుమారు 63 శాతం ఉన్నారని 'సేవ్ ది చిల్డ్రన్' సంస్థ తెలిపింది. యూనిసెఫ్ నివేదిక ప్రకారం పట్టణ ప్రాంతంలో 5-14 ఏళ్ల వయస్సులోని బాల కార్మికుల్లో 54% పెరుగుదల కనిపించింది.

భారతదేశ రాజ్యాంగంలో సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, వ్యక్తి గౌరవం ఆధారంగా కొత్త సామాజిక వ్యవస్థను స్థాపించాలని, పేదరికం, అజ్ఞానం, అనారోగ్యాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పేర్కొన్నది. 78 సంవత్సరాల 'స్వతంత్ర' పాలనలో అవి అమలు జరగలేదు. 2025 నాటికి బాల కార్మికులను నిర్మూలించాలన్న ఐక్య రాజ్య సమితి లక్ష్యం భారతదేశానికి ఆచరణ సాధ్యం కాదని పార్లమెంటరీ స్టాండింగ్ కంపెనీ తన 52వ నివేదికలో పేర్కొంది. ఆర్టికల్ 24 ప్రకారం 6-17 సంవత్సరాల లోపు బాల బాలికలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకోరాదు. ఆర్టికల్ 39 ప్రకారం బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఆటంకంగా ఉండే పరిస్థితులను తొలగించాలి. ఆర్టికల్ 45 ప్రకారం 6 ఏళ్ల లోపు బాల, బాలికల అందరికీ ఉచిత విద్య, సంరక్షణ అందించాలి. జాతీయ బాలలకు అన్ని విధాల రక్షణ, హక్కులను కాపాడాలని కేంద్ర మంత్రిత్వ శాఖ, బాల కార్మిక చట్టం 1986కు సవరణ చేసింది. దీని ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎలాంటి పనుల్లో చేర్చ గూడదు. వారు బడిలో చదువుకోవాలి. ఇవేవీ అమలు జరగకుండా రాజ్యాంగంలో అలంకార ప్రాయంగా ఉన్నాయి.

ప్రతి బిడ్డకు సమాన అవకాశాలు,



హక్కుల రక్షణ, పూర్తి భాగస్వామ్యం గురించి (ది పర్సన్ విత్ డిజ్ బులిట్ యాక్ట్) జనవరి 1,1996న చేసిన తీర్మానంతో సహా ఐక్య రాజ్య సమితి అన్ని తీర్మానాల పైనా భారతదేశం సంతకం చేసింది. ఆచరణ మాత్రం సంతకాలకే పరిమితమైంది.


ఐక్య రాజ్య సమితి తీర్మానాలకు భిన్నంగా భారత బాలల పరిస్థితులు ఉన్నాయి. ప్రపంచంలోని పోషకాహార లోపంలో ఉన్న మూడవ బిడ్డ భారతదేశంలో ఉన్నారు. దేశంలోని నలుగురు పిల్లల్లో ముగ్గురు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రతి రెండవ బిడ్డ బరువు తక్కువగా ఉన్నాడు. ప్రాథమిక విద్యలోనే చదువు మానేసే పిల్లలు 71.01% ఉన్నారు. దేశం మొత్తంలో 11కోట్ల,4లక్షల మంది బాల కార్మికులుగా ఉన్నారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు 44% ఉన్నారు. 3 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 79% మంది పిల్లలు రక్తహీనతతో బాధ పడుతున్నారు.

భారతదేశంలో పిల్లల పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయి. చాలా మంది పిల్లలకు బ్రతికే అవకాశం తక్కువగా ఉంది. వారికి ఆహారం లభించక పోవడమే కాదు, విద్యా అవకాశాలు కూడా లేవు. షెడ్యూల్డ్ కులాలు, తెగల బాలికలలో అక్షరాస్యత రేటు 42% మాత్రమే. వంద మంది బాలికల్లో 30 మంది మాత్రమే ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. వీరిలో ఇంకా బాల్య వివాహాలు కొనసాగుతూనే ఉన్నాయి.

పిల్లల ఎదుగుదల: భారతదేశంలో పిల్లల ఎదుగుదల చాలా తక్కువగా ఉంది. ఆర్థిక పరిస్థితులే కాకుండా కులం కూడా అవరోధంగా ఉంది. అగ్రకుల పెత్తందారీ, ఆర్థిక సామాజిక తరగతుల పిల్లలతో పోలిస్తే, పేదల అణగారిన తరగతులకు చెందిన చిన్నారుల ఎదుగుదల లోపం అధికంగా ఉంది. ఆదివాసి మరియు దళిత పిల్లల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. 5 ఏళ్ల లోపు పిల్లల్లో 35% మంది ఎదుగుదల సమస్యతో బాధపడుతున్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలే కాదు, సబ్- సహారా లోని ఆఫ్రికా దేశాల కన్నా భారతదేశంలోని పిల్లల్లోనే ఎదుగుదల లోపం ఎక్కువగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఎదుగుదల లోపంతో బాధ పడుతున్న పిల్లల్లో దాదాపు 70% మంది భారత్, ఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. వీరిలో 35.7% భారత్ లో ఉంటే, ఆఫ్రికాలో 33.6% ఉన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్య పూరిత విధానాలు, పేదరికం, పోషకాహార లోపం వల్ల పిల్లలు ఎదుగుదల సమస్యను ఎదుర్కొంటున్నారని నిపుణుల విశ్లేషణలు చెబుతున్నాయి.

బాల కార్మికులుగా ప్రమాదకరమైన పనుల్లో పని చేయడం వల్ల మరియు పోషకాహార లోపం వల్ల ప్రతి సంవత్సరం భారతదేశంలో లక్షలాది మంది బాలలు చనిపోతున్నారు. 2015లో 5సంవత్సరాల లోపు చిన్నారుల 10 లక్షలకు పైగా మరణించారు. ఇది ఆ సంవత్సరంలో ప్రపంచం మొత్తం మీద అత్యధికమని ప్రముఖ 'లాన్సెట్ 'పత్రిక తెలిపింది.

బడికి వెళ్లి ఆట పాటలతో జీవించాల్సిన పిల్లలు బడికి దూరమై బాల కార్మికులుగా పోషకాహార లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటూ ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకు కారణం వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులే కారణం. గత ప్రభుత్వాలు ముఖ్యంగా నేటి మోడీ ప్రభుత్వం పేదల కోసం కాకుండా, బడా పెట్టుబడిదారుల, బడా భూస్వాముల, సంపన్న వర్గాల, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీల ప్రయోజనాల కోసం పని చేశాయి,చేస్తున్నాయి. మోదీ ప్రభుత్వం ప్రభుత్వ దేశ సంపదలను, సహజ వనరులను అదాని, అంబాని లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతున్నది. సెజ్ లు, పరిశ్రమల పేరుతో భూములు కూడా వారికి కట్ట బెడుతున్నది. దేశ సంపద, భూములు కొద్ది మంది వద్ద కేంద్రీకృతమై ఉంది. ఫలితంగా గ్రామీణ పేదలు భూమికి దూరం ఉపాధికి దూరం కాగా, పట్టణ పేదలు ఉపాధికి దూరమై పేదరికంలో మగ్గుతున్నారు. పేదరికం ఫలితంగా బడికి దూరమై కుటుంబ పోషణలో పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారు. ఫ్యాక్టరీల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారు. పిల్లలు ఈ పరిస్థితుల నుంచి బయట పడాలంటే గ్రామీణ పేదలకు భూ పంపిణీ జరగాలి.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి ఉపాధిని కల్పించాలి. ప్రజా అవసరాలను తీర్చే పరిశ్రమలు నెలకొల్పి శ్రామికులకు పని కల్పించి పరిశ్రమల్లో భాగస్వామ్యం ఇవ్వాలి. పట్టణ పేదలకు ఉపాధి కల్పించాలి. అలాంటి విధానాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం, అమలు చేయదు. దాని వర్గ స్వభావం అందుకు వ్యతిరేకం. దాన్ని గ్రహించి పేదలే ఉద్యమం ద్వారా సాధించుకోవాలి.



బొల్లిముంత సాంబశివరావు
+919885983526

# మరణం ప్రకృతి సిద్ధమైన విశ్రాంతి!

మనుష్యుడు పుట్టిన క్షణం నుంచి మరణం వైపు ప్రయాణిస్తున్నాడని చెప్పడం అతిశయోక్తి కాదు. కానీ ఈ సత్యాన్ని అంగీకరించడం, అర్థం చేసుకోవడం మాత్రం చాలా కష్టం. మరణం అనేది కేవలం జీవితం ముగింపు మాత్రమే కాదు, అది మన ఉనికి అత్యంత ముఖ్యమైన భాగం. ఇది ఒక మజిలీ జీవిత రైలు ప్రయాణంలో ఆగవలసిన ఒక అనివార్యమైన స్టేషన్. మనం ఎంత వద్దనుకున్నా, ఎంత భయపడినా ఈ గమ్యం రాక మానదు. అయితే, ఆ ప్రయాణాన్ని మనం ఎలా చూస్తామనేదే మన జీవన మాధుర్యాన్ని నిర్ణయిస్తుంది.

**మరణం పట్ల మన ప్రాచీన దృష్టికోణం:**

భారతీయ సంస్కృతిలో మరణాన్ని ఎప్పుడూ ఒక భయంకరమైన లేదా అశుభకరమైన విషయంగా చూడలేదు. మన పూర్వీకులు దీనిని జీవిత చక్రంలో ఒక సహజ భాగంగా, ఒక పరిణామ ప్రక్రియగా అంగీకరించారు. మరణం కూడా ఒక గొప్ప సంస్కారంగా, ఆత్మ పరివర్తనగా పరిగణించబడింది. ఇది ఒక పాత అధ్యాయం ముగిసి, మరొక సరికొత్త అధ్యాయం ప్రారంభమయ్యే సంధి క్షణం.మన సనాతన ధర్మంలోని పునర్జన్మ సిద్ధాంతం ప్రకారం, మరణం అనేది ఆత్మ ఒక పాత శరీరాన్ని విడిచి మరొక నూతన శరీరంలోకి ప్రవేశించే సరళమైన ప్రక్రియ. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి విషాద యోగంలో ఒక అద్భుతమైన సత్యాన్ని బోధించాడు "వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి, తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ"దీని అర్థం చాలా స్పష్టం మనిషి చిరిగిపోయిన పాత బట్టలను విడిచిపెట్టి కొత్త బట్టలను ఎలాగైతే ధరిస్తాడో, ఆత్మ కూడా అలసిపోయిన, ముసలితనంతో ఉన్న శరీరాన్ని విడిచి కొత్త దేహాన్ని పొందుతుంది. ఇక్కడ దుఃఖానికి తావు లేదు, కేవలం మార్పు మాత్రమే ఉంది.

**మజిలీ అనే భావన: ప్రయాణంలో విశ్రాంతి:**

రైలు ప్రయాణంలో ప్రతి మజిలీకి ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. కొన్ని స్టేషన్లు చిన్నవిగా ఉండవచ్చు, మరికొన్ని జంక్షన్లలా పెద్దవిగా ఉండవచ్చు. కొన్ని ప్రదేశాలు ప్రకృతి సౌందర్యంతో పరవశింపజేస్తే, మరికొన్ని సామాన్యంగా ఉంటాయి. కానీ ఏ స్టేషన్ కూడా శాశ్వతం కాదు. ప్రతి మజిలీ ప్రయాణికుడికి తన అంతిమ గమ్యాన్ని చేరుకోవడానికి అవసరమైన ఒక మెట్టు మాత్రమే.అదే విధంగా జీవితంలో మనం ఎదుర్కొనే ప్రతి అనుభవం, ప్రతి కష్టం, ప్రతి సుఖం మన ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మజిలీ వంటిది. మరణం కూడా అలాంటి ఒక మజిలీయే. ఇది భయపడవలసిన భీభత్సం కాదు, అలాగని త్వరగా రావాలని ఎదురుచూడవలసిన విషయం కూడా కాదు. ఇది ఒక నిర్ణీత సత్యం. రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తి తన గమ్యం రాగానే లగేజీ సర్దుకుని దిగడానికి ఎలా సిద్ధంగా ఉంటాడో, జీవితం అనే ప్రయాణంలో ఉన్న మనం కూడా మరణం అనే స్టేషన్ రాగానే ఈ దేహాన్ని విడిచి వెళ్ళడానికి మానసిక సిద్ధత కలిగి ఉండాలి.

**జీవిత దశలు - మజిలీ ప్రాముఖ్యత:**


మనం మరణాన్ని ఒక్కసారిగా వచ్చే ముగింపుగా చూస్తాం కానీ, నిజానికి మనం పుట్టినప్పటి నుంచి ఎన్నో చిన్న మరణాలను దాటుకుంటూ వస్తాం.బాల్యం, ఇది మన మొదటి మజిలీ. ఇక్కడ మనకు ఏమీ తెలియదు, అంతా అమాయకత్వం. కానీ యౌవనం రావాలంటే ఆ బాల్యం మరణించక తప్పదు.యవ్వనం, రెండో మజిలీ. ఇక్కడ కలలు, ఆశలు, శక్తి ఉరకలేస్తాయి. కానీ వృద్ధాప్యం రావాలంటే ఈ యవ్వన దశ ముగియాల్సిందే. వృద్ధాప్యం, ఇది అనుభవాల సారం కలిగిన మూడవ మజిలీ. ఇక్కడ శరీరం అలసిపోతుంది, మనస్సు ప్రశాంతతను కోరుకుంటుంది. ప్రతి దశలో మనం ఏదో ఒక విషయాన్ని విడిచిపెడుతూనే ఉన్నాం చిన్ననాటి ఆటబొమ్మలు, యౌవనపు ఆవేశాలు, మధ్య వయసులోని ఆరాటాలు. మరణం కూడా అలాంటి ఒక గొప్ప విడుదల.ఇది పంచభూతాలతో తయారైన శరీరం నుంచి నిత్యమైన ఆత్మ విముక్తి. గబ్బిలాలు చీకటిలోనే బతుకుతాయి కాబట్టి వాటికి వెలుగు అంటే భయం. కానీ ప్రకృతిలో వెలుగే నిజం, చీకటి అనేది కేవలం వెలుగు లేని స్థితి మాత్రమే. మరణం కూడా అంతే, అది చీకటి కాదు, మన కంటికి కనపడని ఒక మహా వెలుగులోకి ప్రవేశం.

**మరణ భయం వెనుక ఉన్న రహస్యం:**

మానవుడు సహజంగానే తెలియని (Unknown) విషయాలకు భయపడతాడు. మరణం తర్వాత ఏముంది? ఎక్కడికి వెళ్తాం? అనే అనిశ్చితి ఈ భయాన్ని పెంచుతుంది. కానీ ఒకసారి ఆలోచించండి, మనం రోజూ రాత్రి నిద్రపోతాం. నిద్రపోయేటప్పుడు రేపు ఉదయం మేల్కొంటామో లేదో మనకు తెలియదు. నిద్రను చిన్న మరణం అని కూడా అంటారు. అయినా మనం నిశ్చింతగా నిద్రపోతాం. ఎందుకంటే నిద్ర అనేది శరీరానికి అవసరమైన విశ్రాంతి అని మనకు తెలుసు.మరణం కూడా ప్రకృతి సిద్ధమైన విశ్రాంతి వంటిదే. విశ్వంలో ప్రతిదీ ఒక చక్రీయ గమనంలో (Cyclic Motion) ఉంటుంది. పగలు తర్వాత రాత్రి రావడం ఎంత సహజమో, చలికాలం తర్వాత వసంతం రావడం ఎంత నిజమో, జననం తర్వాత మరణం కూడా అంతే ప్రకృతి నియమం. ఈ నియమాన్ని హృదయపూర్వకంగా అర్థం చేసుకున్న వ్యక్తికి మరణ భయం ఉండదు, కేవలం గౌరవం మాత్రమే ఉంటుంది.

**మరణం మనకు నేర్పించే జీవన పాఠాలు:**

విచిత్రంగా అనిపించినా, మరణం గురించిన స్పృహే మనకు నిజంగా ఎలా జీవించాలో నేర్పుతుంది. మనం ఇక్కడ శాశ్వతంగా ఉండిపోతామని అనుకుంటే, సమయం విలువ తెలియదు. కానీ మన సమయం పరిమితం అని తెలిసినప్పుడు, ప్రతి క్షణం అమూల్యంగా మారుతుంది.మహాత్మా గాంధీ ఒకచోట ఇలా అన్నారు.మీరు రేపే మరణిస్తారని భావించి జీవించండి, ఎప్పటికీ జీవిస్తారని భావించి నేర్చుకోండి.ఈ మాటల్లోని అంతరార్థం ఏమిటంటే, మరణం అవగాహన మనల్ని మరింత బాధ్యతాయుతంగా, ప్రేమగా జీవించేలా చేస్తుంది. మనం చేసే



ప్రతి పనిలో ఒక అర్థం ఉంటుంది. ఇతరులతో గొడవలు పడటానికి, ద్వేషించడానికి మన దగ్గర తగినంత సమయం లేదని మరణం మనకు గుర్తుచేస్తూనే ఉంటుంది.ప్రపంచ సంస్కృతులలో మరణం ప్రపంచవ్యాప్తంగా వివిధ మతాలు, సంస్కృతులు మరణాన్ని భిన్నంగా విశ్లేషించాయి:టిబెటన్ బౌద్ధంలో వీరు 'బార్డో' (Bardo) అనే స్థితిని నమ్ముతారు. అంటే మరణం తర్వాత, పునర్జన్మకు ముందు ఉండే ఒక ప్రయాణ మార్గం. ఈజిప్షియన్లు మరణానంతర జీవితం ఉంటుందని నమ్మి, దేహాలను మమ్మీలుగా భద్రపరిచారు.క్రైస్తవం & ఇస్లాం లు ఇవి తీర్పు దినం, స్వర్గం, నరకం గురించి వివరిస్తాయి. మన భూమి మీద ప్రవర్తనను బట్టి అక్కడ స్థానం ఉంటుందని చెబుతాయి. హిందూ ధర్మం లో ఇది అన్నింటికంటే ఒక అడుగు ముందుకేసి మోక్షం గురించి మాట్లాడుతుంది. అంటే జనన మరణ చక్రం నుండి శాశ్వత విముక్తి. ఈ పరమపద సోపానాన్ని చేరుకోవాలన్నా మరణం అనే వాకిలి దాటక తప్పదు.

**వైజ్ఞానిక, తాత్విక కోణం:**

ఆధునిక వైద్య విజ్ఞానం మరణాన్ని కేవలం గుండె కొట్టుకోవడం ఆగిపోవడం లేదా మెదడు పని చేయక పోవడంగా చూస్తుంది. కానీ క్వాంటం ఫిజిక్స్ లోని శక్తి నిత్యత్వ నియమం (Law of Conservation of Energy) ప్రకారం, శక్తి ఎప్పుడూ నాశనం కాదు, అది కేవలం ఒక రూపం నుండి మరొక రూపంలోకి మారుతుంది. E =mc2 అన్న సూత్రం ప్రకారం పదార్థం శక్తిగా మారవచ్చు. మన శరీరం కూడా ఒక శక్తి స్వరూపమే. మరణం అనేది కేవలం ఆ శక్తి రూపాంతీకరణ (Transformation). సైన్స్, ఆధ్యాత్మికత ఇక్కడ ఏకీభవిస్తాయి మరణం అంతం కాదు, అది ఒక మార్పు మాత్రమే.

**మరణాన్ని హుందాగా ఎదుర్కోవడం ఎలా?**

రవీంద్రనాథ్ ఠాగూర్ మరణాన్ని జీవితం చివరి సంగీత కచేరీ అని వర్ణించారు. ఎంతటి అద్భుతమైన భావన! జీవితం అంతా ఒక ప్రదర్శన అయితే, మరణం దాని గంభీరమైన ముగింపు (Climax). ఆ ముగింపు గౌరవప్రదంగా ఉండాలంటే మనం కొన్ని విషయాలను పాటించాలి. మనం చేసిన మంచి పనులే మరణ సమయంలో మనకు తోడుగా ఉండే నిజమైన సంపద. అవి మనకు మానసిక శాంతిని ఇస్తాయి. బంధుమిత్రులతో, తోటివారితో ప్రేమగా ఉండటం వల్ల మన ఉనికి వారి జ్ఞాపకాల్లో చిరంజీవిగా ఉంటుంది.ధ్యానం, యోగా వంటివి మరణం పట్ల ఉండే తెలియని భయాన్ని పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయి. పోయేటప్పుడు ఏదీ వెంటరాదు అనే సత్యాన్ని గ్రహించి, నిరాడంబరంగా జీవించడం నేర్చుకోవాలి.

**మజిలీ ముగింపు - కొత్త ప్రయాణారంభం:**

రైలు ప్రయాణంలో ప్రతి స్టేషన్ వద్ద కొందరు దిగుతారు, కొందరు కొత్తగా ఎక్కుతారు. మన జీవిత ప్రయాణంలో కూడా తల్లిదండ్రులు, స్నేహితులు, పిల్లలు ఇలా ఎందరో వచ్చి వెళ్తుంటారు. ఎవరి మజిలీ రాగానే వారు దిగిపోవాల్సిందే. ఆ స్టేషన్ రాగానే దుఃఖించడం కంటే, అంతవరకు కలిసి ప్రయాణించినందుకు కృతజ్ఞతతో ఉండటం మిన్న.మరణం మన గమ్యం కాదు, అది మరొక ప్రయాణానికి మారే ఒక జంక్షన్. ఈ అవగాహన ఉన్న మనిషి స్వేచ్ఛగా, నిర్భయంగా జీవించగలడు. మనం భయపడవలసింది మరణానికి కాదు, అసలు జీవించకుండానే మరణిస్తామేమో అని! ప్రతి రోజూ అర్థవంతంగా జీవించే వ్యక్తికి మరణం ఒక పండగలా అనిపిస్తుంది.మరణం ఒక మజిలీ ఈ చిన్న వాక్యం వెనుక అనంతమైన వేదాంతం దాగి ఉంది. జీవితం ఒక ప్రయాణం అయితే, మరణం ఆ ప్రయాణంలో ఒక అనివార్యమైన విశ్రాంతి స్థలం. ఈ మజిలీని భయంతో కాకుండా, గౌరవంతో అంగీకరించినప్పుడు మన జీవితం మరింత సంపూర్ణంగా మారుతుంది. మనం ప్రతిరోజూ ఎన్నో పాత విషయాలను విడిచిపెడుతున్నాం పాత ఆలోచనలు, మొండి పట్టుదలలు, అహంకారం. ఇవన్నీ ఒక రకమైన మరణాలే. ఈ చిన్న మరణాలు మనల్ని గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయి. అంతిమ మరణం కూడా అలాంటి ఒక పరిణామ ప్రక్రియే.కాబట్టి మరణం గురించి ఆలోచించండి, కానీ దాని గురించి భయపడి ప్రస్తుత జీవితాన్ని నాశనం చేసుకోకండి. దానికి మానసికంగా సిద్ధంగా ఉండండి, కానీ అదే సమయంలో ప్రతి క్షణాన్ని మనస్ఫూర్తిగా అనుభవించండి. మంచిగా జీవించినవాడికి మరణం ఒక తీపి జ్ఞాపకంలా మారుతుంది. ప్రేమ, కరుణ, ధర్మం అనే బాటలో నడుస్తూ, ఈ జీవిత ప్రయాణాన్ని ఆస్వాదిద్దాం. చివరి మజిలీ చేరే లోపు లోకానికి ఎంతో కొంత మేలు చేద్దాం. అదే మరణానికి మనం ఇచ్చే గొప్ప వీడ్కోలు!



– డా.సూర్యదేవర రామకృష్ణ,
+91 9490754169

## విద్యా విధానం సవాళ్లు - సమతుల్య పరిష్కారాలు

విద్య అనేది ఒక సమాజ భవిష్యత్తును నిర్ణయించే పునాది. రాష్ట్రంలో ఇటీవల విద్యా వ్యవస్థపై జరుగుతున్న చర్చ, ముఖ్యంగా ప్రభుత్వ వర్సెస్ ప్రైవేట్ పాఠశాలల అంశం, ఒక ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతం. సీఎం రేవంత్‌రెడ్డి "పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలి" అని పిలుపునివ్వడం వెనుక ప్రభుత్వ విద్యపై భరోసా కల్పించాలనే ఆకాంక్ష కనిపిస్తోంది. అయితే, ఈ ఆకాంక్ష వాస్తవరూపం దాల్చాలంటే భావోద్వేగాల కంటే వ్యవస్థాగత మార్పులే కీలకం.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభావంతులైన, కఠినమైన పోటీ పరీక్షల ద్వారా ఎంపికైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారు. ఇది ప్రభుత్వ వ్యవస్థకు ఉన్న అతిపెద్ద బలం. మౌలిక సదుపాయాల కొరత: సరిపడా గదులు, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఆట స్థలాల లేమి.పర్యవేక్షణ లోపం: బోధన నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడం. ఆంగ్ల మాధ్యమం: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంగ్ల బోధనలో ఇంకా పూర్తి స్థాయి పట్టు సాధించకపోవడం. సీఎం రేవంత్‌రెడ్డి అన్నట్లుగా, విద్యా వ్యవస్థపై నమ్మకం కలగాలంటే అది పైస్థాయి నుంచి మొదలవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినప్పుడే సామాన్య ప్రజల్లో ఆ వ్యవస్థపై ధీమా పెరుగుతుంది. ఇది కేవలం ఒక నియమంలా కాకుండా, ఒక నైతిక బాధ్యతగా మారినప్పుడే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారతాయి. ప్రైవేట్ పాఠశాలలను కేవలం వ్యాపార సంస్థలుగా చూడటం సరికాదు. లక్షలాది మంది విద్యావంతులకు ఇవి ఉపాధినిస్తున్నాయి. ప్రభుత్వ వ్యవస్థ కంటే మెరుగైన ఫలితాలు ఇవ్వాలనే పోటీ తత్వం విద్యార్థులకు మేలు చేస్తోంది.సాంకేతికతను, కొత్త బోధనా పద్ధతులను త్వరగా అందిపుచ్చుకోవడంలో ఇవి ముందుంటున్నాయి. బడ్జెట్‌లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, ఆ నిధులు క్షేత్రస్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాలి. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి.అవసరమైన చోట ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో వసతులను మెరుగుపరచాలి. బోధనలో ఉత్తమ ఫలితాలు సాధించే ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకునే పారదర్శక వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఒకే లక్ష్యం (విద్యార్థి వికాసం) కోసం పనిచేసే భిన్న మార్గాలు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా బలోపేతం చేసినప్పుడు, ప్రజలు స్వచ్ఛందంగా ప్రభుత్వ విద్య వైపు మొగ్గు చూపుతారు. సమగ్రమైన ప్రణాళిక, చిత్తశుద్ధి ఉన్న నాయకత్వం తోడైతేనే తెలంగాణ "జ్ఞాన తెలంగాణ"గా అవతరిస్తుంది.

డా.పూసపాటి వేదాద్రి
9912197694



# గ్రేటర్ హైదరాబాద్







స్పందనకు వందనం

## వుదయం కథనానికి స్పందన

బుధవారం వుదయం వార్తాపత్రికలో వచ్చిన జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యం వార్త కథనానికి బుధవారం జిహెచ్ఎంసి అధికారులు డోజర్ సహాయంతో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి గుర్రపు డెక్క చెత్తను శుభ్రం చేశారు. అనంతరం స్థానికులు వుదయం దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేసి, ప్రజల పక్షాన నిలబడే నికార్సైన దినపత్రిక వుదయం దినపత్రిక అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఉదయం దినపత్రిక ప్రజల పక్షాన నిలబడుతూ... వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

మేడిపల్లి, మార్చి 25 (వుదయం ప్రతినిధి):

## ఎఫ్3 గేమింగ్ జోన్ ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 25 (వుదయం):**

హైదరాబాద్ లో ఆధునిక వినోదానికి కొత్త కేంద్రంగా ఎఫ్3 గేమింగ్ జోన్ తేదీ: 25 ఉదయం 10:00 గంటలకు ప్రారంభించబడింది. ఈ గేమింగ్ జోన్ కెపిఎచ్ బి మెట్రో స్టేషన్ సమీపంలోని పీఎస్ఆర్ ఎంపైర్లో స్థాపించబడింది.

**ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అతిథులు**

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరికేపూడి గాంధీ గారు, కూకట్పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారు, మరియు సినీ నటులు హిషిత రెడ్డి, సాగర్ శైలేష్ గారు ఈ వేదికను అధికారికంగా ప్రారంభించారు.




**ఎఫ్3 గేమింగ్ జోన్ ముఖ్య విశేషాలు:**

- పిల్లలు మరియు యువత కోసం విభిన్న ఆధునిక గేమ్స్
- 6 లేన్ల బౌలింగ్ పిన్ గేమింగ్ సెటప్
- సందర్శకుల కోసం ప్రత్యేక ఫుడ్ కోర్ట్స్
- 6 నుంచి 7 ప్రత్యేక డైనింగ్ హాల్స్ అందుబాటులో ఉన్నాయి
- మహిళల కోసం ప్రత్యేక బ్యూటీ & ఫ్యాషన్ బ్యూటిక్స్

పటాన్చెరువు నుంచి అబిడ్స్ వరకు ఈ ప్రాంతంలోనే అతిపెద్ద గేమింగ్ జోన్ గా ఇది నిలవనుంది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ప్రీమియం వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రం ఏర్పాటైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై కవరేజ్ ఇచ్చిన మీడియా ప్రతినిధులకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆధ్యాత్మికతతోనే సమాజహితం

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్‌నగర్, మార్చి 25 (వుదయం):**

కేశంపేట మండలం దేవునిగుడి తండా గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మరియు దేవాలయ ముఖద్వార ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన దేవాలయ ముఖద్వారాన్ని ప్రారంభించి, గ్రామ ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే గొప్ప అవకాశాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక సర్పంచ్ సుజాత హనుమంతు నాయక్, సర్పంచ్ మంజుల జంగయ్య, మాజీ సర్పంచులు యాదగిరి రావు, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు భద్రు, శ్రీరామ్, మోతీరాం, జమాల్ ఖాన్, వెంకటేష్, రాము, లఖ్య, రాజు, హనుమంతు, శ్రీకాంత్, భరత్, కుమార్ తదితరులు, తండా వాసులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు వద్ద వాహనదారుల క్యూ



**జిన్నారం, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహనాలు బారులు తీరాయి. పెట్రోల్ కోసం ఎండలో వాహనదారులు పెద్ద ఎత్తున బారులు తీరారు. గంటల తరబడి పెట్రోల్ పోయించుకునేందుకు వేచి చూశారు. పశ్చిమసియా లో యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ దొరకట్లేదని వదంతులతో బంకుల వద్దకు క్యూ కట్టారు. బంకుల వద్ద నో స్టార్ట్ బోర్డులు దర్శనమిస్తాయని భయాందోళనతో వారానికి సరిపడా పెట్రోల్ డీజిల్ పోయించుకునేందుకు వాహనదారులు ఆసక్తి కనబరిచారు. కాగా ఒక్కసారిగా రద్దీ ఏర్పడడంతో బంకు యాజమాన్యం చేసేదేమీ లేక నో స్టాక్ బోర్డులు పెట్టారు.


IN THE COURT OF THE HONOURABLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
0.S.NO. 1241 OF 2026

**Between:**
**1 Smt. Aparna Ankam,**
W/o Late Sri Ankam Narahari
aged 51years, Hindu, Occ: House wife,
**2 Ms. Ankam Amulya,**
D/o Late Sri Ankam Narahari,
aged 24 years, Hindu, Occ: Student,
**3 Ankam Hriday Kamal,**
S/o Late Sri Ankam Narahari,
Aged 22 years, Hindu, Occ: Student,

...Plaintiffs

**All are R/o H.No.13-6-250/3/12/A, Jaffarguda, Karwan, Hyderabad-500 067.**

AND

1. The Tahsildar, Asifnagar, Hyderabad District.
2. All Concerned

...Defendant

Public Notice

Please take notice that the Plaintiffs filed the above suit to declare them as legal heirs of Late Sri Ankam Narahari, who died on 6th June, 2023 at Apollo Hospital in Hyderabad. Therefore, the Plaintiffs hereby call upon the general public for filing any objections, if any, concerning the above prayer. The suit is posted to 13th April, 2026 before the Hon'ble IX Junior Civil Judge, City Civil Court, Hyderabad and that the persons having any objections may file their respective objections by 10.30 AM on or before the above said date failing which the matter will be heard and decided according to law.

(BY ORDER OF THE COURT)

Sd/-
RODDA RAJA MOHAN
ADVOCATE
1-10-250/1 & 2, Ashoknagar,
Hyderabad-500 020.
Cell No.9849334767


# వదంతులు నమ్మొద్దు

## పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల బారులు





**శంకర్‌పల్లి, మార్చి 25 (వుదయం) :**

శంకర్‌పల్లి మండలంలో ఈరోజు పెట్రోల్ బంకుల వద్ద అరుదైన రద్దీ దృశ్యాలు కనిపించాయి. ఉదయం వేళల నుంచే వాహనదారులు భారీగా బంకుల వద్దకు చేరుకోవడంతో ప్రతి బంకు ముందు పొడవాటి క్యూలు ఏర్పడ్డాయి. సాధారణ రోజులతో పోలిస్తే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువ వాహనాలు రావడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది. బైకులు, కార్లు, ఆటోలు, వాణిజ్య వాహనాలు అన్నీ ఒకేసారి బంకుల వద్దకు చేరుకోవడంతో ఇంధనం నింపించుకునేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. కొన్ని చోట్ల వృద్ధులు, మహిళలు కూడా లైన్లలో నిలబడి ఇబ్బందులు పడిన దృశ్యాలు కనిపించాయి.

ఇంధన కొరత వస్తుందనే వదంతులు ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా మారాయి. సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో "రేపటినుంచి పెట్రోల్ దొరకదు", "డీజిల్ సరఫరా ఆగిపోతుంది" అనే సందేశాలు వైరల్ కావడంతో ప్రజల్లో ఒక్కసారిగా భయం నెలకొంది. దాంతో అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవాలనే ఉద్దేశంతో చాలామంది ఫుల్ ట్యాంక్ చేయించుకోవడానికి పరుగులు తీశారు. ముఖ్యంగా ఉద్యోగులు, ట్రాన్స్‌పోర్ట్ రంగానికి చెందిన వారు ముందస్తుగా సిద్ధం కావాలనే ఆలోచనతో బంకుల వద్దకు భారీగా చేరుకున్నారు. శంకర్‌పల్లి పట్టణంతో పాటు మోకిలా, జొన్నవాడ, పరిసర గ్రామాల్లోని పెట్రోల్ బంకులు తీవ్ర రద్దీతో నిండిపోయాయి. కొన్ని బంకుల వద్ద వాహనాల క్యూలు ప్రధాన రహదారులపైకి పొడవుగా సాగడంతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించింది. రహదారులపై వాహనాలు నిలిచిపోవడంతో కార్యాలయాలకు వెళ్లే వారు, అత్యవసర పనులకు బయలుదేరిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం పీక్ అవర్స్‌లో పరిస్థితి మరింత దిగజారింది. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కిలోమీటర్ల దూరం వరకూ నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఈ రద్దీ కారణంగా పెట్రోల్ బంకుల నిర్వహణ కూడా సవాల్‌గా మారింది. ఒకేసారి భారీ సంఖ్యలో వాహనాలు రావడంతో సిబ్బంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. కొన్ని చోట్ల క్యూలను సక్రమంగా నియంత్రించలేకపోవడంతో వాహనదారుల మధ్య వాగ్వాదాలు, తోపులాటలు కూడా చోటుచేసుకున్నాయి. బంకులలో ప్రవేశం, నిష్క్రమణ మార్గాలు అడ్డంకులు కలిగించడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. దీనితో పోలీసులు కొన్ని ప్రాంతాల్లో రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను నియంత్రించే ప్రయత్నం చేశారు.

ఈ పరిస్థితిపై స్పందించిన పెట్రోల్ డీలర్లు ప్రజలకు స్పష్టమైన భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కొరత అనే మాటకు అసలు ఆధారమే లేదని వారు వెల్లడించారు. కొంతమంది అనవసరంగా ప్రచారం చేసిన వదంతులే ప్రజల్లో భయాందోళనలకు కారణమయ్యాయని పేర్కొన్నారు. బంకుల వద్ద సరఫరా సక్రమంగా కొనసాగుతోందని, నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలు అపోహలకు లోనవకుండా సాధారణంగా అవసరమైనంత మాత్రమే ఇంధనం తీసుకోవాలని సూచించారు.

ఇక అధికారులు కూడా ప్రజలకు ముఖ్య సూచనలు జారీ చేశారు. వదంతులను నమ్మి అజాగ్రత్తగా ప్రవర్తించకూడదని, అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు నివారించేందుకు వాహనదారులు క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేశారు. బంకుల వద్ద క్యూలలో శాంతంగా నిలబడి సిబ్బందితో సహకరించాలని సూచించారు. పరిస్థితి పూర్తిగా సాధారణంగానే ఉందని, భయపడాల్సిన అవసరం లేదని అధికారులు మరోసారి స్పష్టం చేశారు.

## వ్యవసాయ కార్యాలయం వద్ద రద్దీ



**జిన్నారం మార్చి 25 (వుదయం ప్రతినిధి) :**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బుధవారం రైతులతో రద్దీగా మారింది. రైతు భరోసా కోసం రైతులు పట్టా పాసు బుక్, ఆధార్ కార్డు తీసుకుని అధికారుల వద్ద వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. పెద్ద ఎత్తున రైతులు తరలిరావడంతో కార్యాలయం వద్ద రద్దీ కనిపించింది. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలియడంతో కార్యాలయం వద్ద సందడి నెలకొంది.


IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 754 of 2026

**Between:**
Krishnapuram Arundhati & Others

...Plaintiffs

AND

The Tahsildar /Mandal Revenue Officer, Nampally Mandal And another

...Defendant

To,
All Concerned

....Defendant No.2

NOTICE

Please take notice that the plaintiff's i.e... Krishnapuram Arundhati & others had filed a suit for declaration of legal heirs of deceased Late. Lingala Vittal Rao & Late Lingala Sabitha Devi who died on 01-06-1977 & 21-07-2022 respectively vide O.S.No. 754 of 2026 on the file of the Hon'ble III Junior Civil Judge City Civil Court At Hyderabad, and the same is posted on 16-04-2026 at 10:30 A.M, for submitting objections if any, and also appear in person or through an Advocate, if you fail to appear before the above said Hon'ble Court on the said day the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/-
M/S A.Manik Prabhu Goud
Advocate
R/o: 18-6-636, Laldarwaza, Hyderabad,
TG – 500053, Cell: - 9391350841


## ఏఐబిఎస్ఎస్ కార్యదర్శి నియామకం



**మేడిపల్లి వుదయం ప్రతినిధి మార్చి 25.**

హైదరాబాద్ రవీంద్ర భారతిలో బుధవారం జరిగిన ఏఐబిఎస్ఎస్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులను నియమించారు, ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు జాతీయ సలహాదారు అమర్ సింగ్ తిలావత్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్ , విశిష్ట అతిథులు మాజీ అధ్యక్షులు రాంచందర్ నాయక్ , జాతీయ కార్యవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ ని నియమించారు. ఈ సందర్భంగా సుమన్ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దీప్లాల్ చౌహన్, బాలాజీ నాయక్, బన్సీ నాయక్, విష్ణు నాయక్, రవీందర్ నాయక్, సూర్యనారాయణ, రాష్ట్ర, జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభాభిషేకం



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :**

నిజాంపేట్ సర్కిల్ లోని శ్రీ వెంకట శివ రామాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త,17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ వైదిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా శ్రీ వెంకట శివ రామాలయల లో ఆయా దేవత మూర్తులకు అభిషేకము నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవానము హారతి మంత్రపుష్పం ఘనంగా నిర్వహించారు. ఆయా దేవతా మూర్తులకు అభిషేకము స్తపిత పూజలు ప్రధాన దేవతా మంత్ర హవానములు జయది హోమము బలిప్రదనము పూర్ణాహుతి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరత లేదు

### సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**మేడ్చల్, మార్చి 25 (వుదయం, జిల్లా ప్రతినిధి) :**

రాష్ట్రంలో ఎక్కడ పెట్రోల్ డీజిల్ కొరత లేదని సివిల్ సప్లై కమిషనర్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో వస్తున్నావ్ వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. సోషల్ మీడియాలో వచ్చిన వదంతుల వల్ల వాహనదారులు ఆందోళనకు గురై పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాలలో ఫుల్ ట్యాంకు నింపుకుంటున్నారని, దీంతో అనవసర రద్దీ పెరిగి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. నిన్న ఒక రోజే 1500 పెట్రోలు డీజిల్ ట్యాంకర్లను బంకులకు పంపిణీ చేశామని తెలిపారు. సుమారు 20వేల కిలో లీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉందని రోజువారి అవసరాలకు సరిపడా పెట్రోల్ విలువలు ఆయిల్ కంపెనీల వద్ద నిలువ ఉన్నాయని, సరఫరా నిరంతరం సాగుతుందని చెప్పారు ఎటువంటి కొరత లేదని. స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ప్రజలు అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దని సూచించారు. అవసరానికి మించి ఇంధనాన్ని విలువ చేసుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు.

**పెట్రోల్ కోసం ఎగబడ్డ జనం**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పెట్రోల్ కోసం జనాలు ఎగబడ్డారు. ఏ పెట్రోల్ బంకు చూసిన ప్రజలతో బంకులు కిటకిటలాడాయి. గంటల తరబడి పెట్రోల్ బంక్ లో నిల్చొని ఫుల్ ట్యాంకులు చేయించుకున్నారు. కొన్ని బంకులలో పెట్రోల్ కోసం జనాలు పెట్రోల్ బంక్ యజమానులతో ఘర్షణలకు సైతం దిగారు. పలు కంపెనీలు సైతం సరిపడ పెట్రోలు ఉందని ప్రకటనలు జారీ చేసిన జనాలు పెట్రోల్ కోసం పెట్రోల్ బంకులు కిలోమీటర్ల మేరకు క్యూలైన్ కట్టారు. ప్రజల తాకిడిని తట్టుకోలేక కొన్ని పెట్రోల్ బంకులు నో స్టాక్ అంటూ బోర్డులు తగిలించాయి.


IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 753 of 2026

**Between:**
Edulakanti Shobha & Others

...Plaintiffs

AND

The Tahsildar /Mandal Revenue Officer, Bandlaguda Mandal And another

...Defendant

To.
All Concerned.

....Defendant No.2

NOTICE

Please take notice that the plaintiff's i.e... Edulakanti Shobha & others had filed a suit for declaration of legal heirs of deceased Late. Edulakanti Ramulu Goud who died on 08-10-2025 vide O.S.No. 753 of 2026 on the file of the Hon'ble VIII Junior Civil Judge City Civil Court At Hyderabad, and the same is posted on 16-04-2026 at 10:30 A.M, for submitting objections if any, and also appear in person or through an Advocate, if you fail to appear before the above said Hon'ble Court on the said day the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/-
M/S A.Manik Prabhu Goud
Advocate
R/o: 18-6-636, Laldarwaza, Hyderabad,
TG – 500053, Cell: - 9391350841

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగాం, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, అదే సమయంలో విద్యాసంస్థల ఆవరణలు అత్యంత పరిశుభ్రంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులు, విద్యార్థులను ఆదేశించారు. బుధవారం జనగాం మండలంలోని మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులను కలిసిన కలెక్టర్, రాబోయే గణిత (Maths) పరీక్షకు వారు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. స్వయంగా విద్యార్థులకు గణితంలోని కొన్ని క్లిష్టమైన అంశాలను బోధించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. పాఠశాల వంట శాలను తనిఖీ చేసిన కలెక్టర్, వంట సామాగ్రి మరియు నిత్యావసర వస్తువుల తాజాదనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల గదులు, టాయిలెట్స్ మరియు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం శామీర్‌పేట్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి, ఇంటి నిర్మాణ నాణ్యత మరియు అయిన ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సొంత ఇంటి కల నెరవేరడంపై లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఇళ్ల నిర్మాణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (DSDO) విక్రమ్, హౌసింగ్ పీడీ మాత్యు నాయక్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్' ప్రచార వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.సత్యశారద



**వరంగల్, మార్చి 25 (వుదయం జిల్లా ప్రతినిధి) :** ప్రజలకు సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. బుధవారం రోజున వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీ రెడ్ కో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రచార వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ ఛార్జీల భారం తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార వాహనం గ్రామగ్రామాన తిరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, టీజీ రెడ్ కో జిల్లా అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు పార్టీలు సహకరించాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్**

**ములుగు, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. కోరారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ములుగు నియోజకవర్గ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతిపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించిన కీలక అంశాలు: మ్యాపింగ్ పురోగతి: జిల్లాలో ఇప్పటి వరకు 72.47 శాతం ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల (BLA) జాబితాలను తక్షణమే సమర్పించాలి. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు (BLO) చేసే మ్యాపింగ్ పనుల్లో రాజకీయ పార్టీల పాత్ర కీలకమని, ఎవరైనా అర్హులు జాబితాలో మిగిలిపోకుండా చూడాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పార్టీ ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ సలీం, డి.టి నితీష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లతోనే పట్టణ ప్రగతి

### – జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తొర్రూరు మున్సిపాలిటీ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం**

**మహబూబాబాద్/తొర్రూరు, మార్చి 25 వుదయం ప్రతినిధి) :** పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పన్నుల వసూళ్లు సక్రమంగా జరిగినప్పుడే అభివృద్ధి పనులకు మార్గం సుగమం అవుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. బుధవారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పచ్చదనం, పరిశుభ్రత వంటి పనులపై కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో దృష్టి సారించాలని సూచించారు. '99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాలని, అసాంఘిక కార్యకలాపాలు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రూ. 17.84 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం.

202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొర్రూరు మున్సిపాలిటీ బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

రూ. 1784.98 లక్షలు

రూ. 1783.22 లక్షలు

ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని, కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింత చేరువ



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి):** బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్‌లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మంజూరు నగర్‌లో ఎస్బీఐ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు మరియు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.అలాగే, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందించడం ద్వారా సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఈ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీలు, ఏటీఎం సేవలు వంటి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్డియం తిరుపతి, డిజిఎం గన్ శ్యాం సోలంకి, ఆర్ ఎం సుబ్బారావు, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి:ఎస్పీ నరసింహ



**సూర్యాపేట మార్చి 25(వుదయం):** విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ ఫంక్షన్ హాల్ లో స్పందన డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు.యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు.డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దన్నారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం కి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సైదారావు, చైర్మన్ వాసుదేవరావు, శర్మ, వేణు, వివిధ కాలేజీల కరస్పాండెంట్స్ వెంకటరెడ్డి, మాధవరెడ్డి, సత్యంబాబు, భగవాన్ రెడ్డి, బాలగౌడ్, సోమిరెడ్డి, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరశురాం, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు



**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట మార్చి 25(వుదయం):** జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో వెబెక్స్ ద్వారా జిల్లా ఎస్పీ కె నరసింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 6 ఇసుక రిచ్ లలో అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడితే బైండవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించుట గాను ఆన్లైన్లో నమోదు చేపించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్, రెవిన్యూ, మైనింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేయాలని, ఈ టీం జిల్లాలోని ఇసుక రిచ్ లో పర్యటిస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 729 ఆమోదం పొందిన ఇసుక ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించాలని, సీసీ మరియు ఏఎన్పిఆర్ కెమెరా పర్యవేక్షణతో పాటు ప్రతి సాండ్ టాక్సీ రీచ్‌లో 24 గంటల పర్యవేక్షణ కోసం హైఎండ్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఏదైనా అనధికార వాహనం కెమెరాలో గుర్తిస్తే ఆ వాహనాన్ని బ్లాక్ చేయబడుతుందని, సీసీ కెమెరాతో అమర్చబడిన మొబైల్ వాహనం ద్వారా రీచ్ పరిసర ప్రాంతాలలో నిరంతరం సంచరిస్తూ అక్రమ ఇసుక రవాణాను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్‌లను తప్పనిసరిగా సందర్శించాలని, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్, 1 నుండి ఇసుక సరఫరాకు మ్యాన్యువల్ ఉండదని ఆన్‌లైన్ ట్రాన్సిస్ట్ పాస్ సిస్టమ్(ఓటిపిఎస్), మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని, గ్రామపంచాయతీ సెక్రటరీ ఇసుక ఎంత కావాలో నిర్ధారిస్తే, సంబంధిత తహసిల్దార్ పర్యవేక్షణలో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తారని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావు, మైనింగ్ ఏడి విజయ రామారావు, డిపిఓ యాదగిరి, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి బాలు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్‌లో 'డాప్లర్ వెదర్ రాడార్' ఏర్పాటు చేయాలి



**లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య డిమాండ్**

**హనుమకొండ, మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** వరంగల్ జిల్లాలో ఆధునిక వాతావరణ పర్యవేక్షణ మౌలిక సదుపాయాల కొరతపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం రోజున లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. జిల్లాలో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్షణ స్పందన వ్యవస్థలు లేకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఎంపీ అడిగిన ప్రశ్నకు భూవిజ్ఞాన శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఐదు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (AWS) పనిచేస్తున్నాయనితెలిపారు.

అయితే, వరంగల్‌లో ప్రత్యేకంగా డాప్లర్ వెదర్ రాడార్ (DWR) కానీ, వరద హెచ్చరిక కేంద్రం కానీ లేవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నంలోని రాడార్ల ద్వారానే వరంగల్ ప్రాంత వాతావరణాన్ని పర్యవేక్షిస్తున్నామని వివరించారు. మంత్రి సమాధానంపై ఎంపీ కావ్య స్పందిస్తూ.. ఇతర ప్రాంతాలపై ఆధారపడటం వల్ల అత్యవసర సమయాల్లో ఖచ్చితమైన అంచనాలు వేయడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో సొంతంగా వాతావరణ అంచనా కేంద్రం, మెరుపు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. 'మిషన్ మౌసమ్' వంటి పథకాల కింద వరంగల్ వంటి సున్నిత ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆమె కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**యాదాద్రి భువనగిరి మార్చి వుదయం జిల్లా ప్రతినిధి :** విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను చెక్ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రతిరోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందిస్తున్నారా అని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ డాక్టర్లు మంచిగా చూస్తున్నారా సమయానికి మందులు ఇస్తున్నారా, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ప్రతిరోజు శుభ్ర పరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శానిటేషన్ కాంట్రాక్టర్ కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది సరిగా విధులకు హాజరు కావడం లేదని, వారి ఏజెన్సీ ని ఎందుకు కాన్సిల్ చేయలేదని అన్నారు. అనంతరం రామన్నపేటలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామాల వారీగా పన్నుల వసూళ్ల పై అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ ఇప్పటివరకు ఎంత మేరకు పన్నులు వసూలు అయ్యాయని, ఇంకా ఎంత వసూలు చేయాల్సి ఉందని ఆరా తీసి ఈ నెలాఖరులోగా నూరు శాతం పన్నులు వసూళ్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ రామన్నపేట లోని నర్సరీని సందర్శించి అక్కడ మొక్కల పెంపకం మరియు సంరక్షణను పరిశీలించారు. మొక్కలు పెట్టినవి పెరగకుండా చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటిని నీరు పోసి సంరక్షించాలన్నారు.అట్టి మొక్కలను గ్రామాలలో నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాములు, ఎంపీ ఓ రవూఫ్ అలీ, ఏపీవో వెంకన్న, బిల్ కలెక్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డీసీసీబీ మహాజనసభ



**లాభాల బాటలో సహకార బ్యాంకు**

**జిల్లా కలెక్టర్, బ్యాంకు ఇన్‌చార్జ్ చాహత్ బాజ్‌పాయ్**

**హనుమకొండ, మార్చి 25 (వుదయం జిల్లా ప్రతినిధి) :** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ప్రధాన కార్యాలయంలో బుధవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్, బ్యాంకు ఇన్‌చార్జ్ చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన మహాజనసభ వైభవంగా నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సర నివేదికతో పాటు, రాబోయే ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలకు సభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. బ్యాంకు డిపాజిట్ల సేకరణ, రుణ వితరణలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ లాభాల దిశగా పయనిస్తోందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. నాబార్డ్ సహకారంతో 'పాక్స్ యాక్సిలరేటర్' ప్రోగ్రామ్ కింద నాలుగు సహకార సంఘాలకు డ్రోన్లు, జనౌషధి కేంద్రాల స్థాపన కోసం తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు, సహకార సంఘాలకు సకాలంలో రుణాలు అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి బ్యాంకు కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సహకార సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారులు సంజీవరెడ్డి, నీరజ, బ్యాంకు సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉషశ్రీ, వివిధ శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**సత్తుపల్లి మార్చి 25 (వుదయం ప్రతినిధి ) :** సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటిసంవత్సరం అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విద్యార్థినీ,విద్యార్థులకు ప్రపంచ మారకద్రవ్యాల నిషేధంను పురస్కరించుకొని మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన సదస్సు పోలీస్ శాఖ, కళాశాల ఎన్ యస్ యస్ యూనిట్ మరియు కళాశాల యాజమాన్యం వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆఫీసర్ జీవన్ రెడ్డి హైదరాబాద్, సత్తుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లు వీర ప్రసాద్ వీరేంద్ర , సత్తుపల్లి అబ్కారీ సబ్ ఇన్స్పెక్టర్ సత్తుపల్లి ఎంపీడీఓ , గంగారం ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ , సర్పంచ్ రేవతి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రసంగించడం జరిగింది. జీవన్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం చట్టరీత్యా నేరమని వీటిని వాడిన ఎదుటివారిని వాడమని ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వం వారి ఆదేశానుసారంగా కళాశాలలో విద్యార్థులు వీటిపై అవగాహన లేక వీటి వాడకంపై మక్కువ చూపుతున్నారని గ్రామీణ ప్రాంతంలో వీటిపై సరైన అవగాహన లేనప్పటికీ స్నేహితులు, బంధువులు మరియు ఇతర పరిచయస్తుల ద్వారా విద్యార్థులు మాదకద్రవ్యాలపై ఆకర్షితులవుతున్నారని చెప్పారు.

ఇలా ఆకర్షితులవడం తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారి తల్లిదండ్రులపై పడి వారి కుటుంబం మొత్తం విచ్ఛిన్నం అవుతుందని జరుగుతుందని చెప్పారు. మీరు వాడే పేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ మొదలగు సోషల్ మీడియాలో పోస్టులు గాని కామెంట్ గాని పెట్టవచ్చు కానీ ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టడంగా ఉన్న ఎడల అది సైబర్ నేరంగా పరిగణించటం జరుగుతుందని చెప్పారు.సత్తుపల్లి ఎంపీడీఓ మాట్లాడుతూ చిన్ననేరమైన, పెద్దనేరమైన తమ పేర్లు పోలీస్ స్టేషన్ ఎఫ్ఐఆర్ లో నమోదు అయినచో గవర్నమెంట్ జాబ్స్ కాకుండా ప్రైవేట్ జాబ్స్ లో కూడా జాయిన్ అవ్వడానికి తమ ప్రాంతంలో ఉన్న పోలీస్ స్టేషన్ ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతే జాబ్స్ లో జాయిన్ అవ్వడం జరుగుతుందని తెలిపారు .

ఇవి ప్రస్తుత సమాజంలో ఒక తప్పనిసరి సాధనం అయింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల సైన్స్&హ్యూమానిటీస్ విభాగాధిపతి (ఎస్&హెచ్)డాక్టర్: షేక్.మీరాసాహెబ్ ,అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బలుసుపాటి. సీతారాములు ,ఫ్యాకల్టీ మెంబర్స్,కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది, మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై కేంద్రంచిన్నచూపు



**నల్గొండమార్చి 25 (వుదయం ప్రతినిధి ) :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం బలహీనపడుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ఆరోపించారు.బుధవారం నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం కోసం కార్మికులు సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్నహక్కును కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు.ఉపాధి హామీ పనుల్లో కూలీలకు తగిన వేతనాలు అందడం లేదని, పెరుగుతున్న నిత్యావసర ధరల మధ్య ఈ వేతనాలు సరిపోవడం లేదని విమర్శించారు. యాంత్రికరణ వల్ల పనులు తగ్గిపోవడంతో పేదలు పట్టణాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది జాబ్ కార్డులు ఉన్నప్పటికీ అందరికీ పనులు కల్పించడం లేదని, కొత్తగా తీసుకువచ్చిన విధానాలను వెనక్కి తీసుకుని ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. పని దినాలను పెంచి, రోజువారీ కూలి పెంచాలని, పట్టణ పేదలకు కూడా ఈ పథకాన్ని విస్తరించాలని కోరారు.జిల్లాలో ఉపాధి హామీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, అధికార యంత్రాంగం పూర్తి శ్రద్ధతో పనులు వేగవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో మహిళా కూలీల నాయకులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనశిక్షణ సంస్థన్ తో మహిళల ఆర్థిక అభివృద్ధి




**– రాష్ట్ర చైర్మన్ ఆర్. ప్రకాష్ గౌడ్**

**హనుమకొండ,మార్చి 25 (వుదయం ప్రతినిధి) :** అట్టడుగు వర్గాల మహిళల ఆర్థిక అభివృద్ధి తమ సంస్థ లక్ష్యమని జనశిక్షణ సంస్థన్ రాష్ట్ర చైర్మన్ ఆర్. ప్రకాష్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జన శిక్షణ సంస్థన్ డైరెక్టర్ ఎండి. ఖజా మసీయుద్దీన్ అధ్యక్షతన జరిగింది. మొదట చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. జెఎస్ఎస్ లో శిక్షణ పొందిన మహిళలు స్వయంగా తయారుచేసిన వస్తువుల స్టాల్స్ ను కలిగితిరిగి ఆయన పరిశీలించి అభినందించారు. చైర్మన్ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ జన శిక్షణ సంస్థ 2008లో ప్రారంభమైందని, నేటికి అనేకమంది మహిళలకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దామని అన్నారు. మహిళలు వంటింటికీ పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలోతెలంగాణ రాష్ట్రములో ప్రతి ఇల్లు పరిశ్రమ కావాలని అందుకు జన శిక్షణ సంస్థ పూర్తిగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ రంగాలలో శిక్షణ పొందిన మహిళలను ప్రశంస పత్రం, మెమొంటోలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రఘు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఉత్పాదక మండలి డైరెక్టర్, జనరల్ వి.వి సతీష్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల /మార్చి 25, 2026 (వుదయం ప్రతినిధి)

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మార్చి 25 (వుదయం ప్రతినిధి):

రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి సాయిఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు సిద్ధాంతాల గురించి మాట్లాడే..

# నైతిక హక్కు మర్రి వెంకటస్వామికి లేదు

### బుద్ధి మార్చుకోకపోతే క్యాడర్ బుద్ధి చెప్తారు

### సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గం హెచ్చరిక





కరీంనగర్ మార్చి 25, (వుదయం ప్రతినిధి)

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నిర్మాణ బాధ్యులపై, జిల్లా కార్యదర్శిపై అనవసరపు అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గం మర్రి వెంకటస్వామిని తీవ్రంగా హెచ్చరించింది. జిల్లా పార్టీ తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయాన్ని వ్యక్తిగత దూషణలకు వాడుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడింది. బుధవారం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, బత్తుల బాబు, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని తిరుపతి, న్యాలపట్ల రాజు, సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో వెంకటస్వామి తీరుపై నిప్పులు చెరిగారు. కమ్యూనిస్టు సిద్ధాంతాల గురించి మాట్లాడే నైతిక హక్కు గోడమీద పిల్లి వాటం ప్రదర్శించే మర్రి వెంకటస్వామికి లేదని పార్టీ స్పష్టం చేసింది. గతంలో క్రమశిక్షణా రాహిత్యం కారణంగా పార్టీ నుంచి సస్పెండ్ అయిన విషయం అందరికీ తెలుసు. పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తానని, గతంలో చేసిన తప్పులను పునరావృతం చేయనని చెప్పిన నిన్ను అనాటి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న చాడ వెంకట రెడ్డి, జిల్లా పార్టీయే కదా తిరిగి పార్టీలోకి తీసుకున్నది. తీసుకున్న తర్వాత జిల్లా పార్టీకి ఒక్క రోజు కూడా సహకరించలేదు. 2022 ఆగస్ట్ లో జరిగిన జిల్లా మహాసభలో వెంకటస్వామి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఏనాడు చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించింది. అవకాశవాద రాజకీయాలకు అలవాటు పడి గతంలో సిపిఎం లోకి, ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లి జెడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయిన చరిత్ర నీది కాదా? అని ప్రశ్నించింది. మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని, అక్కడ పోటీ చేయాలని పార్టీ చెప్పితే పట్టించుకోలేదని, కనీసం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉండి ఫోన్ చేస్తే మాట్లాడని, ఫోన్ లిఫ్ట్ చేయని వ్యక్తివి నువ్వు నాయకులను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేసింది. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడనే చందలా గత మహాసభల నుంచి మర్రి వెంకటస్వామి ఒక "ఇంటి దొంగ"లా వ్యవహరిస్తూ పార్టీ నిర్మాణాన్ని దెబ్బ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా సంఘాల్లో విభేదాలు సృష్టించడం, అకారణంగా కమిటీలు రద్దు చేయడం, గ్రూప్ లు కట్టడం, పార్టీ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేయడం వంటి అరాచక చర్యలకు పాల్పడుతున్నందునే జిల్లా సమితి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని తెలిపింది. హుజురాబాద్ శాసన సభ ఉప ఎన్నికల్లో, సాధారణ ఎన్నికల్లో అలాగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి బీజేపీ, బిఆర్ఎస్ నేతలతో రహస్య మంతనాలు జరిపిన చరిత్ర ఉన్న వెంకటస్వామి సిద్ధాంతాలు, విలువలు కలిగిన పార్టీని, వ్యక్తులను దూషించడం మానుకోవాలి వారు అని మండిపడ్డారు. షోకాజ్ నోటీసు ఇచ్చినా సరైన సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్న వెంకటస్వామి, ఇప్పుడు సాకులు వెతుక్కోవడం సిగ్గుచేటని పేర్కొంది. అపారమైన రాజకీయ అనుభవం, రాష్ట్ర కార్యదర్శిగా, సిపిఐ ఫ్లోర్ లీడర్ గా పని చేసి, ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమ నేత చాడ వెంకటరెడ్డిపై అంత అక్కసు ఎందుకని, ఆయనపై కావాలనే విషం చిమ్ముతున్నారని, ఇది పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని కార్యవర్గం స్పష్టం చేసింది. ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు నాలుగు నెలల పాటు వేచి చూసినా, వెంకటస్వామి వ్యవహార శైలిలో మార్పు రాకపోగా, ఏకంగా పార్టీ నాయకులపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టించి, నాయకుల కుటుంబాల మధ్య చిచ్చు పెట్టించే స్థాయికి దిగజారారని మండిపడింది. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే జిల్లాలో పార్టీ కార్యకర్తలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించింది. నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దమైన చాడ వెంకట్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేస్తే ఊరుకోం అని హెచ్చరించారు. ఎవరూ ప్రశ్నించలేరని జిల్లా కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.

## రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలి: కలెక్టర్ శ్రీ హర్ష



పెద్దపల్లి, మార్చి25 (వుదయం ప్రతినిధి)

వ్యవసాయ శాఖ అధికారులు రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో 79% ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేశామని, దీనిని 85% వరకు పూర్తి చేసే విధంగా ఎం.ఏ.ఓ, ఏ.ఈ.ఓ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించి రైతుల ఈకేవైసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు బీమా పథకం అమలు పై వ్యవసాయ అధికారులు శ్రద్ధ పెట్టి రైతు మరణించిన తర్వాత త్వరగా సంబంధిత దరఖాస్తు ఫార్వార్డ్ చేస్తూ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అన్నారు. రాబోయే వానాకాలం సీజన్ కు అవసరమైన యూరియా పంపిణీ సజావుగా జరిగేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో కూడిన బృందాలు గ్రామాలలో పర్యటిస్తూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, భూ సారం పెంపుకు చర్యలు, పంట మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో పర్యటన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలు తెలియజేయాలని అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ తరపున సంపూర్ణ ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రణాళిక ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పాల్వాయి హరీష్ ప్రసంగం

కాగజ్‌నగర్/హైదరాబాద్, మార్చి 25 (వుదయం):

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP)ను ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుపై అసెంబ్లీలో సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు. ఈ నిర్ణయాన్ని ఆయన అభినందిస్తూ, దీనివల్ల ఉద్యోగులకు జీతాలు, అలవెన్సులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమర్థవంతంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా ఆసుపత్రుల్లో ఎంఆర్ఐ, సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్ వంటి ఆధునిక పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. హెల్త్ సెంటర్లలో ఎక్స్‌రే యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. CSR నిధుల కింద కొత్త ఎక్స్‌రే యంత్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవి త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని, కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలని సూచించారు. .బెజ్జూర్ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి కోసం 2018లో శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, మంత్రి గారు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తమ ప్రాంతంలో కిడ్నీ బాధితులు ఎక్కువగా ఉన్నారని, కాగజ్‌నగర్‌లో 5 పడకలు, కౌటాలలో మరో 5 పడకలు మంజూరు చేస్తే ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



జగిత్యాల మార్చి 25 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల పనులను ప్రత్యక్షంగా పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ బుధవారం ఎండపల్లి వెల్గటూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాల పరిస్థితులు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించారు అనంతరం నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు వెల్గటూర్ మండలం సంకెనపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు అదే విధంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని కూడా సందర్శించి పనులు సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం వెల్గటూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలపై ఆరా తీశారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిఈఓ కె రాము డిఎంహెచ్ఓ కె సుజాత డీపీవో మదన్ మోహన్ హౌసింగ్ పిడి ప్రసాద్ ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు తహసీల్దార్ లు ఎంపిడివోలు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

అల్ఫోర్స్ లో ముందస్తు..

## శ్రీరామనవమి వేడుకలు





కరీంనగర్ మార్చి 25 (వుదయం ప్రతినిధి)

కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. శ్రీరాముని చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని శోభయమానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడిని కొలిచిన వారికి కష్టాలు తొలగిపోతాయని మరియు విజయాలు కలుగుతాయని వారు తెలిపారు. శ్రీరాముని గురించి తెలిపేటువంటి రామాయణ గ్రంథాన్ని పఠించినట్లయితే ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని భారతదేశంలో గొప్ప పండుగగా నిర్వహించుకుంటారని ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీలో గల రాంలీల మైదానంలో చాలా గొప్పగా ఈ వేడుకను వేడుకగా నిర్వహించడం భారత దేశ ప్రజలకు గొప్ప అనుభూతినిస్తుందని వారు చెప్పారు. భారతదేశ సంస్కృతి ఉట్టిపడేలా ఈ వేడుకలను చాలా ఉత్సాహంతో భక్తిశ్రద్ధలతో యావత్ భారతదేశం లోనే కాకుండా వివిధ దేశాలలో సైతం శ్రీరామనవమిని చాలా పవిత్రమైన పండుగగా జరుపుకుంటారని వారు చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్



ధర్మపురి,మార్చి 25 (వుదయం ప్రతినిధి ):

మండలంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను నాణ్యతతో కూడి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం ఆయన ధర్మపురి మండలంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించా రు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులకు ఎటువంటి ఇబ్బందులు కల గకుండా ప్రభు త్వం నిర్దేశించిన నిబం ధనల ప్రకారం మౌలిక వసతులు కల్పిం చాలన్నారు. పనుల నాణ్యతలో ఎక్క డా రాజీ పడకూడదని, క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిం చాలని సూచించారు. అనంతరం ధర్మపురి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను వెంటనే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో జరుగు తున్న ఇంజనీరింగ్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, గడువులోగా పూర్తి చేయని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో రవీందర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం బలోపేతానికి ప్రత్యేక చర్యలు



మంచిర్యాల /మార్చి 25, 2026 (వుదయం ప్రతినిధి)

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుధ్య నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి మార్చి 25 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం బొంత కుంట పల్లి గ్రామంలో పర్యటించారు. బొంత కుంట పల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, బోంతకుంటపల్లి గ్రామంలో 30 ఎకరాలలో సాగు అవుతున్న ఆయిల్ పామ్, 4 ఎకరాలలో కోకో పంటలను పరిశీలించి క్రాప్ ఎప్పటి వరకు వస్తుందో ఆరా తీశారు. ఆయిల్ పామ్ తోటలో కోకో అంతర్ పంట సాగు చేసుకోవచ్చని తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో 350 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. రాబోయే జూన్ నెల నుంచి కొన్ని చోట్ల ఆయిల్ పామ్ పంట కోతలు ప్రారంభమవుతాయని అన్నారు. మండలంలో ఆయిల్ ఫామ్ సాగు మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో నరేగా క్రింద గడ్డి తొలగింపు చేర్చితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు కలెక్టర్ ను కోరారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి అధికారులు కంపెనీ ప్రతినిధుల నుంచి ఎప్పటికప్పుడు సూచనలు అందుతున్నాయని రైతులు తెలిపారు. పంట పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేసి మరింత వేగంగా పంట విస్తరణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని తెలిపారు. బొంతకుంటపల్లి గ్రామంలో ఆసరి రమ్య అనే లబ్ధిదారులు కడుతున్న ఇంటికి ఇప్పటివరకు ప్రభుత్వం 3,40,000 విడుదల చేసిందని, ఇంటి నిర్మాణం పనులు పూర్తిచేస్తే మిగిలిన డబ్బులు విడుదల అవుతాయని, 15 రోజుల వ్యవధిలో పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఫైనల్ బిల్లు సబ్మిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎం.పి.డి.ఓ దివ్య దర్శన్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల కుటుంబాన్ని

## ఆదుకుంటాం: కలెక్టర్



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, మార్చి 25 (వుదయం)

ప్రతినిధి : మాజీ మావోయిస్టు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి, జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఎస్.పి. నితికా పంత్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మత్, ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ లోకేశ్వర్ రావు,తో తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన బోయిని నగేష్ అనే మాజీ మావోయిస్టు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజురికి చర్యలు తీసుకుంటామన్నారు. నాగేష్ సాగు చేస్తున్న ప్రభుత్వ భూమికి లావుని పట్టా మంజూరి కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామన్నారు. నగేష్ భార్యను మహిళా సంఘాల గ్రూపులో సభ్యురాలిగా చేర్పించి బ్యాంకు రుణం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.. పదవ తరగతి వరకు చదివి మానేసిన నగేష్ కూతురును, పై చదువులు చదివేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు.

# రామగిరి కోట అభివృద్ధిపై ఎంపీ వంశీకృష్ణ గళం

పెద్దపల్లి,మార్చి 25 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు, చారిత్రక నేపథ్యం కలిగిన రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పార్లమెంట్‌లో గళమెత్తిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓదెల మండలం మడక మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య, కరుణ సేవా సంస్థ వ్యవస్థాపకులు బచ్చల్లి రాజయ్య పాల్గొని ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగిరి కోట కేవలం ఒక కట్టడం మాత్రమే కాదని, అది మన పూర్వీకుల శౌర్యానికి, శిల్పకళా వైభవానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. కోట పరిధిలో ఉన్న చారిత్రక ప్రాముఖ్యత కలిగిన నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇక్కడ లభించే అరుదైన ఔషధ మొక్కలు ఆయుర్వేద రంగానికి ఎంతో కీలకమని వివరించారు. విశాలమైన ప్రాంగణం, ప్రకృతి అందాలతో అలరారే ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా మార్చాలని, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరా గావ్ మేరీ ధరోహర్ పథకం కింద రామగిరి కోటను చేర్చి ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరెడ్డి వీరరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోసిక రాజేశం తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**గద్వాల మార్చి 25 (వుదయం ప్రతినిధి)** జిల్లాలో మత్తుపదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు సంబంధించి శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ పై నిర్వహించే నార్కోటిక్స్ మీటింగ్ లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యా సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్, అంగన్వాడి కేంద్రాల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో కూడా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగేలా వివరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించాలన్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఎవరైనా, ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతుంటే నిఘా ఉంచి నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఈవో విజయలక్ష్మి, డిడబ్ల్యుఓ సునంద, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఎక్సైజ్ అధికారి సైదిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, రెవెన్యూ, వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

#### విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

నమూనా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం సహకారంతో బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో జిల్లాలోని 22 పీఎం శ్రీ పాఠశాలల నుంచి 44 మంది విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొని తమ వాణి వినిపించారు. మానవ హక్కులు, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ పై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 193 దేశాలు ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలుగా ఉన్నాయని, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అలాగే విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దవచ్చని, వారికి నాయకత్వ లక్షణాలు, వాదన నైపుణ్యాలు, అంతర్జాతీయ సమస్యలపై అవగాహన కలుగుతుందన్నారు. ఇప్పటికే ఆయా దేశాల్లో బ్రిక్స్, జి20, జి8, వరల్డ్ ఎకనామిక్ ఫోరం, ఏషియన్ సమ్మిట్ వంటి అనేక సమావేశాలు వివిధ సందర్భాల్లో నిర్వహిస్తున్నారని, ఈ సమావేశాలు జరిగినప్పుడు విద్యార్థులు వాటి గురించి తెలుసుకోవాలన్నారు.

అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులుగా ఈ మీటింగ్ లో పాల్గొంటున్నందున విద్యార్థులు శాంతియుతంగా, బాధ్యతతో, గౌరవంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని సూచించారు. ప్రపంచ శాంతి, అభివృద్ధికి ఉపయోగపడే విధంగా చర్చలు జరపాలన్నారు. అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఇండియన్ ఫారెన్ సర్వీస్ వంటి ఉన్నత స్థాయి సివిల్ సర్వీసుల్లో చేరి దేశం తరపున అంతర్జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలకు ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్నామని, జిల్లా నుంచి ఎంపికైన 11 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్లనున్నారని తెలిపారు. గద్వాల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సైతం ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొన్న విద్యార్థులు తమ దేశాల సమస్యలపై చర్చిస్తూ, మానవ హక్కులు కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. భూగోళం వేడెక్కడంతో వాతావరణ మార్పులు తిరిగి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రపంచమంతా శాంతి నెలకొనేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ, సోషల్ ఫోరం తరపున జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంవో మైఖేల్, సోషల్ ఫోరం ప్రతినిధులు లక్ష్మీనారాయణ, ప్రతాప్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలు అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



**మహబూబ్ నగర్ మార్చి 25 (వుదయం ప్రతినిధి)** జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. బుదవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. సమావేశం లో జిల్లా కలెక్టర్ మండలాల వారీగా మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్, కూపన్లు ఆన్లైన్, ఆఫ్ లైన్ లో జారీ సరఫరా పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి నూరు శాతం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. గతంలో తనిఖీ కమిటీ గుర్తించిన 16 రీచ్ లలో బాగంగా రెండు మాత్రమే ఇసుక బుకింగ్ కు నడుపబడుతున్నట్లు అధికారులు వివరించారు. ఇందులో అడ్డాకల్ మండలం కన్మనూర్, మూసాపేట మండలం పోల్కాంపల్లి లో ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. మిగతా 14 ఇసుక రీచ్ లను ఆన్లైన్ బుకింగ్ ద్వారా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు మండల స్థాయిలో తహశీల్దార్ లు, పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీల్లో అక్రమ ఇసుక రవాణా స్వాధీనం, అక్రమ ఇసుక డంప్ ల వివరాలు, అక్రమ రవాణా లో పట్టుకున్న లారీలు, ట్రాక్టర్లు, అలాగే అక్రమ ఇసుక తవ్వకాలపై విధించిన జరిమానాలపై సమగ్ర సమాచారం ఇసుక వాట్సప్ గ్రూప్ లో వివరాలు పోస్ట్ చేయాలని తహశీల్దార్ లను ఆదేశించారు. ఇకపై అన్ని ఇసుక బుకింగ్‌లు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని ఆమె స్పష్టం చేశారు. వచ్చే సారి నిర్వహించే జిల్లా స్థాయి ఇసుక సమీక్ష సమావేశానికి ప్రతి తహసీల్దార్ తమ మండలాల్లో జరిగిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌ల వివరాలు, అక్రమ ఇసుక తవ్వకాలపై తీసుకున్న చర్యలు, స్వాధీనం చేసిన వాహనాల వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మీడియా లో ఇసుక పై వచ్చిన నెగిటివ్ వార్త లపై పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, సంబంధిత తహశీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్షన్ టీంలు, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

సమస్యాత్మక ఇసుక రీచులలో సీసీ టీవీ కెమెరాలను పెట్టాలని, నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కావలసిన ఇసుకను, తహశీల్దార్లు వారి మండలాలలో ఎన్ని ఇండ్లు ఉన్నాయి వాటికి ఎంత ఇసుక కావాలి, సరైన సమాచారం తీసుకోవాలని అన్నారు. దానికి అనుగుణంగా ఇసుక అనుమతులు ఇవ్వాలని అన్నారు. ఇసుక బుకింగ్, సరఫరా పై ఫిర్యాదుల సెల్ ఏర్పాటు చేయాలని, వచ్చే ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు

ఈ సమావేశంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .ఎల్.బి హరిప్రియ, అదనపు ఎస్.పి ఎన్.బి.రత్నం, జడ్.పి సి .ఈ .ఓ ఇంచార్జ్ డి.పి.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ ఈ. నవీన్, జిల్లా మైన్స్ శాఖ ఏ . డి.గోవింద రాజులు అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## వ్యర్థాలతో అద్భుతాలు చేయొచ్చు

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజ్



**నారాయణపేట 25( వుదయం ప్రతినిధి)** వ్యర్థాలతో అద్భుతాలు చేయవచ్చని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్ భాగంగా బుధవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జిల్లాస్థాయి వ్యర్థాలతో సంపద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ జిల్లా స్థాయిలో పోటీలలో 8 9 తరగతి విద్యార్థులు పాల్గొని 13 మండలాల నుండి మొత్తము (60 ) విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు వ్యర్థాలతో ఆకర్షణమైన వస్తువులు తయారు చేసి ప్రదర్శించినారు. ఎకో క్లబ్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి పోటీల ప్రధాన ఉద్దేశం. నిత్యం వాడే ప్లాస్టిక్ ధర్మకోల్ గాజు, కొబ్బరి పీచు వాటర్ బాటిల్స్ అగ్గిపుల్లలు క్లాత్ ఆవు పేడ మట్టికర్ర ముక్కలతో ఎన్నో రకాల వస్తువులను తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో వివిధ రకాలైన వస్తువులను అద్భుతంగా తయారు చేసి ప్రదర్శించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇదేవిధంగా విద్యార్థులు వ్యర్థ పదార్థాలను ఉపయోగించి బొమ్మలు తయారుచేసి ఇంట్లో అలంకరణగా ఉపయోగించుకోవచ్చు అన్నారు. దీనివల్ల పర్యావరణాన్ని ఎంతో కాపాడిన వాళ్ళము అవుతామని అన్నారు. నేషనల్ గ్రీన్ క్రాప్ కోఆర్డినేటర్ హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జాపూర్ మండలం కోస్గి పి అఖిల డి మనీషా 1000 రూపాయలు అందజేశారు. గైడ్ టీచరుగా మల్లేష్ చేతుల మీదుగా అందజేశారు. రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోగారం మండలం గుండు మాల్ విద్యార్థులు కీర్తి ప్రియ, బి అక్షిత 800 రూపాయలను గైడ్ టీచరు రేణుక చేతుల మీదుగా అందుకున్నారు. మూడో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థులు గౌతం రితేష్ 500 రూపాయలు గైడ్ టీచరు వెంకటేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రము మెమొంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, జనార్దన్ రెడ్డి, రాములు, హరి గోవింద్, సక్సేన వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొన్నారు. న్యాయ నిర్ణయితలుగా అర్జున్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సేకరించిన భూముల్లో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు

### నిమ్జ్, రెవెన్యూ, సర్వే, టీజీఐఐసీ అధికారులతో సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి , మార్చి 25:వుదయం.** జహీరాబాద్ నిమ్జ్ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను అనుసంధానిస్తూ మౌలిక సదుపాయాల ప్రణాళిక రూపొందించేందుకు సర్వే కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జిల్లాలోని టీజీఐఐసీ భూములు, అలాగే నిమ్జ్ఎ / ఎన్ఐసీడీసీ పరిధిలోని భూముల అభివృద్ధి, సర్వే ప్రక్రియలపై జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నిమ్జ్, టీజీఐఐసీ, సర్వే, రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... పరిశ్రమల ఏర్పాటుకు లేఅవుట్ అభివృద్ధి కోసం త్వరిత గతిన సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లేఅవుట్ ప్రకారం రహదారులు , ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ముందుగా అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అనుగుణంగా సర్వే నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జహీరాబాద్ నిమ్జ్ పరిధిలో భూముల అనుసంధానం, మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించడంలో సర్వే కీలకమని మరోసారి స్పష్టం చేశారు. సర్వే పనులు వేగవంతం చేసేందుకు రెవెన్యూ, సర్వే, పోలీస్ శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కొలతలతో సర్వే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, భూ స్వాధీనం ప్రక్రియలో ఉన్న అంశాలను సమీక్షించారు. అడ్వాన్స్ పొజెషన్, భూముల బదిలీ అంశాలపై ప్రత్యేకంగా చర్చించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. పరిశ్రమల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ మాధురి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.




## జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం

**సిద్దిపేట, మార్చి 25 (వుదయం ప్రతినిధి)** రాబోయే జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కోర్టు భవనంలో బుధవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు.. సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి మార్గదర్శకత్వంలో ఈ సమావేశం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎన్. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమీక్ష జరిగింది. జిల్లాలో బ్యాంక్ రికవరీ కేసులు మరియు ఎన్.ఐ. యాక్ట్ (చెక్ బౌన్స్) కేసులు అధిక సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని సంతోష్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ నెల 28న (మార్చి 28, 2026) జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో గరిష్ఠంగా కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, వారి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక గొప్ప వేదిక అని, దీనిని బ్యాంకులు మరియు కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



## అయిజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

**అలంపూర్ మార్చి 25 (వుదయం ప్రతినిధి)** జోగులాంబగద్వాల్ జిల్లా కేంద్రంలో ఐడివోసి కార్యాలయంలో జరిగిన ఐక్యరాజ్య సమితి మోడల్ ప్రతిదుల సమావేశంలో జిల్లాలోని మొత్తం 23 మంది పీఎం స్కూల్స్ 46విద్యార్థులు పాల్గొనగా అయిజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రవిచంద్ర రాష్ట్రస్థాయి ఐక్యరాజ్యసమితి మోడల్ ప్రజా ప్రతినిధుల సమావేశం కు ఎంపికయ్యారు. మొత్తం జిల్లాలోని 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రవిచంద్ర కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ అందుకున్నాడు. రవిచంద్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, సోషల్ ఉపాధ్యాయుడు పాల్వాయి లక్ష్మీనారాయణ, నర్సింలు భాస్కర్, లక్ష్మన్న, విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ సరఫరాపై వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్: వుదయం ప్రతినిధి** జిల్లాలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరత ఉందంటూ సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని ఆమె సూచించారు. ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. పెట్రోల్ లేదా డీజిల్ కొరత ఉందంటూ ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే, వారిని గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇంధనాన్ని నిల్వ చేయకూడదని కోరారు. ఎవరైనా అక్రమంగా నిల్వలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు



**వికారాబాద్: వుదయం ప్రతినిధి తేదీ:** జిల్లా లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కిందట కార్యాచరణను, సమర్థ వంతంగా, సమన్వయం తో, అమలు చేసి విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి ల తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 2 నుండి వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు .గ్రామ సభ మరియు మండల ,నియోజకవర్గ పరిదిలో సభలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాలికలు సిద్ధం చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయం, సన్న బియ్యం బోనస్, రైతు భరోసా, రైతు భీమా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు ఎంత మంది లబ్ది దారులకు అందజేశారు, ఇంకా ఎంత మందికి ఇవ్వ వలసి ఉంది, "ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై" ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు ఇప్పటి వరకు చేసిన వాటి పూర్తి సమాచారము తో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపి ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.రవికుమార్



**గద్వాల మార్చి 25 (వుదయం ప్రతినిధి)** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. రవికుమార్ అన్నారు. బుధవారం గద్వాల న్యాయస్థానంలోనీ తమ ఛాంబర్ లో అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లక్ష్మి తో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు. గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో ఈనెల 28న శనివారం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం 2025లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నాలుగు లోక్ అదాలత్‌ల ద్వారా మొత్తం 32,854 కేసులు విజయవంతంగా పరిష్కరించబడినట్లు తెలిపారు. అలాగే నగదు సంబంధిత కేసుల్లో రూ. 5 కోట్లకు పైగా మొత్తం పరిష్కారం కుదిరినట్లు వివరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌కు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి.సామ్ కోషి హాజరు కానున్నట్లు తెలిపారు.

రాజీ పద్ధతిలో కాంపౌండ్బుల్ క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే కోర్టు ఫీజులు తిరిగి చెల్లించబడతాయని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఇతర కేసులపై సంబంధించిన ఇరు పక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. వివిధ కారణాలతో గాయపడి లోక్ అదాలత్ కు రాలేని కక్షిదారులు కూడా ఆన్లైన్లో కనిపించి మాట్లాడినా రాజీ కుదురుచడం జరుగుతుందన్నారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు. రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా, సంతోషంగా జీవించాలని వారు కోరారు.

## విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే స్థాయి విద్యను అభ్యసించాలి

- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి.
- నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు.
- కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్
- పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ స్థాయి సెమినార్




**నాగర్ కర్నూల్ మార్చి 25(వుదయం ప్రతినిధి)** జిల్లా లోని బిజినపల్లి మండలం, పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం, డైరీ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "బయోరిమిడియేషన్" అంశంపై ఒకరోజు జాతీయ స్థాయి సెమినార్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సెమినార్ కన్వీనర్ డా. నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ దొడ్ల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, నేటి ప్రపంచంలో విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీపడే విధంగా తమ విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ మాట్లాడుతూ.... నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు అని పేర్కొన్నారు. ఈ తరహా సెమినార్లు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా శాస్త్రీయ చైతన్యం పెరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. వివిధ శాస్త్ర విభాగాల సంయుక్తంగా ఈ సెమినార్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సెమినార్ ప్రారంభ ఉపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు మాట్లాడుతూ... ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాలకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సెమినార్ సావెనీర్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల అధ్యాపకుల నుండి మొత్తం 105 మరియు కళాశాల విద్యార్థుల నుండి 34 సారాంశాలు అందినట్లు నిర్వాహకులు తెలిపారు. సెమినార్‌లో ఆన్‌లైన్ ద్వారా 82 మంది, ఆఫ్‌లైన్ ద్వారా 121 మంది పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందజేసి, ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె గీతాంజలి, పాలెం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. సుష్మ, లైబ్రేరియన్ డా. వి. శ్రీనివాసులు, సాంకేతిక సహాయకులు ఎ. మనోజ్ కుమార్, అధ్యాపకులు డా. రాధాకుమారి, డా. స్వప్న, డా. నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రవళిత, యాదగిరి, ప్రకాష్, రాములు, నరసింహ తదితరులు మరియు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## నిద్రపోయే ముందు పసుపు పాలు తాగితే బాడీలో ఏం జరుగుతుందో తెలుసా?

పసుపు పాలు.. మన ఇంట్లో ఉండే అద్భుతమైన ఔషధం. రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి మనం వెంటనే చేసే పని ఇదే. కానీ, ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని రు తాగే సమయం లేదా పద్ధతి తప్పైతే.. అది శరీరానికి మేలు చేయడం పక్కన పెడితే, కీడు చేసే అవకాశం ఉంది. శతాబ్దాలుగా భారతీయ ఇళ్లలో పసుపు పాలు ఒక సంప్రదాయ ఔషధంగా కొనసాగుతున్నాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో, గాయాలను మాన్పడంలో, రాత్రిపూట మంచి నిద్రను అందించడంలో దీనికి మించిన చిట్కా లేదని నమ్ముతారు. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థంలోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని తప్పుడు పద్ధతిలో లేదా తప్పుడు సమయంలో తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.చాలా మందికి పసుపు పాలు తాగిన వెంటనే పడుకునే అలవాటు ఉంటుంది. కానీ పాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. పాలు తాగిన వెంటనే నిద్రపోతే జీర్ణక్రియ మందగించి ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. పడుకోవడానికి కనీసం 1-2 గంటల ముందే పాలు తాగడం ఉత్తమం.



ఎక్కువ పసుపు వాడితే ఎక్కువ ఆరోగ్యం అనుకోవడం పొరపాటు. పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో అసౌకర్యం, గ్యాస్, కడుపు నొప్పి, కొన్ని సందర్భాల్లో విరేచనాలు కూడా సంభవించవచ్చు. రోజుకు చిటికెడు లేదా అర స్పూన్ కంటే ఎక్కువ పసుపు వాడకూడదు. కొంతమంది ఖాళీ కడుపుతో పసుపు పాలు తాగుతుంటారు. సున్నితమైన కడుపు ఉన్నవారికి ఇది సరిపడదు. దీనివల్ల కడుపులో చికాకు, ఎసిడిటీ లేదా అసౌకర్యం కలగవచ్చు. పసుపు పాలలోని పూర్తి ప్రయోజనాలు శరీరానికి అందాలంటే ఒక చిన్న చిట్కా పాటించాలి. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో కొద్దిగా నల్ల మిరియాల పొడి కలపండి. మిరియాలు కలపడం వల్ల పసుపులోని కర్కుమిన్‌ను శరీరం త్వరగా గ్రహిస్తుంది.

## సౌందర్య పోషణ కోసం.. ఈ నూనె!

సౌందర్య పోషణలో పసుపుది కీలక పాత్ర. అయితే పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలి? తెలుసుకుందాం రండి.. కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్‌లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్‌ని ఒక్క చుక్క వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందట. పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయంటున్నారు నిపుణులు.



ఈ ఎసెన్షియల్ ఆయిల్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయట. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో సన్నని గీతలు, ముడతలు ఉన్నచోట మృదువుగా రుద్దుకోవాలి. ఈ చిట్కాను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. అయితే ఈ నూనెను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ నూనెను నేరుగా చర్మం లేదా కురులపై రాసుకోకూడదు. కొబ్బరి, బాదం, జొజోబా.. వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలి. అలాగే దీన్ని వీలైనంత తక్కువ మోతాదులోనే ఉపయోగించాలి. ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుంది. కాబట్టి ఎండలోకి వెళ్లే వారు సన్‌స్క్రీన్ రాసుకోవడం మంచిది. అలాగే ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపడకపోవచ్చంటున్నారు నిపుణులు.

## మోకాళ్ల నొప్పులకు చెక్ పెట్టాలా?

వెనక్కి నడవడం అనేది వినడానికి వింతగా అనిపించినా, ఇది శరీరానికి, మెదడుకి ఒక సరికొత్త సవాలును విసురుతుంది. మనం రోజూ చేసే పనుల కంటే భిన్నంగా చేయడం లేదా కనీసం ప్రయత్నించడం వల్ల మెదడు మరియు నాడీ వ్యవస్థ వేగంగా స్పందిస్తాయి. ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మనం చేసే పనులు మన రోజంతా ఎలా గడవబోతుందో నిర్ణయిస్తాయి. సాధారణంగా అందరూ ముందుకు నడవడానికి అలవాటు పడతారు. కానీ, కేవలం 30 సెకన్ల పాటు వెనక్కి నడిస్తే మెదడు, శరీరంపై అద్భుతమైన సానుకూల ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనిని 'రెట్రో వాకింగ్' అని కూడా పిలుస్తారు. బ్యాలెన్స్, స్టెబిలిటీ : వెనక్కి నడవడానికి ఎక్కువ ఏకాగ్రత, నియంత్రణ అవసరం. ఇది శరీరాన్ని సమతుల్యం చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా వృద్ధులలో పడిపోయే ప్రమాదాలను తగ్గిస్తుంది.కొత్త కండరాల ఉత్తేజం : ముందుకు నడిచేటప్పుడు పెద్దగా పని చేయని కండరాలు వెనక్కి నడిచేటప్పుడు యాక్టివ్ అవుతాయి. దీనివల్ల లోయర్ బాడీ స్ట్రెంగ్త్ పెరుగుతుంది.మోకాళ్ల నొప్పుల నివారణ : ఫిజియోథెరపీలో దీనిని ఒక చికిత్సగా వాడతారు. ఇది మోకాళ్లపై ఒత్తిడిని తగ్గించి, కీళ్ల కదలికను మెరుగుపరుస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. మానసిక శక్తి.. వెనక్కి నడవడం అనేది ఒక రొటీన్ ప్రక్రియ కాదు. కాబట్టి మెదడు ఈ కొత్త కదలికలను అర్థం చేసుకోవడానికి ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. ఇది మెదడుకు ఒక చిన్న వర్కవుట్ లాంటిది. దీనివల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఫోకస్ మెరుగవుతుంది, ఏదైనా విషయాన్ని వేగంగా గ్రహించే శక్తి పెరుగుతుంది. వెనక్కి నడవడం అనేది ముందుకు నడవడం కంటే కొంచెం కష్టమైన పని. కాబట్టి తక్కువ సమయంలోనే ఎక్కువ క్యాలరీలు బర్న్ అవుతాయి. ఇది హృదయ స్పందన రేటును పెంచి, బరువు తగ్గాలనుకునే వారికి సహాయపడుతుంది. అలాగే, రోజంతా వంగి కూర్చునే వారికి, ఈ నడక వల్ల శరీరం నిటారుగా మారి సరైన 'పోశ్చర్' వస్తుంది.



## పిల్లల జుట్టు నెరిసిపోతోందా?



వయసు పైబడే కొద్దీ తెల్లవెంట్రుకలు రావడం సహజమే! కానీ ప్రస్తుతం చిన్న పిల్లలకి కూడా జుట్టు నెరిసిపోవడం చూస్తున్నాం. పోషకాహార లోపం, వాతావరణ కాలుష్యంతో పాటు ఇందుకు పలు కారణాలున్నాయంటున్నారు నిపుణులు. దీనివల్ల చిన్నతనంలోనే పిల్లల వయసు ఎక్కువగా కనిపించి క్రమంగా వారిలో ఆత్మన్యూనతా భావానికి దారితీసే ప్రమాదం ఉందంటున్నారు. మరి, ఈ సమస్య నుంచి పిల్లల్ని బయటపడేసే మార్గాలేంటో తెలుసుకుందాం రండి.. పిల్లల్లో జుట్టు తెల్లబడడానికి కొన్ని సమస్యలు కారణం కావచ్చంటున్నారు నిపుణులు. కొన్ని సమస్యలు వంశపారంపర్యంగా రావడం మనం గమనిస్తూనే ఉంటాం. వాటిలో జుట్టు తెల్లబడడం కూడా ఒకటి. పిల్లల తల్లిదండ్రులకో, వారి తాతముత్తాతలకో ఈ సమస్య ఉంటే వారికి కూడా చిన్నతనంలోనే వచ్చే అవకాశాలుంటాయంటున్నారు నిపుణులు. విటమిన్ బి12 లోపం, రక్తహీనత, థైరాయిడ్, ఒత్తిడి.. వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల్లోనూ తెల్ల వెంట్రుకలు వచ్చే అవకాశం ఉంటుందట. పిల్లల్లో తెల్లజుట్టు నివారణకు కొన్ని సహజసిద్ధమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదం నూనె, ఉసిరి నూనె.. ఈ రెండింటినీ సమపాళ్లలో తీసుకొని రాత్రి పడుకొనే ముందు జుట్టు కుదుళ్లలో బాగా మర్దన చేయాలి. అలాగే రాత్రంతా ఉండనిచ్చి ఉదయాన్నే శుభ్రంగా తలస్నానం చేయించాలి. జుట్టుకు పెట్టుకొనే నూనెలో కరివేపాకు వేసి కొద్దిసేపు మరిగించాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. ఇలా తయారైన నూనెను జుట్టుకు తరచూ పెడుతుండాలి. ఐరన్, విటమిన్ బి, కాపర్, సోడియం, ఫోలికామ్లం.. వంటి పోషకాలు అధికం గా ఉండే ఆహారంతో పాటు యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయల్ని పిల్లలకు ఎక్కువగా అందిం చాలి. అలాగే పిల్లలకు పదే పదే తలస్నానం చేయించడం, గాఢత ఎక్కువగా ఉండే షాంపూలు వాడడం.. వంటివి ఎంత తగ్గిస్తే అంత మంచిది.

## వేసవి కాలంలో శరీరానికి చలువనిచ్చే పానీయాల్లో సోల్‌కడి ఒకటి. ముఖ్యంగా మహారాష్ట్ర, కొంకణ్ తీర ప్రాంతాల్లో ప్రాచుర్యం పొందిన ఈ పానీయం రుచికరమైనదే కాదు...


## సత్తువనిచ్చే సోల్‌కడీ!

అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. కొబ్బరి పాలు-కోకమ్ పండ్లతో చేసే దీని గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందామా! ఎండల వల్ల శరీరం త్వరగా వేడెక్కుతుంది. సోల్‌కడిలో ఉండే కోకమ్‌కు సహజంగానే చలువ చేసే గుణం ఉంటుంది. ఇది తాగితే తక్షణ ఉపశమనం కలుగుతుంది. ఈ కాలంలో జీర్ణవ్యవస్థ పనితీరు నెమ్మదిస్తుంది. ముఖ్యంగా ఇందులో కలిపే అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర... జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. భోజనం చేశాక సోల్‌కడి తాగితే గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు దూరమవుతాయి. వేసవిలో శరీరం నుంచి చెమట రూపంలో ఖనిజలవణాలు బయటకు వెళ్లిపోతాయి. కొబ్బరి పాలలో ఉండే పొటాషియం, ఇతర ఎలక్ట్రోలైట్లు శరీరానికి తిరిగి శక్తినిస్తాయి. ఇవి డీహైడ్రేషన్ బారిన పడకుండా మిమ్మల్ని రక్షిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అంతేకాదు, కోకమ్ ఆకలిని నియంత్రిస్తుంది. ముఖ్యంగా దీనిలోని హైడ్రాక్సి సిట్రిక్ యాసిడ్ కొవ్వును కరిగించి బరువుని తగ్గిస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్, యాంటీ సెప్టిక్, యాంటీఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీంతో వ్యాధినిరోధకశక్తి బలపడుతుంది. కోకమ్, తాజా కొబ్బరి తురుము, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు, కొత్తిమీర వంటివి ఉపయోగించి దీన్ని తయారుచేస్తారు. అరగంటైనా కోకమ్ రేకలను నానబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. ఆపై కొబ్బరి పాలు మిగిలిన పదార్థాలు మిక్స్ చేసుకుని అందులో కోకమ్ నానబెట్టిన నీళ్లను వడకట్టి కలిపితే సరి. తెల్లటి పాలు కాస్తా అందమైన గులాబీ రంగులోకి మారతాయి. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచి గంట తర్వాత తాగితే రుచికి రుచి. ఆరోగ్యానికి ఆరోగ్యం.



## పంటి నొప్పికి చిట్కాలు..

దంత ఆరోగ్యం అనేది మన మొత్తం శరీర ఆరోగ్యానికి పునాది వంటిది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది దంత సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే.. ఖరీదైన చికిత్సలు కాకుండా, రోజువారీ అలవాట్లలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఓ మనిషి పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే అతని శరీరంలో ఉన్న అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి. వాటిలో ఏది ఒక్కటి సరిగ్గా పనిచేయకపోయినా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. మన తినే ఆహా రాన్ని మెత్తగా చేసి కడుపులోకి పంపడంలో మన దంతాలు ఎంతో కీలకంగా పనిచేస్తాయి. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ దంత సమస్యలతో బాధపడుతున్నారు. ప్రపంచంలో అత్యధికంగా ప్రజలను వేధి స్తున్న ఆరోగ్య సమస్యల్లో ఈ సమస్యలు మొదటి స్థానం ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.7 బిలియన్ల మంది దంత సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చాలామంది పంటి నొప్పి లేదా చిగుళ్ల వాపు వచ్చినప్పుడే డాక్టర్ దగ్గరకు వెళ్తుంటారు. కానీ, దంత సమస్యలు రాకముందే నివారించడం లేదా ప్రారంభ దశలోనే గుర్తించి వాటికి చికిత్స తీసుకోవడం ఉత్తమని వైద్యులు సూచిస్తున్నారు. అయితే దంతా లు ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నాలుగు సూత్రాలు పాటిస్తే సరిపోతుంది అని నిపుణులు అంటున్నారు. దంతా లను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఖరీదైన చికిత్సల కంటే, రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ఆహారపు అలవాట్లు: చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, స్నాక్స్‌ను తగ్గించాలి. ఇవి పళ్లపై బ్యాక్టీరియా పెరగడానికి కారణమవుతాయి. దురలవాట్లకు దూరం: పొగాకు మరియు మద్యం సేవించడం వల్ల దంతాలు, చిగుళ్లే కాకుండా, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు



వచ్చే అవకాశంఉంది. వీటిని పూర్తిగా వదిలేయడమే మేలు. పౌష్టికాహారం: పండ్లు మరియు తాజా కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాలకు అవసరమైన పోషకాలు అందుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటేనే.. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయకండి. చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద అనారోగ్య సమస్యలను అరికట్టవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు.

## కొర్రలతో ఇలా చేస్తే డయాబెటిస్ ఖతమే

కొర్రలు (ఫాక్స్‌ల్ మిల్లెట్) ఐదు సిరిధాన్యాలలో పోషకాహార సమతుల్యతలో ముందుంటుంది. లేత పసుపు రంగులో ఉండే ఈ మిల్లెట్‌లో 8% ఫైబర్ ఉంటుంది. నరాల సంబంధిత సమస్యలైన ఫిట్స్, సయాటికా, పార్కిన్సన్స్, అల్జైమర్స్, చిన్న పిల్లల్లో బెడ్ వెట్టింగ్, కీళ్ల సంబంధిత సమస్యలైన ఆస్టియోఆర్థరైటిస్ వంటివాటికి కొర్రలు ఎక్కువ ప్రమాణంలో వాడటం మంచిదని డైటీషియన్లు చెబుతున్నారు.. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది.. షుగర్, అధిక బరువు సహా.. ఎన్నో సమస్యలు వెంటాడుతున్న ఇలాంటి పరిస్థితుల్లో శరీరానికి మేలు చేసే చిరుధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. అలాంటి చిరుధాన్యాలలో కొర్రలు ఒకటి.. ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు పుష్కలంగా ఉండే కొర్రలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి మధుమేహం నియంత్రణకు, బరువు తగ్గడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.. అంతేకాకుండా నరాలకు బలాన్ని ఇచ్చి, రక్తహీనతను తగ్గిస్తాయి. డైటీషియన్ల ప్రకారం.. కొర్రలు, ఆంగ్లంలో ఫాక్స్‌ల్ మిల్లెట్ లేదా ఇటాలియన్ మిల్లెట్ అని పిలిచే.. ఈ అద్భుతమైన సిరిధాన్యం.. దాని విశేషమైన పోషక విలువలతో ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. లేత పసుపు రంగులో ఉండే ఈ మిల్లెట్‌ను గుర్తించడం సులభం. దీనిలో దాదాపు 8% ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరుకు తోడ్పడటమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఐదు సిరిధాన్యాలలో కొర్రలు అత్యంత సమతుల్యమైన పోషకాలను అందిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. కొర్రలు ముఖ్యంగా రెండు ప్రధాన రకాల ఆరోగ్య సమస్యలకు మంచి పరిష్కారంగా సూచిస్తారు.. నరాల సంబంధిత, కీళ్ల సంబంధిత రోగాలు. నరాల వ్యవస్థ పనితీరు మెరుగుపరచడంలో కొర్రలు సహాయపడతాయి. ఫిట్స్ (ఎపిలెప్సీ), సయాటికా, వణుకు (ట్రెమర్స్), నడకలో సమస్యలు వంటి వాటికి కొర్రలు ఆహారంలో భాగం చేయడం మంచిదని సూచించబడింది. పార్కిన్సన్స్, అల్జైమర్స్ వంటి దీర్ఘకాలిక నరాల క్షీణత సంబంధిత వ్యాధులకు కూడా కొర్రలు ప్రయోజనకరంగా ఉంటాయి. సయాటికా గురించి మరింత వివరించాలంటే, వెన్నెముకలోని రెండు వెర్టిబ్రల్ ఎముకల మధ్య డిస్క్ స్పేస్ సన్నగా మారినప్పుడు నరాలు ఒత్తిడికి గురై నొప్పి కలుగుతుంది. దీనినే సయాటికా అంటారు. చిన్నపిల్లలలో తరచుగా కనిపించే బెడ్ వెట్టింగ్ సమస్యకు, అలాగే జ్వరం తీవ్రంగా ఉన్నప్పుడు వచ్చే ఫిట్స్‌కు కూడా కొర్రలను అధిక ప్రమాణంలో వాడాలని సూచిస్తారు. కీళ్ల ఆరోగ్యానికి కూడా కొర్రలు ఎంతో మేలు చేస్తాయి. ఆస్టియోఆర్థరైటిస్, ఇతర అన్ని రకాల ఆర్థరైటిస్ సమస్యలు, కీళ్ల నొప్పి, వాపు వంటి వాటికి కొర్రలు సమర్థవంతమైన ఆహారంగా పరిగణిస్తారు. కొర్రలలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడవచ్చు. అయితే, కేవలం కొర్రలను మాత్రమే కాకుండా, అన్ని సిరిధాన్యాలను సమతుల్య పద్ధతిలో ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం. ఒకే రకమైన మిల్లెట్‌ను మాత్రమే వాడటం అంత మంచిది కాదని, వారంలో వివిధ రకాల సిరి ధాన్యాలను ప్లాన్ చేసుకోవడం వల్ల అన్ని పోషకాలు లభిస్తాయని నిపుణులు సూచిస్తారు. తద్వారా, ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా సరైన ఆహార ప్రణాళికను రే రూపొందించుకోవచ్చు. కొర్రలు ఒక అద్భుతమైన ఆహారంగా పరిగణించబడి, నరాలు, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని డైటీషియన్లు చెబుతున్నారు.



## అజీర్తికి చెక్ పెట్టే అద్భుతమైన ఆకులు!

మన చుట్టూ ప్రకృతి ప్రసాదించిన అనేక మొక్కలు ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా మనకు ఈజీగా లభించే కొన్ని రకాల ఆకులు చర్మ సమస్యలకు, జీర్ణక్రియకు అద్భుతమైన పరిష్కారంగా పనిచేస్తాయి. రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే, ఇంట్లోనే లభించే ఈ సహజసిద్ధమైన ఆకులను ఉపయోగించడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఆరోగ్యాన్ని, అందాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రస్తుత కాలంలో కాలుష్యం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల చర్మ సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు సర్వసాధారణం అయ్యాయి. వీటికి ఖరీదైన మందులు వాడటమే కాకుండా, మన వంటింట్లో లేదా పెరట్లో దొరికే కొన్ని పచ్చని ఆకులతో శాశ్వత పరిష్కారం పొందవచ్చు. వేపను 'సర్వరోగ నివారిణి' అని పిలుస్తారు. ఇందులో యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. వేప ఆకులను పేస్ట్‌లా చేసి మొటిమలపై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయి. చర్మంపై వచ్చే వేడి గడ్డలు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. తులసి కేవలం పవిత్రమైన మొక్క మాత్రమే కాదు, గొప్ప ఔషధం కూడా. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. తులసి రసాన్ని ముఖానికి రాయడం వల్ల చర్మంపై ఉండే బ్యాక్టీరియా



నశిస్తుంది.

మొటిమల మచ్చలు కూడా తగ్గుతాయి. పుదీనా చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా టీ తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. ఇది చర్మంలోని అదనపు నూనెను తొలగించి మొటిమలు రాకుండా చూస్తుంది. కరివేపాకును కేవలం పోపు కోసమే కాకుండా ఆరోగ్య కోసమూ వాడాలి. ఉదయాన్నే పరగడుపున కరివేపాకులను నమలడం వల్ల జీర్ణక్రియ వేగవంతమై బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షిస్తాయి. కొత్తిరలో విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా రక్తం శుద్ధి జరిగి చర్మం కాంతివంతంగా మారుతుంది. ఈ ఆకులను రెగ్యులర్‌గా ఆహారంలో భాగం చేసుకోవడం లేదా ప్యాక్స్‌గా వాడటం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అయితే, ఏదైనా కొత్త చిట్కా పాటించే ముందు చర్మంపై ప్యాచ్ టెస్ట్ చేయడం లేదా నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.


## జలుబు ఉన్నప్పుడు మజ్జిగ తాగితే..

సాధారణంగా ఇంట్లో ఎవరికైనా జలుబు లేదా దగ్గు వచ్చిందంటే, వెంటనే డైనింగ్ టేబుల్ నుండి పెరుగు, మజ్జిగ మాయమైపోతాయి. ఇవి తీసుకుంటే జలుబు ఇంకా ఎక్కువవుతుందని చాలా మంది నమ్ముతుంటారు. అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉందో శాస్త్రీయ కోణంలో విశ్లేషిస్తే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. మజ్జిగలోని వే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషణను అందిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. పులియబెట్టిన పాల ఉత్పత్తులు శ్వాసకోశ



సంబంధిత ఇబ్బందులను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. వైద్యపరంగా చూస్తే.. జలుబు, దగ్గులు ప్రధానంగా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తాయి. ఆహారం నేరుగా ఈ వ్యాధులను తీవ్రతరం చేస్తుందనడానికి ఎటువంటి బలమైన శాస్త్రీయ ఆధారాలు లేవు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరణ ప్రకారం.. మజ్జిగను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు, పైగా అది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మజ్జిగ తాగాలనుకునే వారు కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. నేరుగా ఫ్రిజ్ నుండి తీసిన చల్లని మజ్జిగ తాగడం వల్ల గొంతు చికాకుకు గురై దగ్గు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మజ్జిగనే వాడాలి. మజ్జిగలో అల్లం, మిరియాలు, జీలకర్ర వంటివి కలపడం వల్ల అది జీర్ణక్రియకు తోడ్పడటమే కాకుండా, శరీరానికి హాయినిస్తుంది. అయితే రాత్రి సమయాల్లో కంటే, మధ్యాహ్న భోజన సమయంలో మజ్జిగ తీసుకోవడం ఉత్తమం. అయితే అందరి శరీర తత్వాలు ఒకేలా ఉండవు. కు తీవ్రమైన గొంతు నొప్పి, టాన్సిల్స్ వాపు లేదా జలుబు తీవ్రంగా ఉన్నప్పుడు కొన్ని రోజుల పాటు మజ్జిగకు దూరంగా ఉండటమే మంచిది. అలాగే, మజ్జిగ తాగిన వెంటనే లక్షణాలు పెరుగుతున్నట్లు అనిపిస్తే వ్యక్తిగత సున్నితత్వాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి. జలుబు లేదా దగ్గు ఎక్కువ కాలం తగ్గకుండా వేధిస్తుంటే, అది ఇతర ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. అటువంటప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం అవసరం.

## చమురు 150 డాలర్లకు చేరితే.. మాంద్యంలోకి ప్రపంచం..!



చమురు ధరలు 150 డాలర్లకు చేరితే ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెళ్తుందని అమెరికా అసెట్ మేనేజ్‌మెంట్ దిగ్గజం బ్లాక్‌రాక్ సీఈవో లారీ ఫింక్ హెచ్చరించారు. ఇరాన్ ముప్పు కొనసాగి.. చమురు ధరలు పెరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు అంతర్జాతీయ డియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. పశ్చిమాసియాలో ప్రస్తుత ఘర్షణలు చివరకు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయనే దానిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటే అవుతుందని ఫింక్ అన్నారు. "ఘర్షణలు ముగిసి, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇరాన్‌ను ప్రపంచం ఆమోదిస్తే.. చమురు ధరలు యుద్ధం ముందు నాటికంటే దిగువకు పడిపోతాయి. అలాకాకుండా వార్ కొనసాగి, ఆ ధరలు 100డాలర్లకు పైగా.. 150డాలర్లకు చేరువగా సుదీర్ఘకాలంఉంటే ప్రపంచ ఆర్థికవ్యవస్థపై పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి.




## ఫిలిప్స్ వన్ చెఫ్ విడుదల

భారతీయ గృహాలకు పాకశాస్త్ర అవకాశాల ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ, రోజువారీ వంటను సులభతరం చేయడానికి రూపొందించిన వినూ




త్నమైన ఆల్-ఇన్-వన్ స్మార్ట్ కుకింగ్ ఉపకరణం అయిన ఫిలిప్స్ వన్ చెఫ్ ను విడుదల చేస్తున్నట్టు ఫిలిప్స్ హోమ్ అప్లయన్సెస్ వెల్లడించింది. ముంబైలో, రణ్ వీర్ బ్రార్ పర్యవేక్షణలో జరిగిన ఒక అనుభవపూర్వకమైన చెఫ్స్ టేస్టింగ్ టేబుల్ కార్యక్రమంలో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులను లైవ్ టేస్టింగ్స్, ఇంటరాక్టివ్ ఫుడ్ స్టేషన్ల ద్వారా భారతదేశంలోని విభిన్న వంట రుచులను అన్వేషించడానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుల్బహర్ తౌరానీ మాట్లాడు తూ వెర్నుని వద్ద భారతీయ కుటుంబాలు వాస్తవానికి ఎలా వంట చేస్తాయో అర్థం చేసుకోవడం, వారి రోజువారీ వంటలలో సహజంగా ఇమిడిపోయే ఉపకరణాలను రూపొందించడంపైనే తమ లక్ష్యం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. భారతీయ వంటకాలు చాలా వైవిధ్యమైనవి, తరచుగా ఎక్కువ సమయం తీసుకుంటాయన్నారు. అందుకే రుచిలో రాజీపడకుండా వంట ప్రక్రియలను సులభతరం చేసే పరిష్కారాలు రోజురోజుకూ ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయన్నారు. భారతీయ వంట కాలు ఎంతో వైవిధ్యభరితంగా, విభిన్నంగా ఉంటాయన్నారు. రుచి పరంగా ఎలాంటి రాజీపడకుండా వాటిని మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో సాంకేతికత కీలక పాత్ర పోషించగలదన్నారు.

## ఎసి ధరలకు పశ్చిమాసియా సెగ..!




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధాల వల్ల ఎసి ధరలు పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. సరఫరా తగ్గడం, ముడి సరుకుల ధరలు పెరగడంతో వచ్చే కొద్ది రోజుల్లోనే వినియోగదారులపై భారం పడొచ్చని భావిస్తున్నారు. ప్రముఖ ఎసి ఉత్పత్తుల కంపెనీ బ్లూ స్టార్ నివాస, వాణిజ్య కూలింగ్ విభాగాలలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైదరాబాద్‌లో బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ గిరీష్ హింగోరని, ఆ గ్రూప్ ప్రెసిడెంట్ మోహిత్ సుద్ ఆ కంపెనీ ప్రీమియం శ్రేణీ ఐకోనియా ఉత్పత్తులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు డియాతో మాట్లాడుతూ.. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఇప్పుడు 125 రకాల రూమ్ ఎయిర్ కండిషనర్ మోడళ్లు ఉన్నాయన్నారు. ఇందులో వినియోగదారుల అవసరాలకు, వివిధ రకాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ఫ్లాగ్‌షిప్ ప్రీమియం శ్రేణి ఐకోనియా కూడా ఉందన్నారు. ప్రస్తుతం 1.4 కోట్ల యూనిట్లుగా ఉన్న ఎసి మార్కెట్.. 2030 నాటికి 3 కోట్ల యూనిట్లకు విస్తరిస్తుందని అంచనా వేశారు. ఎసి పరిశ్రమ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ధరలు 7 నుంచి 8 శాతం వరకు పెరగనున్నట్లు గిరీష్, మోహిత్ సుద్ తెలిపారు. ప్రధానంగా రాగి అల్యూమినియం, స్టీల్ వంటి ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం దాదాపు 8.5 శాతం అధికమైందన్నారు.. దీనికి తోడు కొత్త ఇంధన సామర్థ్య నిబంధనల ప్రకారం తయారీలో మార్పులు చేయాల్సి రావడంతో మరో 4 శాతం అదనపు భారం పడిందన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ప్లాస్టిక్ విడిభాగాలకు అవసరమైన ఆయిల్, ఎల్ఎన్‌జి లభ్యత తగ్గడం కూడా ఈ సంక్షోభానికి ప్రధాన కారణమన్నారు. ఈ భారాన్ని అప్పుడే వినియోగదారులపై మోపే అవకాశాలు లేవన్నారు.

## భారీ లాభాలతో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లు




రెండు రోజుల క్రితం వరకు భారీ నష్టాల్లో కొనసాగిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ కూడా భారీ లాభాలతో (ప్రభీణవ జూతీనీ*తిబిబ) దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నివారణకు శాంతి చర్చలు జరుగుతున్నాయనే సానుకూల వార్తలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. దీని ప్రభావంతో సెన్సెక్స్ ఏకంగా 1122 పాయింట్లు లాభపడి 75,190 మార్కును తాకగా, నిఫ్టీ 316 పాయింట్ల వృద్ధితో 23,272 వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎనర్జీ రంగాల షేర్లలో కొనుగోళ్ల జోరు కనిపిస్తుంది. సెన్సెక్స్ టాప్-30 ఇండెక్స్‌లో ట్రెంట్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ సంస్థల షేర్లు 2 శాతానికి పైగా లాభపడి మార్కెట్ ర్యాలీకి నాయకత్వం వహిస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్ల నుంచి అందుతున్న సానుకూల సంకేతాలకు తోడు, దేశీయంగా ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతు తోడవడంతో మార్కెట్లు సరికొత్త ఉత్సాహంతో కనిపిస్తున్నాయి. ఒకవేళ ఇదే సానుకూల ధోరణి కొనసాగితే, రానున్న సెషన్లలో సూచీలు మరిన్ని గరిష్టాలను తాకే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## దేశ జీడీపీ డౌన్!..
### ఈసారి 5.9 శాతానికే పరిమితం

ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండ




బోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకుమద్దతిస్తున్నారని పొరుగుదేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హ్ర్మూజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరి ణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశ వ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రాబోయే ద్రవ్య సక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు.


## షాకిచ్చిన బంగారం, వెండి ధరలు

గత వారం రోజులుగా బంగారం ధరలు వరుసగా పతనమవుతూ, కొనుగోలుదారులలో ఆశలు రేకెత్తించాయి. 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు పడిపోతుందని అందరూ ఎదురుచూస్తున్న తరుణంలో, బుధవారం ఉదయం ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.3760 పెరిగి రూ.1,46,670కి చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.3450 పెరిగి రూ.1,34,450కి ఎగబాకింది. నేడు బంగారం కొనుగోలు చేసేవారికి ఇది అదనపు భారమనే చెప్పాలి. వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. కిలో వెండిపై రూ.10,000 పెరగ్గా.. నేటి



ధర రూ.2,60,000 గా ఉంది. ప్రపంచ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఆకస్మికంగా పెరగడం, డాలర్ బలహీనపడటమే దీనికి ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికాలో ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లపై వస్తున్న తాజా వార్తలు పెట్టుబడిదారులను బంగారం వైపు మళ్లించాయి. దీనికి తోడు దేశీయంగా వివాహాల సీజన్ కారణంగా డిమాండ్ పెరగడం, రూపాయి మారకం విలువలో మార్పులు కూడా ఈ పెరుగుదలకు కారణాలుగా కనిపిస్తున్నాయని నిపుణులు చెప్తున్నారు. బంగారం, వెండి ధరల పెరుగుదల తాత్కాలికమేనా లేక రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతుందా అనేది వేచి చూడాలి.

## ఇరాన్ నుంచి 5 మిలియన్ బ్యారెళ్ల చమురు కొన్న రిలయన్స్



ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనరీ కాంప్లెక్స్‌ను నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇరాన్ నుండి సుమారు 50 లక్షల బ్యారెళ్ల ముడి చమురును కొనుగోలు చేసింది.2019లో అమెరికా ఆంక్షల కారణంగా ఇరాన్ నుండి చమురు దిగుమతులను భారత్ నిలిపివేసింది. అయితే ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు కొరత ఏర్పడింది. ఈ సంక్షోభాన్ని నివారించడానికి, అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ధరలను అదుపు చేయడానికి అమెరికా ప్రభుత్వం ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను 30 రోజులపాటు తాత్కాలికంగా సడలించింది. ఈఅవకాశాన్ని అందిపుచ్చుకున్న రిలయన్స్, నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీతో ఈ భారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ఆర్థికంగానూ, సాంకేతికంగానూ రిలయన్స్‌కు ఎంతో లాభదాయకం. ఇరాన్ ముడి చమురు నాణ్యత జామ్‌నగర్ రిఫైనరీలోని అత్యాధునిక యంత్రాలకు అత్యంత అనుకూలంగా ఉంటుంది. దీనివల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 నుండి 120 డాలర్ల మధ్య ఉండగా, రిలయన్స్ సుమారు 7 డాలర్ల ప్రీమియంతో ఈ డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై భారత్ ఏ విధంగా ఆధారపడిందో, ఇప్పుడు ఇరాన్ చమురు దిగుమతుల పునఃప్రారంభం ద్వారా భారత్ తన ఇంధన వనరులను వివిధ దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇది కేవలం రిలయన్స్‌కే కాకుండా, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల స్థిరీకరణకు కూడా పరోక్షంగా దోహదపడే అవకాశం ఉంది.




## సౌతాఫ్రికా టూరుకు హర్మన్‌ప్రీత్ సేన ఎంపిక



వచ్చే నెలలో సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లే భారత మహిళల క్రికెట్ జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. టీ20 సిరీస్‌కు 15 మందితో కూడిన జట్టును ఎంపిక చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆల్‌రౌండర్ అనుష్క శర్మ తొలిసారిగా జాతీయ జట్టుకు ఎంపికైంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో ఆకట్టుకోవడంతో ఆమె పిలుపు అందుకుంది. అలాగే, ఫాస్ట్ బౌలర్ కాశ్వీ గౌతమ్ కూడా తొలిసారిగా టీ20 జట్టుకు సెలెక్ట్ అయ్యింది. ఆమె వన్డే, టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్న వికెట్ కీపర్ ఉమా ఛెత్రి తిరిగి పొట్టి జట్టులో చోటు సంపాదించింది. అయితే, వైష్ణవి శర్మ, స్నేహ్ రాణా, కమలిని, అమన్‌జోత్ కౌర్ ఈ టూరుకు ఎంపిక కాలేదు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఏప్రిల్ 17న తొలి టీ20 జరగనుంది.19,22, 25, 27 తేదీల్లో మిగతా మ్యాచ్‌లు జరుగుతాయి. జూన్‌లో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఈ సిరీస్ భారత్‌కు సన్నాహకంగా ఉపయోగపడనుంది.

## రూ.15 వేల కోట్లకు రాజస్థాన్ రాయల్స్.. ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద డీల్!

ఐపీఎల్ ఫ్రాంచైజీ 'రాజస్థాన్ రాయల్స్' రికార్డు ధరకు అమ్ముడుపోయింది. అమెరికాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కల్ సోమానీ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు




1.63 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ. 15,300 కోట్లు) ఈ జట్టును కొనుగోలు చేసినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కల్ సోమానీ కన్సార్టియానికి వాల్‌మార్ట్ కుటుంబానికి చెందిన 'రాబ్ వాల్టన్', అలాగే 'హాంప్' కుటుంబం ఆర్థిక దన్నుగా నిలిచాయి. ఈ డబ్బు మొత్తాన్ని వారు ఒకేసారి చెల్లించనున్నట్లు తెలిసింది. రాబోయే ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన తర్వాత ఈ కొనుగోలు ఒప్పందం అధికారికంగా అమల్లోకి రానున్నట్లు సమాచారం. ఇప్పటివరకు మనోజ్ బదాలేకు చెందిన 'ఎమర్జింగ్ డియా వెంచర్స్' చేతిలో రాయల్స్ మెజారిటీ (65 శాతం) వాటా ఉంది. తాజా విక్రయంతో అది చేతులు మారనుంది. ఇక, ఐపీఎల్ చరిత్రలో ఇదే అతిపెద్ద డీల్ అని నిపుణులు చెబుతున్నారు. గత ఏడాది గుజరాత్ టాన్స్‌లో 67 శాతం వాటాను టొరెంట్ గ్రూప్ రూ. 5,025 కోట్లకు కొనుగోలు చేయగా, దాన్ని దాటేస్తూ రాయల్స్ ఏకంగా రూ.15 వేల కోట్లకు పైగా పలకడం గమనార్హం. ఆదిత్య బిర్లా గ్రూప్ (డేవిడ్ బ్లిట్జర్‌తో కలిసి), ఆర్సెలర్ మిట్టల్ వంటి బడా సంస్థలు ఈ ఫ్రాంచైజీ కోసం పోటీ పడినప్పటికీ అంతిమంగా సోమానీ కన్సార్టియం దక్కించుకుందని తెలిసింది.

## కెప్టెన్లపైనే ఢిల్లీ, పంజాబ్ ఆశలు
### విదేశీ ఆటగాళ్ల రాకపై తొలగని ఉత్కంఠ



మరో మూడ్రోజుల్లో ఐపిఎల్ సీజన్-19 ప్రారంభం కానుండగా.. ఐపిఎల్‌లో ఆడే విదేశీ ప్లేయర్లకు ఆయా దేశాల క్రికెట్‌బోర్డులు 'నో అబ్జక్షన్ సర్టిఫికెట్'(ఎన్‌ఒసి)లు ఇంకా మంజూరు చేయలేదు. ఇందుకు ప్రధాన కారణం యుద్ధం కారణంగా భారత్‌కు విమాన సర్వీసులు సజావుగా లేకపోవడమే. క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) ఇప్పటివరకు ఏ ఒక్క ఆటగానికీ ఎన్‌ఒసి మంజూరు చేయలేదు. తాజాగా ఇంగ్లండ్ ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ బెన్ డకెట్ ఈ సీజన్ ఐపిఎల్ నుంచి వైదొలుగుతున్నట్లు మంగళవారం ప్రకటించాడు. ఐపిఎల్ నుంచి వైదొలిగి కౌంటీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనాలని నిర్ణయించుకోవడమే ఇందుకు ప్రధానం. దీంతో అతనిపై మూడేళ్ల నిషేధం పడే అవకాశం ఉంది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన పేస్ అస్త్రం మిచెల్ స్టార్క్ కూడా ఇంకా జట్టుతో చేరలేదు. ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదానీ ఇదే విషయాన్ని స్పష్టం చేశాడు. ఉఆసీస్ బోర్డు నుంచి ఎన్‌ఒసి కోసం మేం ఎదురుచూస్తున్నాం. అది వస్తే స్టార్క్ ఎప్పటి నుంచి అందుబాటులో ఉండేది చెప్పగలం. ఈ మేరకు సిఎతో సంప్రదింపులు జరుపుతున్నాం'' అని తెలిపాడు. 2014, 2025 రన్నరప్ పంజాబ్ కింగ్స్ 18ఏళ్లలో ముచ్చటగా మూడుసార్లు మాత్రమే ప్లే-ఆఫ్స్‌కు చేరింది. గత ఏడాది శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో అనూహ్య ప్రదర్శనతో ఫైనల్‌కు చేరినా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) చేతిలో ఓడి మరోసారి రన్నరప్‌కే పరిమితమైంది. 2008 ఐపిఎల్ తొలి సీజన్లో టాప్-4లో నిలిచిన పంజాబ్.. ఆ తర్వాత 2014 వరకు లీగ్ దశ దాటలేదు. ఆ ఏడాది మ్యాక్స్‌వెల్ విధ్వంస ప్రదర్శనతో తొలిసారి ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచింది. మళ్లీ గ్రూప్ దశ దాటడానికి దశాబ్దంపైనే పట్టింది. 2024లో శిఖర్ ధావన్‌ను సారథిగా తప్పించిన పంజాబ్.. జట్టు ప్రక్షాళనను మొదలుపెట్టింది. 2025లో ఏకంగా రూ.26.75 కోట్లతో శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేసి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించింది. ఈ క్రమంలోనే రికీ పాంటింగ్‌కు కోచ్ పదవికి ఎంపిక చేసింది. ఈ మార్పులతో ఆ ఫ్రాంచైజీ మంచి ఫలితమే రాబట్టి ఫైనల్ చేరింది. కానీ ఫైనల్ మెట్టుపై బోల్తా పడి తొలిసారి కప్ కొట్టాలని కలను మరోసారి భగం చేసుకుంది.

## లైంగిక వేధింపుల కేసు ఎఫెక్ట్.. యశ్ దయాల్‌కు బిగ్ షాక్ ఇచ్చిన ఆర్సీబీ



లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బౌలర్ యశ్ దయాల్ విషయంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్-2026 మొత్తానికి అతన్ని దూరంపెట్టింది. వ్యక్తిగత కారణాలతో అతను ఈ సారి లీగ్‌కు అందుబాటులో ఉండటం లేదని ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్ మో బోబాట్ మంగళవారం వెల్లడించారు. 'యశ్ జట్టులో చేరడని కన్ఫార్మ్ చేస్తున్నా. అతను ప్రస్తుతం వ్యక్తిగత సమస్యను ఎదుర్కొంటున్నాడు. ఇప్పటివరకూ మేము అతనికి మద్దతుగానే ఉన్నాం. అతన్ని రిన్ చేసుకోవడమే అందుకు నిదర్శనం. ఈ సీజన్‌కు దూరంగా ఉన్నా అతను మా కాంట్రాక్ట్‌లోనే ఉంటాడు. అతనితో రెగ్యులర్‌గా మాట్లాడుతున్నాం. నేను ఈ రోజు కూడా మాట్లాడా. కానీ, ఈ సమయంలో అతను జట్టులో చేరడం అతనికి, ఫ్రాంచైజీకి మంచిది కాదని భావించాం. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని బోబాట్ తెలిపారు. 2024, 2025 సీజన్లలో ఆర్సీబీకి ఆడిన యశ్ దయాల్ ఆ జట్టు బౌలింగ్ ఎటాక్‌లో కీలకంగా మారాడు. గతేడాది బెంగళూరు తొలి టిల్ గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 15 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీశాడు. యశ్ దయాల్ లైంగిక వేధింపుల కేసుల్లో ఇరుక్కున్న విషయం తెలిసిందే. క్రికెట్ కెరీర్ చూపిస్తానంటూ లైంగిక దాడికి పాల్పడ్డాడని రాజస్థాన్‌కు చెందిన ఓ మైనర్ అతనిపై కేసు పెట్టింది. గాజియాబాద్‌కు చెందిన ఓ యువతి కూడా యశ్‌పై లైంగిక ఆరోపణలు చేసింది.

## చివరి నిమిషంలో అలా జరిగితే చాలా కష్టం



టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ ఐపీఎల్‌లో కీలక ఆటగాళ్లు పాల్గొనే విషయంలో నెలకొన్న అనిశ్చితిపై కీలకమైన వ్యాఖ్యలు చేశాడు. మిచెల్ స్టార్క్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడే విషయంలో సందిగ్ధత నెలకొంది. దీనిపై గంగూలీ స్పందించాడు. 'అది నిజంగా బాధిస్తుంది. నాణ్యమైన ఆటగాళ్లు చివరి నిమిషంలో జట్టుకు దూరమైతే.. టీమ్ బ్యాలెన్స్ ద అది ప్రభావం చూపిస్తుంది' అని అన్నాడు. 'భారత జట్టును తయారుచేయడం కంటే.. ఐపీఎల్ జట్టును రూపొందించడమే చాలా కష్టం. ఎందుకంటే భారత జట్టుకు అత్యున్నత ఆటగాళ్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు. ఐపీఎల్‌లో 10 జట్లున్నాయి. నాణ్యమైన క్రికెటర్లు పాల్గొనకుంటే జట్టు సమతూకం దెబ్బతింటుంది' అని సౌరభ్ గంగూలీ విశ్లేషించాడు. 'జట్టుకు ఎవరైనా ఆటగాడు దూరమైనప్పుడు ప్రత్యామ్నాయ క్రికెటర్ల లభ్యత ఇబ్బంది పెడుతుంది. ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్, పతిరన దూరమైతే.. ఆ లోటును పూరించడం చాలా కష్టం' అని గంగూలీ అన్నాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పైనా అతడు మాట్లాడాడు. 'పనిభారం నిర్వహణ చాలా ముఖ్యం. ఎందుకంటే ఆటగాళ్లు చాలా క్రికెట్ ఆడతారు. శారీరక శ్రమ కంటే, మానసిక అంశమే ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇంటికి, కుటుంబాలకు దూరంగా ఉండటం ఎప్పుడూ సులభం కాదు' అని సౌరభ్ గంగూలీ పేర్కొన్నాడు.

## ఆర్‌సిబికి కొత్త యాజమాన్యం!



ఐపీఎల్, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ బలమైన బ్రాండ్ వాల్యూ కలిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు యాజమాన్యం అధికారికంగా చేతులు మారింది. గత 18 ఏళ్లుగా ఈ జట్టును నడిపిస్తున్న యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించుకుంది. ప్రముఖ భారతీయ పారిశ్రామిక దిగ్గజం ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్ల (సుమారు 16,732 కోట్లు) భారీ ధరకు ఈ జట్టును సొంతం చేసుకుంది. ఈ కన్సార్టియంలో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు మ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, యూఎస్ స్పోర్ట్స్ ఇన్వెస్టర్ డేవిడ్ బ్లిట్జర్, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బ్లాక్‌స్టోన్ భాగస్వాములుగా ఉన్నాయి. ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీ డీల్‌గా రికార్డులకు ఎక్కింది. ఈ భారీ మార్పు తర్వాత జట్టు నిర్వహణలో కూడా కొత్త నాయకత్వం రానుంది. ఆదిత్య బిర్లా గ్రూప్ డైరెక్టర్, మాజీ ప్రొఫెషనల్ క్రికెటర్ అయిన ఆర్యమాన్ విక్రమ్ బిర్లా (కుమార మంగళం బిర్లా కుమారుడు) ఈ ఫ్రాంచైజీకి నూతన చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఇంటర్నెట్ చైర్మన్ సత్యన్ గజ్వాని వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపడతారు. ఈ కొనుగోలు ఒప్పందం ప్రకారం కేవలం పురుషుల టీమ్ మాత్రమే కాకుండా, మహిళల డబ్ల్యూపీఎల్ టీమ్ బాధ్యతలు కూడా ఈ కొత్త యాజమాన్యానికే దక్కుతాయి. అయితే, ఈ మార్పులు వెంటనే అమలులోకి రావు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన తర్వాత పూర్తి స్థాయి యాజమాన్య బదిలీ జరుగుతుంది. యునైటెడ్ స్పిరిట్స్ సంస్థ తన ప్రధాన వ్యాపారమైన మద్యం రంగంపై పూర్తి దృష్టి పెట్టాలని భావించడం, మరోవైపు ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి దేశీయ దిగ్గజాలు క్రీడా రంగంలోకి ప్రవేశించాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా విరాట్ కోహ్లీ వంటి స్టార్ ప్లేయర్ వల్ల ఉన్న విపరీతమైన క్రేజ్, 2024, 2025 సీజన్లలో ఈ జట్టు వరుసగా టిల్స్ గెలవడంతో జట్టు విలువ విపరీతంగా పెరిగింది. అందుకే ఈ స్థాయిలో భారీ ధర పలికింది. ఈ కొత్త యాజమాన్యం రాకతో జట్టుకు మరింత ఆర్థిక బలం చేకూరుతుందని, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయనీ క్రికెట్ విశ్లేషకులుభావిస్తున్నారు.

# వుదయం సినిమా MOVIE TIME!

## యూత్ ప్రీ రిలీజ్ ఈవెంట్

కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ మూవీ "యూత్". ఈ చిత్రాన్ని ఇదే పేరుతో ఈ 2సీ బ్యానర్ పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు హౌస్ ఫుల్ వినీత్, సందీప్. ఈ చిత్రానికి కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 26న "యూత్" మూవీ తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 'కమ్ విత్ యువర్ గ్యాంగ్, నోట్ నో ఏజ్ లిమిట్' అనే స్లోగన్ తో ఈ సినిమా ప్రమోషనల్ క్యాంపెయిన్ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో "యూత్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరోలు శ్రీ విష్ణు, సత్యదేవ్, డైరెక్టర్స్ సాయి రాజేశ్, వశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.



## రామ్‌చరణ్ కోలుకున్నారు

### అప్‌డేట్ ఇచ్చిన 'పెద్ది' టీమ్



'పెద్ది' సినిమా సెట్స్ లో రామ్‌చరణ్‌కు గాయపడటంపై టీమ్ స్పందించింది. ప్రస్తుతం ఆయన కోలుకున్నారని తెలిపింది. సెట్స్‌లో చరణ్ కుడి కంటికి స్వల్ప గాయమైందని, తగిన ట్రీట్‌మెంట్ జరిగిందని పేర్కొంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిమానులకు సూచించింది. చరణ్ గాయం విషయంలో వస్తున్న రూమర్లను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. గురువారం (మార్చి 26) నుంచి చరణ్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారని తెలిపింది.

## ఫుర్సత్ రెస్టారెంట్ ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 25 (వుదయం):** మాధాపూర్‌లోని క్యాపిటల్ పార్క్, హైదరాబాద్ లో ప్రముఖ టెలివిజన్ వ్యక్తిత్వం శ్రీముఖి సమక్షంలో ఫుర్సత్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. శ్రీముఖి తన పార్ట్నర్స్ శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులు, మీడియా ప్రతినిధులు, ఆహ్వానితులు హాజరై, మల్టీకుయిజిన్ వంటకాలతో పాటు ఆకర్షణీయమైన వాతావరణాన్ని కలిపిన ప్రత్యేక డైనింగ్ కాన్సెప్ట్‌ను ఆస్వాదించారు.

ఫుర్సత్ రెస్టారెంట్ ప్రారంభ సందర్భంగా శ్రీముఖి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ:

"నాకు భోజనం చాలా ఇష్టం, ముఖ్యంగా చికెన్ వంటకాలు బిర్యానీ, ఇంటి స్టైల్ కర్రీలు చాలా ఇష్టం. అలాగే వెజిటేరియన్ వంటకాలు కూడా నేను ఇష్టపడతాను. ఫుర్సత్ రెస్టారెంట్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఇది కేవలం ఒక రెస్టారెంట్ మాత్రమే కాదు ఇది ఒక అనుభూతి, ఒక వాతావరణం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి రిలాక్స్ అవ్వడానికి ఇది మంచి ప్రదేశం. అందుబాటు ధరలు, ప్రత్యేక వంటకాలు నల్లి గోష్ట్ బిర్యానీ₹, మరియు సుమారు *300 మంది కూర్చునే సదుపాయంతో పాటు బ్యాంక్వెట్ సౌకర్యాలు కలిగి ఉండటం వల్ల, హైదరాబాద్‌లో మంచి ఆహారం మరియు వేడుకల కోసం ఒకే చోటుగా ఫుర్సత్ నిలుస్తుందని ఆశిస్తున్నాం," అని అన్నారు.





**ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ:**

"ఫుర్సత్‌ను ప్రజలు ప్రశాంతంగా గడిపే, మంచి ఆహారంతో సమయాన్ని ఆస్వాదించే ప్రదేశంగా మేము ఆలోచించాం. రుచి, సేవలో నిరంతరతతో పాటు ఆత్మీయ వాతావరణాన్ని అందించడం మా లక్ష్యం. శ్రీముఖి ఉత్సాహం మరియు మా అందరి అభిరుచితో, ఫుర్సత్ హైదరాబాద్‌లో కుటుంబాలు, స్నేహితులు, కార్పొరేట్ సమావేశాల కోసం ప్రాధాన్య ప్రదేశంగా మారుతుందని విశ్వసిస్తున్నాం."



**ఆనంద్ రెస్టారెంట్ వంటకాల దృక్పథాన్ని వివరిస్తూ:**

"ఫుర్సత్‌లో మేము వివిధ రుచులను దృష్టిలో ఉంచుకుని మెనూను రూపొందించాము. సంప్రదాయ రుచులను ఆధునిక శైలిలో అందిస్తూ, ప్రతి వంటకం నాణ్యత మరియు నిజమైన రుచిని కాపాడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. మా అతిథులకు కేవలం భోజనం కాకుండా పూర్తి డైనింగ్ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం."

## మా సొంత ఇల్లులా అనిపించింది



తాజాగా పెళ్లి తర్వాత విరోష్ జంట వేకేషన్ ఎంజాయ్ చేస్తున్నారు. వీరిద్దరు కలిసి ప్రస్తుతం హనీమూన్ ట్రిప్ వెళ్లినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాల్లో వైరలవుతున్నాయి. అయితే పెళ్లి తర్వాత ఈ థాయ్‌లాండ్ ట్రిప్‌లో తామిద్దరం చాలా సంతోషంగా ఎంజాయ్ చేశామని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ విషయాన్ని రష్మిక సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. పెళ్లి తర్వాత మేమిద్దరం రెండు రోజుల పాటు వేకేషన్‌కు వెళ్లామని తెలిపింది. ప్రశాంతమైన ఉదయం, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, పూల్ ఆటలతో ఇక్కడి కో సముయ్‌లోని ప్రాంతం మా సొంత ఇల్లులా అనిపించిందని తెలిపింది. ఆ రోజుల్లో మేము గడిపిన కొన్ని క్షణాలు అంటూ వీడియోను పోస్ట్ చేసింది.

## అంచనాలను రెట్టింపు చేసిన రాకాస ట్రైలర్




నిహారిక.. జీ స్టూడియోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిర్మించిన చిత్రం 'రాకాస'. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 3న రిలీజ్ అవుతోంది. ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, సాంగ్స్‌తో సినిమాపై ఆసక్తి పెరిగింది. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో మూవీపై బజ్ క్రియేట్ అయ్యింది. ఈ క్రమంలో మేకర్స్ బుధవారం రోజున ట్రైలర్‌ను విడుదల చేశారు. లేటెస్ట్‌గా విడుదలైన ఈ ట్రైలర్ సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ ను మరింతగా పెంచాయి.

**ట్రైలర్‌ను గమనిస్తే..**

'ఆ కోటలో ఉన్నది.. ఊరు బలి పంపుతున్నది సామాన్యుడికి కాదు.. భీకర బ్రహ్మ రాక్షసుడికి' అనే డైలాగ్‌తో 'రాకాస' ట్రైలర్ ప్రారంభమవుతుంది. దానికి అనుగుణంగా చూపించే పురాతనమైన కోట.. బ్రహ్మ రాక్షసుడు ఇవన్నీ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి.

భయంతో నడుస్తున్న గెటప్ శీను ఓ పిల్లాడు చేసిన బూర సౌండ్‌కి జడుసుకుంటాడు. వెంటనే 'నువ్వు పెద్ద డిఎస్‌పి అనుకుంటున్నావా? లోపలకిపో..కోతి నాయాలా!' అని తిడతాడు. హీరో సంగీత్ శోభన్, నయన సారికల మధ్య ఉన్న ప్రేమ.. హీరో, హీరోయిన్‌కు మధ్య ఉన్న సీన్స్‌ను చూపిస్తూ వారి మధ్య ఉన్న లవ్ యాంగిల్‌ను రివీల్ చేశారు. బస్సులో సంగీత్, తనికెళ్ల భరణి, గెటప్ శీను మధ్య వచ్చే కామెడీ సీన్ ఆకట్టుకుంటోంది. పోలీస్ ఆఫీసర్ సంగీత్‌ను ఉద్దేశించి 'రాత్రి ఏం జరిగింది?' అని అడిగితే..'పడుకోవడం లేటయ్యింది' అని కామెడీగా సమాధానమిస్తాడు.

'వేళాకోళంగా ఉందా? నా హిస్టరీ నీకు తెలియదు' అని బ్రహ్మాజీ సంగీత్‌తో అంటే.. 'ఏం డిలీట్ చేస్తారా?' అని ఇచ్చే ఫన్నీ కౌంటర్ ఆకట్టుకుంటోంది.

'ఊరుకొచ్చినప్పటి నుంచి నా జీవితం ఎటేలుతుందో తెలియటం లేదు' అని హీరో టెన్షన్ పడటం దానికి తోడు ట్రైలర్లో చూపించే ఉల్క పతనం.. రాత్రికి రాత్రి పశువులు కలేబరాలుగా మారటం చూస్తే ఊర్లో ఏదో జరుగుతుందనే క్యూరియాసిటీ క్రియేట్ అవుతుంది.

ఊరు బతికి బయటపడాలంటే బలి పంపాల్సిందే అంటూ తనికెళ్లభరణి చెప్పటం..కోటకు సంబంధించిన తాళాన్ని చూపించటం చూస్తే కోటకు, ఊరుకి మధ్య ఏదో లింకు ఉందనేది అర్థమవుతుంది. ట్రైలర్ చివరలో 'ఈమాత్రం దానికేనా.. లోపల నీకుంటది అసలైన మ్యూజిక్ అనటంతో..' బ్రహ్మ రాక్షసుడు ఉండే కోటలోకి హీరో సంగీత్ ఎంట్రీ ఉంటుంది.. ఆ కోటలోకి వెళ్లిన హీరో ఏం చేశాడు? ఊరిని కాపాడాడా? తన ప్రేమను గెలిపించుకున్నాడా? అనే విషయాలు తెలియాలంటే మాత్రం ఏప్రిల్ 3న రిలీజ్ కానున్న రాకాస సినిమా చూడాల్సిందేనని ఆసక్తి రెట్టింపు అయ్యింది.



## చెన్నై లవ్ స్టోరీ గ్లింప్స్ కు హ్యూజ్ రెస్పాన్స్

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో రూపొందుతున్న "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు బిజినెస్ పరంగా మంచి క్రేజ్ ఏర్పడుతోంది. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన "చెన్నై లవ్ స్టోరీ" సినిమా గ్లింప్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా ఆడియో రైట్స్ భారీ ధరకు అమ్ముడవడం సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్న "చెన్నై లవ్ స్టోరీ" సినిమా ఆడియో హక్కులను టీ సిరీస్ సౌత్ మ్యూజిక్ లేబుల్ సొంతం చేసుకుంది. మిడ్ రేంజ్ చిత్రాల్లో మరే సినిమాకు లేనంత ఫ్యాన్సీ రేట్ కు టీ సిరీస్ సౌత్ ఈ చిత్ర ఆడియో రైట్స్ దక్కించుకుంది.

బేబి సినిమా బాక్సాఫీస్ వద్ద కల్ట్ బ్లాక్ బస్టర్ కావడంతో పాటు రెండు నేషనల్ అవార్డ్స్ దక్కించుకుంది, అలాగే కలర్ ఫోటో మూవీ నేషనల్ అవార్డ్ గెల్చుకుంది. మరోవైపు హీరో కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ మూవీ బిగ్ కమర్షియల్ సక్సెస్ అందుకుంది. ఈ నేపథ్యంలో ఈ కాంబోలో వస్తున్న చిత్రంగా "చెన్నై లవ్ స్టోరీ" ట్రేడ్ వర్గాలను ఆకర్షిస్తోంది. ఈ సినిమాకు బిజినెస్ క్రేజ్ కూడా బాగా ఏర్పడుతోంది.

ప్రస్తుతం "చెన్నై లవ్ స్టోరీ" మూవీ చిత్రీకరణ తుది దశలో ఉంది. ఈ వారంలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు మెలోడీ బ్రహ్మ మణి శర్మ కంపోజ్ చేసిన ఛాట్ బస్టర్ సాంగ్స్ ను మ్యూజిక్ లవర్స్ త్వరలోనే ఎంజాయ్ చేయబోతున్నారు.







## శర్వా భోగి ఓటీటీ డీల్ క్లోజ్?

'నారి నారి నడుమ మురారి' చిత్ర విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న శర్వానంద్ వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నాడు. ఇప్పటికే 'బైకర్' చిత్రాన్ని పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేసిన ఆయన, ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న 'భోగి' అనే పవర్‌ఫుల్ మాస్ యాక్షన్ చిత్రంలో నటిస్తున్నాడు. కొంతకాలం క్రితమే ఈ మూవీ యూనిట్ శర్వానంద్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయగా, అందులో ఆయన గంభీరమైన లుక్‌లో కనిపించాడు. ఆ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ క్లోజ్ అయినట్లు తెలుస్తోంది.

## ఆ లిరిక్స్ అర్థం నాకూ తెలియదు



ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే. అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు.

"ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు" అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు.

## సినీరంగంలోకి దూసుకుపోతున్న ద్రిషికా చందర్

సినీరంగంలోకి దూసుకుపోతున్నారు నటి 'ద్రిషికా చందర్'. నటనా రంగంలో మరిన్ని మంచి పాత్రలు లభించాలని ఆమె కోరుకుంటున్నారు. న్యూయార్క్ లోని ప్రతిష్ఠాత్మక పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్ లో చదువుకున్న ఆమె నటిగా మంచి మార్కులు సంపాదించుకున్నారు. అంతేకాదు. ఆమె సమర్థవంతమైన వక్తగానూ రాణిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ద్రిషికా, అనతి కాలంలోనే అంతర్జాతీయ ఖ్యాతిని గడించడం విశేషం. ఆమె తెలుగు భాషలో 'మనసానమః' షార్ట్ ఫిల్మ్ ద్వారా తెరకు పరిచయమయ్యారు. ఈ చిత్రం ప్రపంచంలోనే అత్యధిక అవార్డులు సాధించిన చిత్రంగా గిన్నిస్ వర్ల్డ్ రికార్డు సృష్టించింది. 2022లో ఆస్కార్ అర్హత పొందిన ఈ చిత్రంలోని ఆమె నటనకు అంతర్జాతీయ స్థాయిలో నలభైకి పైగా 'ఉత్తమ నటి అవార్డులు' పొందడం ఆమె ప్రతిభకు తార్కాణం. అంతేకాదు మనసానమః చిత్రం ప్రపంచవ్యాప్తంగా వెయ్యికి పైగా అవార్డులు కైవసం చేసుకోవడం విశేషం. ఇప్పటికే తెలుగులో నాలుగు, హిందీలో రెండు చలన చిత్రాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన ఆమె మలయాళ చిత్ర సీమలోకి అడుగు పెట్టారు. ఇటీవలే జియో సినిమాలో విడుదలైన హిందీ చలన చిత్రం 'హే కమీనీ'లో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. తెలుగులో 'బుచ్చి నాయుడు కండ్రిగ', 'ఎ బ్యూటిఫుల్ గర్ల్' తదితర చిత్రాలతో వెండితెర ప్రేక్షకులను పలకరించారు. ప్రస్తుతం ఆమె నటించిన 'సుయోధన' చలన చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే ఆమె నటించిన మరికొన్ని మలయాళ, తెలుగు భాషా చిత్రాలు నిర్మాణానంతర పనుల్లో ఉన్నాయి. వెండి తెరపైనే కాకుండా నాటక రంగంలోనూ ఆమెకు ప్రవేశం ఉంది. 'ఏవం ఇంద్రజిత్' అనే హిందీ నాటికలో ఆరు విభిన్న కోణాలున్న మహిళా పాత్రను పోషించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు నివాస్ దర్శకత్వంలో 'వే 2 న్యూస్' వంటి ప్రముఖ మొబైల్ యాప్ కోసం చేసిన వాణిజ్య ప్రకటనలతో తన ప్రతిభను చాటుకున్నారు. హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు భాషలపై మంచి పట్టున్న ద్రిషికా చందర్, రాబోయే రోజుల్లో మరిన్ని విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.